ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 325 పేజీలు : 10+4 వెల : 6.50

రెజ్లింగ్ సమాఖ్య కొత్త కమిటీ రద్దు 5లో

ఆటలో వివాదం: బాలుడి మృతి

# 18 గంటలు పనిచేయండి

## కుదరకపోతే తప్పుకోండి..



ఆదివారం రాత్రి విద్యుద్దీప కాంతుల్లో వెలిగిపోతున్న మెదక్ చర్చి

## నేడే క్రిస్మస్

వేడుకలకు ముస్తాబైన వందేళ్ల మెదక్ చర్చి

## ఆరుగురు ఐఎఎస్‌లు, ఐపిఎస్ అధికారి బదిలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్24:** తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు ఐఎఎస్‌లు, ఒక ఐపిఎస్ అధికారిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా ఉన్న జ్యోతి బుద్ధ ప్రకాశ్ రవాణా శాఖ కమీషనర్‌గా బదిలీఅయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న ఇ.శ్రీధర్ ≫2

### ఇది ఉద్యోగుల 'ఫ్రెండ్లీ ప్రభుత్వం'

భాషను తెలుసుకోండి, ప్రజల మనసులను గెలుచుకోండి

అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు..

పౌరుల సమగ్రాభివృద్ధి

ప్రజా సమస్యలపై సానుకూల దృక్పథంతో మెలగండి

కలెక్టర్లు, ఎస్పీలకు సిఎం రేవంత్ రెడ్డి సూచనలు

7లో

### ఐఎఎస్, ఐపిఎస్‌లకు సిఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్

సచివాలయ నిర్ణయాలను కలెక్టర్లు కచ్చితంగా అమలు చేయాలి

కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం



కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్24:** ఐఎఎస్,ఐపిఎస్ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. రోజుకు 18 గంటలు పని చేయాలని,పనిచేయడం కుదరనుకుంటే బాధ్యతల నుంచి తప్పుకోండన్నారు. పనిచేయడం ఇష్టం లేని వాళ్లు సిఎస్,డిజిపికి చెప్పి తప్పుకోవాలని సూచించారు. బాధ్యత తీసుకుంటే పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 6 గ్యారంటీలు అమలు కావాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు జోడెద్దుల్లా పనిచేయాలని ఆదేశించారు. సచివాలయంలో ఏ నిర్ణయం తీసుకున్నా క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు, కలెక్టర్లదేనని సిఎం స్పష్టం చేశారు. ఆదివారం సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీల సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. ఎవరికైనా ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో ఇష్టం లేకుంటే ఎక్కువ పనిచేయాల్సి వస్తుందనుకుంటే 18 గంటలు పనిచేయాల్సి వస్తే మానసికంగా, శారీరకంగా ఇబ్బంది మాకు ఎందుకు అనుకుంటే మాకు చెప్పండి కలెక్టర్లుగా, ఎస్పీలుగా అక్కడి నుంచి మార్చి వేరోచోటికి బదిలీ చేస్తామని చెప్పారు. 18 గంటలు పనిచేయకుండా ఉండే ప్రాంతానికి బదిలీ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ప్రజాప్రతినిధిగా అధికారులకు సూచిస్తున్నా మీ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ కలెక్టర్లుగా, ఎస్పీలుగా మీకుంటుందని, ప్రజలకు డైరెక్టుగా కనెక్టయి ప్రజల భావం, భాష అర్థం చేసుకునే అవకాశం ≫2



### 6 గ్యారంటీలకు తెల్లకార్డే అర్హత

28 నుంచి గ్రామ సభలు

అధికారుల టీమ్‌లు వెళ్లి దరఖాస్తుల స్వీకరణ

కలెక్టర్ల సమావేశంలో వివరాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 24:** కాంగ్రెస్ ప్రభుత్వం అందించే 6 గ్యారంటీలకు తెల్లరేషన్ కార్డే అర్హతఅని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాల యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ≫2



## వణుకుతున్న తెలంగాణ

సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు

మరో రెండు రోజులు చలి తీవ్రత

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి పంజా విసురుతోంది. ఈ శాన్యం నుండి గాలులు వీస్తుండటంతో గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. ఆదివారం తెల్లవారు జామున పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు దారుణంగా 8 డిగ్రీలకు చేరుకోవడంతో చలి తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. ఇదే సమయంలో మధ్యాహ్నం పూట పగటి ఉష్ణోగ్రత 25 నుండి 30 డిగ్రీల మధ్య నమోదవుతోంది. ఉత్తర, ఈశాన్యం నుండి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంది. చలికి తోడు పొగ మంచు భారీగా పేరుకు పోతోంది. ఉదయం 9 గంటల వరకూ మంచు వీడటం లేదు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ≫2

## ఉమ్మడి మీటర్లకు కరెంటు చార్జీల నియంత్రణ

ఇఆర్సీలదే తుది నిర్ణయం: కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రాల్లోని అపార్టుమెంట్లు, గృహ సముదాయాల్లో విద్యుత్ వినియోగదారులకు ఊరట కలిగించేలా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి మీటర్లు తీసుకున్న వారి నుండి విద్యుత్ వినియోగం నిమిత్తం వారి నుండి వసూలు చేసే కరెంటు చార్జీలను నియంత్రించాలని రాష్ట్రాలకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఉమ్మడి మీటర్ల నుండి విద్యుత్ వినియోగానికి సంబంధించి చార్జీలు ఏ మేరకు ఉండాలనేదానిపై ఆయా రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లదే (ఈఆర్సీ) తుది నిర్ణయమని స్పష్టం చేసింది. రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న విద్యుత్ చార్జీలను సమీక్షించి, ఉమ్మడి మీటర్లను వినయోగించే వాటికి ఎంత ≫2

## తెలంగాణకు అస్తిత్వమే కాదు.. ఆస్తులనూ సృష్టించాం



ఆదివారం బిఆర్ఎస్ భవన్‌లో 'స్వేదపత్రం' విడుదల చేస్తున్న కెటిఆర్

ప్రతి గెలుపులో పాఠాలుంటాయి..

ఓటమిలో గుణపాఠాలుంటాయి

బిఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లేందుకు ప్రయత్నించింది

'స్వేదపత్రం' విడుదల చేసిన మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభు త్వం ఉద్దేశ్యపూర్వకంగా బిఆర్ఎస్ పాలనను బద్నాం చేసేలా కొంత ప్రయత్నం చేసిందని, తమకు మాట్లాడేఅవకాశం ఇవ్వకుండా, చివరకు వాయిదా వేసుకుని పోయారని మాజీ మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఆదివారం రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్ల పాలనపై స్వేదపత్రం మాజీమంత్రి కె.తారకరామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.అసెంబ్లీ ప్రభుత్వం చేసిన ఆరోపణలు, విమర్శలు దీటుగా సమాధానం చెప్పా మని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడకముందు అన్ని రంగాల్లోనూ తెలంగాణ వివక్ష నెలకొందని, ఎన్నో పోరాటాల తరువాత తెలంగాణ సాకారమైంది. ఇప్పుడు కొందరు తమ వల్లనే తెలంగాణ వచ్చిందని చెబుతున్నారు. ఉద్యమంలో విరిగిన లాఠీలు, పేలిన బుల్లెట్లకు లెక్కలేదన్నారు. తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపించే ప్రయత్నం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రయోజనం విఫలం అవుతుందని కొందరు విమర్శించారు. తొలినాళ్లలోనే కొందరు ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నించారు. శాసనసభలో మా పార్టీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, హరీష్‌రావు, పార్టీ తరుపున నేనుగానీ, ప్రభుత్వం మా మీద చేసే ఆరోపణలు, కొన్ని కువిమర్శలకు ధీటుగా సమాధానం చేసాం కాబట్టే మాకు సావధానంగా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా గొంతునొక్కిందని ఆరోపించారు. శ్వేతపత్రాలు హడావుడి చేసి ఆఖరికి వాయిదా వేసుకుని ప్రభుత్వం పారిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. వాళ్లు లేవనెత్తిన కొన్ని సందేహాలు, చేసిన ఆరోపణలు ఇవన్నింటి విషయంలో బాధ్యత కలిగిన పార్టీగా, గత పది సంవత్సరాలుగా ప్రజలు మాకు అవకాశం ఇచ్చినప్పుడు ఏం జరిగింది? ఎట్లా జరిగింది? ప్రజలు వివరించాల్సిన బాధ్యత మా ≫2

## రెండు కార్లు ఢీ: ఐదుగురు మృతి

ముగ్గురి పరిస్థితి విషమం

నారాయణపేట జిల్లాలో దుర్ఘటన

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని బొందలకుంట స్టేజీ వద్ద ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఐదుగురు మృతి చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. కర్ణాటక పాసింగ్‌తోనే ఉన్నకారు మహారాష్ట్ర పాసింగ్‌తో ఉన్న మరోకారు బొందలకుంట గ్రామస్టేజీ దరిదాపులో మలుపు దగ్గర వేగంగా ఢీకొనడంతో రెండు కార్లలో ఏడుగురు ప్రయాణీకులు ఉండగా అందులో ఐదుగురు కారులో ఇరుక్కుని చనిపోగా ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటనతో అక్కడ హృదయ విదారకంగా మారింది. సంఘటన స్థలానికి మక్తల్ పోలీసులు చేరుకుని సహాయ చర్యలు చేపట్టగా రెండు కార్లలో చనిపోయిన వాళ్లు గాయపడ్డ వాళ్లు ఎవరన్న వివరాలు తెలియాల్సి ఉంది.



కలెక్టర్లు, ఎస్పీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## భూకబ్జా, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

పోలీసు అధికారులకు సిఎం రేవంత్ కీలక ఆదేశాలు

నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల ఆస్తులు సీజ్ చేయాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్24:** భూ కబ్జా,డ్రగ్స్, నకిలీ విత్తనాల వంటి చర్యలకు పాల్పడుతున్నవారిని ఉక్కుపాదంతో అణిచివేయాలని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను దుర్వినయోగం చేస్తే ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా వైషమ్యాలను సృష్టించేవారిపై దృష్టి పెట్టాలని,వారిని దారికి తేవాలని సిఎం చెప్పారు. అనుమతి లేకుండా సన్‌బర్న్ నూతన సంవత్సర ఈవెంట్ టిక్కెట్లు ఎలా అమ్ముతున్నారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్,నకిలీ విత్తనాలు అనే పదం వినిపించేందుకు వీలు లేదని ఆదివారం నాడు సచివాలయంలో జరిగిన జిల్లా ఎస్పీ,కలెక్టర్ల సమావేశంలో స్పష్టం చేశారు. చిన్నచిన్న పట్టణాలు,పాఠశాలల్లోనూ గంజాయి,డగ్స్ విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చాయన్నారు. పంజాబ్ వంటి పరిణామాల వైపు తెలంగాణ వెళ్తోందని ,ఇది ప్రమాదకరమని సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌పై సమాచారం కోసం ప్రత్యేక అధికారులను నియమించుకోవాలని పోలీసులకు సిఎం సూచించారు. ఏవోబీ సరిహద్దు నుంచి గంజాయి ఎలా వస్తుందో తెలుసుకోవాలని చెప్పారు. పోలీసులకు సంపూర్ణ స్వేచ్ఛనిస్తున్నామని భూకబ్జాదారులు,డ్రగ్స్ మాఫియా,నకిలీ విత్తనాల రాకెట్లను ఉక్కుపాదంతో అణచి వేయాలని సిఎం సూచించారు. సైబర్ నేరాలు అతిపెద్ద సవాల్‌గా మారాయని సిఎం రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. సంప్రదాయ నేరాల తీరు మారి ఇప్పుడు సైబర్ నేరాల వైపునకు వెళ్లాయన్నారు. సైబర్ నేరాల నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేయాలని పోలీసులను రేవంత్ ఆదేశించారు. నకిలీ విత్తనాలు,టెర్రరిజం కన్నా ప్రమాదకరమని సిఎం అన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగడంతో నకిలీ విత్తనాలు ప్రధాన కారణమని పేర్కొన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, ≫2

## మేడిగడ్డ కాపర్ డ్యామ్ పనులు షురూ



ప్రభుత్వ హెచ్చరికతో దిగొచ్చిన ఎల్ అండ్ టి సంస్థ

కెఎల్ఐపి 3 బ్యారేజి నీళ్లు ఖాళీ చేస్తేనే వంతెన కుంగుబాటు అధ్యయనం



**హైదరాబాద్,డిసెంబర్ 24,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం హెచ్చరికతో మేడిగడ్డ బ్యారేజిని నిర్మించిన ఎల్ అండ్ టి సంస్థ దిగొచ్చింది.కాపర్ డ్యామ్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టింది. డిఫెక్ట్ లయబిలిటి పీరియడ్ నిబంధనల్లో భాగంగా కుంగిన 7వనెంబర్ పిల్లరును సొంత ఖర్చుతో ఎల్ అండ్ టి కంపెనీ చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ యేడాది అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజి కుంగిపోగా అప్పటి నీటి పారుదలశాఖ కార్యదర్శి రజత్‌కుమార్ రాష్ట్రప్రభుత్వంకు ఒక్క పైసా ఖర్చు కాకుండా దానిని మర్మతులు కాంట్రాక్టర్ చేస్తారని ప్రకటించారు. అప్పట్లో కంపెనీ కూడా మరమ్మతు బాధ్యత మాదే అని ఎల్ అండ్ టి జనరల్‌మేనేజర్ ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగాక ఎల్‌అండ్ కమిటి డిఫెక్ట్ లయబిలిటి పీరియడ్ 29జూన్ 2022తోనే ముగిసిందని రిపే ర్లకు ప్రభుత్వమే నిధులు సమకూర్చాలనీ, కాపర్‌డ్యామ్ కోసం రూ. 55.75 కోట్లు, బ్యారేజి పునరుద్ధరణకోసం 500 కోట్లు అవసరమవుతాయని రాష్ట్రప్రభుత్వంకు లేఖ రాసింది. ఎల్‌అండ్‌టి అలా మాటమార్చడంతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష జరిపి ఆ సంస్థ ప్రతినిధులను తీవ్రంగా హెచ్చరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హెచ్చరికతో ఇప్పుడు బ్యారేజి వద్ద కాపర్ డ్యామ్ నిర్మాణ పనులు ఎల్‌అండ్‌టి సంస్థ మొదలుపెట్టింది. ఏడు, ఎనిమిది బ్లాక్‌లచుట్టు కాపర్ డ్యామ్ నిర్మిస్తున్నది.రెండు రోజులుగా ≫2

## త్వరలో టిఎస్‌ఆర్టీసీకి 2 వేల కొత్త బస్సులు

సంక్రాంతి నాటికి 200 డీజిల్ బస్సులు

మహాలక్ష్మి పథకంతో భారీగా పెరిగిన రద్దీ



ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు అందుబాటులోకి

**హైదరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) త్వరలో 2 వేల కొత్త బస్సులను సమకూర్చుకోనుంది. ప్రయాణికులకు మరింత మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు అందించేందుకు గాను ఈ కొత్త బస్సులను కొనుగోలు చేయాలని సంస్థ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ బస్సులు మరో నాలుగైదు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, 56 ఏజీ రాజధాని బస్సులున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం సంక్రాంతి పర్వదినం నాటికి 200 కొత్త డీజిల్ బస్సులను కూడా ఆర్టీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానుంది. వాటిలో వారం రోజుల్లో దాదాపు 50 బస్సులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రారంభించేందుకు టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు ఈ బస్సులను సంస్థ వాడకంలోని ≫2



ఆదివారం హైదరాబాద్‌లో సిఎం నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు

# 6 గ్యారంటీలకు తెల్లకార్డే అర్హత

≫ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సచివాలయం బయట మీడియా పాయింట్‌లో మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ముందుగా ప్రజలకు అందిస్తామని, ప్రజా పాలన పేరుతో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సభల ద్వారా ఆ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. 8 పనిదినాలలో ఈ కార్యక్రమాలను తీసుకుంటామన్నారు. అధికారులు టీమ్‌ల వారిగా ఏర్పడి రోజుకు రెండు గ్రామాలను సందర్శించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటారన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ఒక గ్రామంలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు మరో గ్రామంలో దరఖాస్తులు తీసుకుంటారన్నారు. అర్హత ఉన్నవారు గ్రామసభల్లో అధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు.పట్టణ,గ్రామ,వార్డులలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రజలు దరఖాస్తులు ఇచ్చిన తర్వాత అధికారులు ఒక రసీదు ఇస్తారు. 28వ తేదీ కంటే ముందే విధివిధానాలను రూపొందించి దరఖాస్తులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీ పథకాలు అమలు జరుగుతాయన్నారు. ఇందిరమ్మ పాలనలో అధికారులే ఇంటి వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. గూడెంలో 10 ఇళ్లు ఉన్నా... అధికారులే వెళ్లి దరఖాస్తు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించామన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత వారు ఏ పథకానికి అర్హులో అధికారులు నిర్ణయిస్తారన్నారు. గ్రామసభలకు వచ్చే వారు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను సిఎం ఆదేశించారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు కొన్ని గ్రామాలు దూరంగా ఉన్నాయని, అలాంటి ప్రాంతాలకు అధికారులే వెళ్లాలని సూచించామన్నారు. ధనిక రాష్ట్రం అని చెప్పి రూ.6లక్షల అప్పులు,విద్యుత్‌లో రూ.81వేల కోట్ల అప్పులు ఉన్నట్లుగా బిఆర్‌ఎస్ నాయకులే ఒప్పుకున్నారన్నారు. మంచిగా ఉన్న సెక్రెటేరియట్‌ను కూల్చి పెద్ద భవనం కట్టించుకోవాల్సిన అవసరం ఏంటి? ఇదేనా అభివృద్ధి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు.

# ఛార్జీల నియంత్రణ

≫ వసూలు చేయరాదనే నిర్ణయిస్తే వాటిని ఆయా రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఇతర రాష్ట్రాల్లో ప్రస్తుతం గేటెడ్ కమ్యూనిటీల్లోని విల్లాలు, అపార్ట్‌మెంట్లలో పలు చోట్ల ఉమ్మడి మీటర్లతో విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటున్నారు. వీటికి సాధారణంగా నెలకు 400 యూనిట్లకు పైగా కరెంటు వాడుతున్నారు. మామూలు కనెక్షన్ తీసుకుంటే వాడే యూనిట్లు పెరిగే కొద్దీ స్లాబ్ రేటు పెరుగుతూ ఉంటుంది. ప్రస్తుతం నెలకు 400 యూనిట్లు దాటి కరెంటు వాడితే కనెక్షన్ తీసుకున్న వినియోగదారులు యూనిట్‌కు 10 రూపాయల చొప్పున ఛార్జీలు చెల్లించాల్సి ఉంది. అయితే ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి మీటర్లతో కనెక్షన్ తీసుకుంటే మొదటి యూనిట్ నుండి ఎంత కరెంటు వాడుకున్నా యూనిట్‌కు 7.30 రూపాయలు చొప్పున ఒకే ఛార్జీని విద్యుత్ పంపిణీ సంస్థలు వసూలు చేయాలని విద్యుత్ నియంత్రణ కమిషన్ మార్చి 21వ తేదీన ఉత్తర్వులు విడుదల చేసింది. ఇది కాకుండా కనెక్షన్ లోడు సామర్థ్యంలో కిలోవాట్‌ను బట్టి కొంత అదనంగా ఉంటుంది. కానీ మధ్య తరగతి వారు నివసించే కాలనీల వంటి వాటిని పరిగణనలోకి తీసుకుంటే ఇది కూడా ఎక్కువ కావడంతో ఉమ్మడి మీటర్లతో కనెక్షన్ తీసుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వీటిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కొత్త విధానానికి రూపకల్పన చేసింది. విద్యుత్ సంస్థల వాస్తవ ఖర్చులను విశ్లేషించి కొత్తగా యూనిట్ ఛార్జీలను నిర్ణయించాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఒకే కనెక్షన్‌తో ఉమ్మడి మీటరు ద్వారా కరెంటు వాడుకునే ఇంటి యజమాని ఎవరైనా తనకు విద్యుత్ వాహనం ఉందని, విడిగా మరో కనెక్షన్ ఇవ్వాలని అడిగితే తప్పనిసరిగా ఇవ్వాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు స్పష్టం చేసింది.

# వణుకుతున్న తెలంగాణ

≫ ఆదివారం సంగారెడ్డిని భారీగా మంచు కమ్మేసింది. నాందేడ్-అకోల నేషనల్ హైవే 161ని పొగమంచు పూర్తిగా కమ్మేసింది. ఉదయం 10 గంటలు దాటినా రోడ్లపై పొగమంచు దట్టంగా కమ్ముకుని ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోయాయి. జాతీయ రహదారిపై కనుచూపు మేరలో వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇక్కట్లపాలవుతున్నారు. ఉదయం 10 గంటలు అయినా లైట్లు వేసుకుని నెమ్మదిగా వాహనాలను నడుపుతున్నారు. ఇక హైదరాబాద్‌లో చలి తీవ్రత అధికంగా ఉంది. సాయంత్రం అయిందంటే ఇండ్ల తలుపులు, కిటికీలు మూసేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఫ్యాన్లు కూడా వినియోగించడం లేదు. ప్రధాన రోడ్లు కూడా నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో అత్యధికంగా 29.3 డిగ్రీల నుండి అత్యల్పంగా 12.5 డిగ్రీలుగా నమోదవుతోంది. గత ఏడాది ఇదే సమయంలో అత్యధిక ఉష్ణోగ్రత 28.2 డిగ్రీలు, అత్యల్పంగా 13.5 డిగ్రీలుగా రికార్డయింది. మరో రెండు రోజుల పాటు చలి తీవ్ర కొనసాగనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలో 8 డిగ్రీలు, సిర్పూర్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. అలాగే సోనాలలో 8.5 డిగ్రీలు, బేలలో 9.2 డిగ్రీలు, బజార్‌హత్నూర్‌లో 9.3 డిగ్రీలు, పొచ్చెరలో 9.5 డిగ్రీలు, పెంబిలో 9.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/12/23

**DAY - SINGAM SERIES Dr No:218**
1st Prize Rs.100000/- 354183
2nd Prize Rs.7000/- 24433
3rd Prize Rs.3500/-
04167 08499 22216 43606 51303
66446 68602 72394 88197 88642
4th Prize Rs.200/-
0205 1679 2361 3483 4294 5195 6569
7178 9661 9769
5th Prize Rs.100/-
0442 2332 3714 4608 6019 7147 7597
8052 8246 9187
6th Prize Rs.50/-
0087 1495 2464 4373 6261 8018 9194
0270 1604 2779 4575 6343 8061 9197
0394 1646 2923 4613 6590 8083 9268
0462 1676 2925 4615 6934 8110 9273
0612 1774 3121 4711 6960 8141 9410
0621 1816 3147 4785 7101 8190 9453
0706 1913 3802 4965 7300 8382 9504
0849 1951 3811 5030 7302 8469 9512
0931 2195 3864 5052 7404 8524 9540
0963 2313 3956 5526 7459 8548 9977
1009 2382 3979 5578 7503 8575
1019 2409 4106 5673 7724 8777
1159 2411 4110 5797 7743 8886
1344 2416 4194 5807 7782 9115
1450 2440 4262 6075 7865 9170

**DAY - KUIL SERIES Dr No:218**
1st Prize Rs.100000/- 739302
2nd Prize Rs.7000/- 59772
3rd Prize Rs.3500/-
01191 17548 46613 55161 65746
76086 81340 83044 86624 87885
4th Prize Rs.200/-
3726 4614 4851 4998 5751 5816 5971
7104 7181 7640
5th Prize Rs.100/-
1929 3180 3184 3976 4346 6583 7645
8571 9421 9967
6th Prize Rs.50/-
0251 2177 3267 4950 6067 7457 9178
0259 2284 3618 4974 6181 7507 9329
0327 2377 3634 4999 6222 7527 9372
0412 2460 3709 5031 6238 7627 9413
0452 2543 3939 5106 6358 7928 9422
0787 2556 3982 5126 6591 8005 9475
0903 2579 4286 5160 6751 8394 9621
1129 2702 4502 5488 6885 8572 9630
1283 2801 4543 5626 6929 8635 9713
1446 2859 4582 5639 6938 8671 9839
1708 2894 4627 5652 6947 8766
1734 2960 4780 5716 7068 8928
1890 2975 4785 5800 7298 8965
2020 3090 4860 6004 7377 9012
2087 3109 4905 6043 7452 9025

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/12/23

**DAY - ROSA SERIES Dr No:218**
1st Prize Rs.100000/- 281564
2nd Prize Rs.7000/- 19322
3rd Prize Rs.3500/-
03980 07250 08647 25074 27017
32030 37916 44269 74372 95974
4th Prize Rs.200/-
1294 3061 3141 3525 4075 4396 4817
5533 7140 8043
5th Prize Rs.100/-
1176 1533 4407 5449 6592 6595 6704
7291 7971 8320
6th Prize Rs.50/-
0034 1919 3342 5178 6027 7294 8343
0081 1937 3418 5221 6076 7343 8696
0148 2012 3526 5382 6175 7413 8807
0151 2227 3656 5429 6255 7657 9114
0194 2663 3672 5608 6306 7766 9184
0198 2671 3871 5726 6371 7769 9264
0456 2690 3906 5779 6383 7865 9398
0698 2790 3954 5785 6480 7877 9452
0868 2832 3957 5813 6659 7947 9670
0875 2943 4070 5844 6674 8006 9860
0940 2965 4126 5849 7078 8040
1151 2970 4616 5855 7122 8041
1642 3003 4811 5906 7160 8099
1649 3305 4868 6009 7187 8106
1834 3313 5081 6016 7271 8188

**DAY - DEAR SERIES Dr No:218**
1st Prize Rs.100000/- 447491
2nd Prize Rs.7000/- 84576
3rd Prize Rs.3500/-
05379 12648 32583 36445 37242
42706 44060 45073 48109 78582
4th Prize Rs.200/-
2490 2903 3994 5197 5970 6786 7510
8796 9022 9582
5th Prize Rs.100/-
0364 2581 4007 5014 5485 7072 7886
8160 9206 9439
6th Prize Rs.50/-
0070 1248 2969 4413 6358 7615 9091
0215 1249 3060 4434 6379 7699 9146
0435 1612 3144 4535 6499 7754 9284
0449 1791 3223 4692 6537 8005 9438
0456 1942 3239 4735 6604 8279 9475
0604 2121 3277 4865 6735 8322 9574
0886 2264 3527 5103 6929 8421 9670
0898 2386 3597 5148 7064 8467 9692
0904 2426 3631 5311 7100 8531 9807
0934 2475 3755 5429 7210 8592 9968
1021 2663 3961 5700 7275 8690
1118 2722 4022 5843 7420 8747
1200 2771 4088 5943 7468 8793
1231 2818 4280 6146 7553 8814
1239 2922 4284 6266 7560 9067

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/12/23

**DAY - THANGAM SERIES Dr No:218**
1st Prize Rs.100000/- 112324
2nd Prize Rs.7000/- 40560
3rd Prize Rs.3500/-
22247 22918 23519 27406 32717
40464 41648 43430 48744 56614
4th Prize Rs.200/-
2075 3226 3325 3928 4437 5242 5737
5956 7198 8447
5th Prize Rs.100/-
0006 1042 2190 3597 4799 6835 7219
7616 9262 9750
6th Prize Rs.50/-
0021 1046 2653 4228 5856 7439 8952
0123 1047 2672 4586 5987 7483 9201
0169 1076 2675 4635 6262 7484 9216
0290 1206 2889 5177 6281 7641 9391
0357 1560 3341 5244 6324 7767 9626
0392 1561 3532 5271 6438 7994 9738
0530 1571 3591 5365 6469 8163 9784
0573 1795 3805 5467 6807 8212 9893
0700 1872 3806 5509 6861 8275 9937
0745 1968 3811 5571 6918 8415 9947
0778 2074 3820 5652 7088 8623
0785 2259 3977 5673 7175 8684
0938 2352 4096 5679 7309 8802
0981 2468 4212 5759 7379 8805
1012 2637 4225 5825 7399 8831

**DAY - VAIRAM SERIES Dr No:77**
1st Prize Rs.50000/- 262318
2nd Prize Rs.7000/- 79737
3rd Prize Rs.3500/-
11742 37364 39647 58267 60440
60558 63660 73870 80364 88314
4th Prize Rs.200/-
0291 0844 3226 4684 4718 6353 7017
8290 9231 9253
5th Prize Rs.100/-
0413 0735 3393 4189 6266 7588 7921
7978 8228 9757
6th Prize Rs.50/-
0042 2257 3211 4933 6198 7446 9226
0593 2259 3342 4934 6254 7643 9262
0672 2314 3370 5108 6310 7713 9311
0778 2440 3422 5132 6503 7891 9380
0873 2448 3478 5149 6576 7906 9532
0987 2496 3549 5169 6664 7936 9580
1040 2550 3616 5349 6697 8118 9603
1091 2583 3820 5360 6721 8127 9818
1496 2598 3895 5627 6857 8139 9821
1582 2599 4392 5885 7152 8259 9936
1618 2638 4617 6030 7179 8316
1730 2776 4644 6057 7201 8701
1731 2927 4665 6085 7202 8767
1855 3061 4672 6086 7376 8777
2186 3080 4689 6133 7392 9208

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/12/23

**DAY - NALLANERAM SERIES Dr No:218**
1st Prize Rs.50000/- 621299
2nd Prize Rs.7000/- 05648
3rd Prize Rs.3500/-
10387 10761 15668 23673 42743
45845 51848 58038 65421 91279
4th Prize Rs.200/-
0816 1674 1769 2763 3060 3445 3878
7383 7717 9600
5th Prize Rs.100/-
0123 0404 1772 3095 3741 5609 7330
8184 9671 9929
6th Prize Rs.50/-
0041 1510 3052 4736 6640 8034 8911
0242 1558 3289 4870 6737 8239 9005
0302 1584 3325 5011 6809 8253 9034
0527 1778 3414 5060 6823 8260 9057
0646 1859 3517 5066 7065 8281 9104
0693 1935 3791 5213 7139 8309 9184
0802 2000 3796 5368 7361 8401 9468
1000 2049 3821 5545 7367 8438 9561
1023 2191 3841 5625 7458 8484 9845
1051 2487 3934 5691 7503 8499 9856
1147 2718 4023 5717 7527 8547
1232 2807 4041 6186 7846 8626
1415 2826 4178 6412 7915 8728
1441 2838 4410 6536 7973 8824
1488 2855 4462 6589 8008 8891

**DAY - MANI SERIES Dr No:77**
1st Prize Rs.50000/- 816714
2nd Prize Rs.7000/- 69140
3rd Prize Rs.3500/-
00098 00335 08360 13256 36572
40177 44434 51511 52326 96790
4th Prize Rs.200/-
0977 2066 3702 4478 4734 5016 5708
6943 7011 9478
5th Prize Rs.100/-
0033 1195 4021 5204 5457 6417 6502
6831 6864 7614
6th Prize Rs.50/-
0028 1512 3039 4872 6075 7916 9232
0035 1515 3047 4954 6203 7920 9239
0125 1966 3187 4987 6462 8112 9284
0224 2024 3233 5085 6597 8168 9386
0234 2028 3313 5103 7184 8170 9455
0285 2213 3315 5250 7233 8302 9577
0400 2251 3692 5254 7286 8350 9644
0501 2252 3952 5262 7510 8384 9683
0514 2280 4318 5308 7673 8438 9719
0792 2359 4373 5398 7704 8478 9722
0821 2526 4466 5475 7729 8750
1019 2581 4627 5577 7761 8907
1205 2730 4628 5652 7802 8955
1339 2753 4664 5954 7823 8996
1385 3027 4770 5989 7861 9023

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/12/23

**DAY - KUMARAN SERIES Dr No:218**
1st Prize Rs.50000/- 924996
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
05544 43491 48533 49453 71010
73019 75336 76792 89789 89887
4th Prize Rs.200/-
2144 4056 5063 6153 6768 7173 7194
8455 8918 9481
5th Prize Rs.100/-
2705 2760 2981 3222 3363 3466 4404
7260 8061 9027
6th Prize Rs.50/-
0134 1022 2167 3726 4880 7191 8666
0137 1050 2220 3838 4954 7471 8717
0158 1092 2273 3899 5296 7679 8755
0278 1120 2355 3962 5453 7694 8812
0375 1158 2373 4138 5679 7849 8989
0559 1554 2423 4210 5754 8108 9197
0604 1556 2713 4337 5763 8151 9321
0607 1651 2734 4460 5811 8176 9383
0628 1674 2761 4488 5818 8235 9413
0657 1684 2964 4507 5909 8281 9524
0705 1736 3196 4596 6396 8302
0717 1807 3364 4666 6430 8325
0781 1827 3365 4695 6806 8352
0803 1997 3516 4752 7027 8405
0888 2075 3549 4766 7049 8510

**DAY - VISHNU SERIES Dr No:218**
1st Prize Rs.50000/- 336964
2nd Prize Rs.7000/- 56123
3rd Prize Rs.3500/-
02920 03411 33165 33176 33941
36701 53039 66911 84353 84886
4th Prize Rs.200/-
0168 0318 1013 1419 3068 3378 3945
5483 7393 9600
5th Prize Rs.100/-
1501 2033 2371 2395 2624 4679 6768
6944 8767 9195
6th Prize Rs.50/-
0004 1487 2949 4279 5810 7152 9191
0153 1543 3149 4442 5978 7303 9209
0245 1648 3408 4486 6113 7360 9381
0458 1811 3450 4558 6217 7606 9396
0564 1866 3557 4561 6303 7891 9509
0711 1944 3672 4711 6339 8120 9573
0725 2088 3675 5054 6426 8168 9679
0794 2200 3749 5134 6689 8187 9811
0841 2435 3762 5196 6700 8211 9908
0907 2544 3771 5286 6762 8310 9963
0957 2555 3943 5380 6767 8402
1202 2562 3956 5457 6866 8523
1322 2620 3964 5631 6933 8776
1351 2629 4243 5650 6968 8986
1406 2699 4268 5748 6989 9011

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/12/23

**SWARNALAXMI SERIES Dr No:218**
1st Prize Rs.50000/- 574798
2nd Prize Rs.7000/- 28510
3rd Prize Rs.3500/-
17819 39103 41311 41891 52452
63348 74421 85440 85970 96147
4th Prize Rs.200/-
0227 3283 3362 4080 4595 4891 5735
6573 7021 7450
5th Prize Rs.100/-
0493 1156 3648 4237 5968 6390 7144
8096 8971 9119
6th Prize Rs.50/-
0120 1884 3427 4451 5888 7277 8781
0204 1954 3429 4500 5903 7326 8883
0219 2092 3517 4516 5914 7345 8992
0282 2294 3558 4527 5921 7352 9208
0317 2306 3608 4852 5951 7583 9352
0469 2374 3770 4950 6035 7588 9503
0479 2483 3777 5083 6094 7690 9541
0949 2538 3815 5170 6138 7758 9806
1075 2660 3852 5214 6171 7965 9930
1438 3055 3908 5309 6199 7979 9977
1652 3070 3960 5437 6381 8035
1682 3173 3982 5445 6624 8071
1693 3252 4171 5588 6712 8357
1741 3284 4422 5636 6844 8386
1807 3383 4442 5718 7187 8665

**DAY - LION SERIES Dr No:77**
1st Prize Rs.50000/- 351914
2nd Prize Rs.7000/- 16873
3rd Prize Rs.3500/-
16239 27585 38691 49211 51577
62855 73805 84814 95650 95831
4th Prize Rs.200/-
0991 1057 2095 2927 3420 5284 6825
8432 8631 8719
5th Prize Rs.100/-
1226 1479 2101 5405 5488 5969 7327
7385 7822 9956
6th Prize Rs.50/-
0029 1573 2294 3641 4679 7323 8659
0038 1636 2298 3747 4834 7360 8678
0047 1653 2311 3838 4975 7518 8960
0191 1732 2319 3841 4981 7526 9060
0225 1751 2405 3868 5077 7638 9282
0425 1789 2445 3931 5113 7652 9393
0472 1798 2651 3953 5279 7664 9463
0622 1800 2657 4034 5288 7812 9519
0779 1856 2978 4164 5299 7855 9944
0930 1893 2997 4181 5825 7882 9947
1019 2051 3140 4218 6051 8167
1089 2217 3337 4283 6057 8225
1115 2244 3440 4354 6482 8421
1204 2254 3503 4520 6819 8446
1250 2258 3627 4598 6838 8584

# భూకబ్జా, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

≫ కంపెనీల యజమానులను బాధ్యులను చేయాలని సిఎం ఆదేశించారు. 18 ఏళ్ల లోపువారికి మద్యం అమ్మవద్దని నిబంధనలు ఉంటే పాఠశాల విద్యార్థులకు రాయితీ ఇచ్చి మరీ ప్రోత్సహించడం ఏమిటన్నారు. సన్‌బర్న్,బుక్‌మైషో ఎవరు నిర్వహిస్తున్నారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను రేవంత్ ప్రశ్నించారు. సన్‌బర్న్ ఈవెంట్‌ను గోవాలో నిషేధించగా గతంలో కర్ణాటక,మహారాష్ట్ర ప్రభుత్వాలు అనుమతినిచ్చి రద్దు చేశాయని పోలీసులకు సిఎం తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది పౌరునితో ఉండాలని, క్రిమినల్స్‌తో కాదని, గంజాయి,హెరాయిన్,కొకైన్ వాడే వాళ్లతో ఫ్రెండ్లీగా వుండమని కాదన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే. సామాన్యమైన పౌరుడు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వస్తే అతను ఏమి చెబుతున్నాడో, మర్యాదగా అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తీవ్రవాదులను కూకటివేళ్లతో పెకలించడానికి ఏ రకంగా అయితే కఠినమైన చర్యలు తీసుకున్నారో ఈ రోజు డ్రగ్ మహమ్మారిని కూడా నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. కింది స్థాయి వ్యవస్థలను కూడా బలోపేతం చేసే అధికారులను నియమిస్తామని, గ్రేహౌండ్స్,ఏసీబీ, సైబర్ క్రైమ్ వంటివి ఏ పర్పస్ స్టార్ట్ చేశారో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏ పర్పస్‌కు ప్రారంభించారో ఇప్పుడు కూడా అంతటి ప్రమాణాలతో డ్రగ్స్ నిర్మూలనకు టిఎస్ న్యాబ్ కూడా కీలక పాత్ర పోషించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఉద్యమ నేపథ్యం ఉన్న తెలంగాణలో గంజాయి లాంటివి డ్రగ్స్ లాంటివి ఇక్కడొచ్చి ఇక్కడి యువతను ఆక్రమించుకుంటున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. పోలీసులు డ్రగ్ కేసులు ఉన్నవారి ఆస్తులు జప్తు చేస్తున్నదని, నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల ఆస్తులు ఎందుకు సీజ్ చేయడం లేదన్నారు. జవాబుదారితనం వారికి ఎందుకు లేదు,చట్టంలో సీజ్‌చేసే అవకాశం లేకుంటే చట్టాన్ని సరవించుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మేడిగడ్డ కాపర్ డ్యామ్ పనులుషురూ

≫ భారీ యంత్రాల సహాయంతో మహారాష్ట్ర ఒడ్డున మట్టి,రాళ్ళు తీసుకొచ్చి పోస్తున్నది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోని మూడు బ్యారేజిలో నీళ్ళు ఖాళీ చేసి కాపర్ డ్యామ్ కడితేనే లక్ష్మీ బ్యారేజి పిల్లర్ కుంగుబాటును, సరస్వతీ బ్యారెజి బుంగను అధ్య యనం చేయడానికి వీలవుతుంది. అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారెజి ఏడవ బ్లాక్ కుంగిపోగానే చాలా నీటిని వదిలేశారు. అన్నారం, సుందిళ్ళలోను కొంత నీటిని విడుదల చేశారు. రబి,తాగునీటి అవసరాల కోసం కొద్దిపాటి నీటిని నిలువను వుంచారు. డ్యామ్ భద్రతాధికారులు మేడిగడ్డతో పాటు అన్నారం, సందిళ్ళను పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజిలో నీళ్ళువెంటనే ఖాళీచేస్తేనే కుంగిన బ్లాక్‌లను దెబ్బతిన్న పియర్స్ కింద భూమి పొరలను అధ్యయనం చేయాలని అభిప్రాయం వ్యక్తపరిచారు. నీటిని నిల్వ చేస్తే మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇంజనీర్ ఇన్ చీఫ్ మరుళీధరన్‌ను జాతీయ డ్యామ్ సేఫ్టీ బృందం హెచ్చరించారు. అన్నారం, సుందిళ్ళలోనూ, మేడిగడ్డలాంటి సమస్య రావొచ్చని వాటిలోనూ నీటిని కూడా ఖాళీచేయాలని నిపుణులు తాజాగా ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం మేడిగడ్డలో 100 మీటర్ల పూర్తి స్థాయి మట్టానికి గాను 89.1 మీటర్లు ఎత్తులో నీరు వుంది. అన్నారంలో 119 మీటర్లకు గాను 113.77 మీటర్లు నీరు ఉంది. సుందిళ్ళలో130 టిఎంసిలకు గాను 123.91 మీటర్ల మట్టంలో నీరు ప్రస్తుతంఉంది. నీటి పారుదల సెక్రటరీగా అదనపు బాధ్యతలతో స్మితాసబర్వాల్ నిర్వహిస్తుండటంతో ఖాళీ చేసే విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేయడంతో నీటి మట్టం మూడు బ్యారెజిలలో నీటి మట్టాలు పెరుగుతూ వచ్చాయి. రాష్ట్ర డ్యామ్‌సేఫ్టీ అథారిటి చైర్మన్‌గా ఉన్న కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్ ఏబి పాండ్యన్ మూడు బ్యారెజిలను ప్రతిష్ఠాత్మకమైన సంస్థచేత అధ్యయనం చేయించాలని హైదరాబాద్‌లో నీటి పారుదలశాఖ అధికారులు శనివారం సమావేశమై తెలిపినట్లు సమాచారం. బ్యారెజిలకు వచ్చిన సమస్యలు చాలా తీవ్రమైనవని లోతుగా పరిశోధన చేసి శాశ్వత చర్యలు తీసుకోవాల్సి ఉన్నందున స్ట్రక్చరల్ ఇంజనీంఇంగ్ రిసెర్చ్ సెంటర్, నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్ , సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ సెంట్రల్ సాయిల్ అండ్ మెటిరియల్ రిసెర్చ్ స్టేషన్ లాంటి సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఏ బి పాండ్యా సలహా ఇచ్చినట్లు తెలిసింది.

# త్వరలో టిఎస్‌ఆర్టీసీకి 2 వేల కొత్త బస్సులు

≫ తీసుకొస్తున్నది. కాగా, రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మహాలక్ష్మి పథకం అమలుకు శ్రీకారం చుట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. దీంతో పెరిగిన రద్దీని తట్టుకునేందుకు ప్రయాణికుల కోసం అవసరం మేరకు కొత్త బస్సులను సమకూర్చుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఇక ఎలక్ట్రానిక్ వాహనాల విషయానికి వస్తే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించే విధంగా 540, రాష్ట్రవ్యాప్తంగా మరో 500 బస్సులను వాడకంలోకి ఆర్టీసీ యాజమాన్యం తీసుకు రానున్నది. మరోవైపు, ఆర్టీసీ కొత్తగా సమకూర్చుకోనున్న బస్సులలో ప్రయాణికులకు అత్యాధునిక సదుపాయాలు కల్పించనుంది. గమ్యస్థానాల వివరాల కోసం బస్సుల్లో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. అలాగే, అగ్ని ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టంను ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో అమలు చేస్తున్న ఉచిత ప్రయాణంలో భాగంగా తక్కువ దూరం ప్రయాణించే మహిళలు సైతం ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు సంస్థ యాజమాన్యం గుర్తించింది. దీని వల్ల దూరప్రాంత ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోందనీ, తక్కువ దూరం ప్రయాణించే వారు తక్కువ దూరం ప్రయాణించే పల్లె వెలుగు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. అలాగే, కొందరు మహిళలు అనుమతించిన స్టేజీలలో కాకుండా మధ్యలోనే ఆపమని సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని, దీంతో ప్రయాణ సమయం పెరుగుతోందని పేర్కొంటున్నారు. ఇకపై ఎక్స్‌ప్రెస్ బస్సులను అనుమతించిన స్టేజీల్లోనే అనుమతించడం జరుగుతుందనీ, దూర ప్రాంత ప్రయాణికులకు ప్రాధాన్యత ఇచ్చి మహిళలు సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



తంద్లై పెరియార్ వర్ధంతి సందర్భంగా ఆదివారం చెన్నైలో ఆయన చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు

# ఆస్తులనూ సృష్టించాం

≫ మీద ఉందన్నారు. అందుకే ఈ స్వేదపత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు. పదేళ్ల చమటోడ్చి, రక్తాన్ని కరిగి, వందల, వేల గంటల పనిచేసి ఒక్క మా ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, సిఎం మాత్రమే కాదు, లక్షల మంది ఉద్యోగులు, కోట్ల మంది ప్రజలు తమ స్వేదంతో, తమ కష్టంతో ఈ రాష్ట్ర అభ్యున్నతికి తోడ్పాడ్డారో ఏ రకంగా ముందుకు తీసుకెల్లారో చెప్పాల్సిన బాధ్యత ఈ స్వేదపత్రం ద్వారా మీ మీద ఉందన్నారు.

60 సంవత్సరాలలో రూ.4,98,053 కోట్లు ఖర్చు చేశారన్నది శుద్ధ అబద్ధం అన్నారు. జనాభా ఆధారంగా తెలంగాణ వాటా అంటూ తప్పుడు లెక్కలు చూపించారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో ఖర్చు రూ.13,72,930 కోట్లు అన్నారు. విద్యుత్ రంగంలో తాము సృష్టించిన ఆస్తుల విలువ రూ.6,87,585కోట్లు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం తప్పుల తడకగా, అంకెల గారడీలా ఉందన్నారు. రాష్ట్రానికి స్థూలంగా ఉన్న రుణాలు రూ.3,71,051 కోట్లు మాత్రమే. తలసరి ఆదాయం రూ.1,12,162 నుంచి రూ.3,17,115కు పెంచామన్నారు. జిఎస్‌డిపి రూ.4.51లక్షల కోట్లు నుంచి రూ.13.27లక్షల కోట్లకు పెంచామన్నారు.

రూ.3,17,051లక్షల కోట్ల అప్పుల నుంచి రూ. ఆరు లక్షలకోట్ల అప్పులుగా చూపించే ప్రయత్నం చేశారంటూ కెటిఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిన రుణాలు, ఇవ్వని రుణాలకు కూడా అప్పులుగా చూపుతున్నారని మండి పడ్డారు. ఆర్‌టిసి,విద్యుత్, పౌరసరఫరాల్లో లేనిఅప్పు ఉన్నట్లుగా చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పౌరసరఫరాల సంస్థకు ఇప్పటి వరకు ఉన్న అప్పు రూ.21.029కోట్ల తెలిపారు. నిల్వలు,కేంద్ర నుంచి రావాల్సిన డబ్బులను దాచి అప్పులు ఎక్కువగా ఉన్నాయన్నారు.విద్యుత్ స్థాపిత, సామర్థ్యాన్ని7778 మెగా వాట్ల నుంచి19464 మెగావాట్లకు పెంచామన్నారు.ప్రాధమ్యాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించామని కెటిఆర్ ఉద్ఘాటించారు. సంక్షేమం, విద్యుత్, వ్యవసాయ ఇలా ప్రాధమ్యాలు నిర్దేశించుకున్నామని చెప్పారు. రైతులు, పాడి రైతుల స్వేదంతో సృష్టించిన సంపదను శ్వేతపత్రంలో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. మత్స్యకారులు, గొర్రెల కాపరులు సృష్టించిన సంపదను ఎందుకు చెప్పలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

కాళేశ్వరంలో ఒక్క బ్యారేజీలో చిన్న తప్పు ఉంటే మొత్తం ప్రాజెక్టును తప్పుపడుతున్నారన్నారు. ఈప్రాజెక్టు ద్వారా కొత్తగా 50లక్షల ఎకరాలకు సాగునీరు, ఆయకట్టు స్థిరీకరణ చేశామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో తప్పు జరిగితే సరిచేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణను స్వాగతిస్తున్నామని, ఏ విచారణకు అయినా సిద్ధం అన్నారు. తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకానీ మాపై కోపంతో రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చవద్దన్నారు. ప్రపంచమంతా మనల్ని నిందించే పరిస్థితి తీసుకురాకండి. ఇప్పటికే 90శాతం పూర్తిచేసిన పాలమూరు రంగారెడ్డి పనులు పూర్తిచేసి నీరు ఇవ్వాలన్నారు. ఫలాలు అనుభవించండి, కానీ ప్రాజెక్టులను బద్నాం చేయవద్దన్నారు. తెలంగాణలో ఒక్క ఫ్లోరైడ్ ప్రాంతం లేదని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. 111320 కుటుంబాలకు రైతు భీమా సొమ్ము అందిందని, రైతుల సహజ మరణాలకు భీమా వస్తుందన్నారు. 111320 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని సిఎం అంటున్నారని, రైతు భీమా వచ్చి వారిలో 99.9శాతం సహజమరణాలే అన్నారు.

ప్రతిగెలుపుతో పాఠాలుంటాయని, ఓటమిలో గుణపాఠాలుంటాయన్నారు. ఓటలమిలో గుణపాఠాలుంటాయని చాలా అంశాలు ఉన్నాయన్నారు. ఒకటి రెండు అని చెప్పనుగానీ, భారతదేశంలో ఉద్యోగులను అత్యధిక జీతాలు ఇచ్చాం, కానీ ఆ ఉద్యోగులకు ఈ జీతాలు అత్యధికమని మేము ప్రచారం చేసుకోలేకపోయామన్నారు. ఉద్యోగాలు ఇచ్చి చెప్పుకోలేకపోయామన్నారు. యూట్యూబ్‌లో కొందరు బట్టగాల్చి మీదేసే ప్రయత్నంచేస్తే దాన్ని నివారించలేకపోయామన్నారు. దీని ద్వారా కొంత నష్టం జరిగిందన్నారు. 1.85 శాతం ఓట్లతో తాము ఓడి పోయామన్నారు. అందులో ఏడెనిమిది సీటు నాలుగైదు వేల ఓట్ల మెజారిటీతో పోయామన్నారు. ఇది ఘోర అపజయం కాదు, ఇది కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే అ్దన్నారు. అందుకే కాన్ఫిడెన్స్‌తో చెబుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. అలవికానీ వాగ్దానాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నార, మీరు విజయవంతం కావాలని మీరు కోరుకుంటున్నాం. మీరిచ్చిన ప్రతి హామి నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. వంద రోజుల్లో చాలా చేస్తామమని చెప్పారు. వంద రోజుల కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. ఆరు గ్యారెంటీలు కాదు, 142 హామిలున్నాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి తె.5.47, రోహిణి రా.9.39,
వ.మ.1.32-3.09, 2), రా.3.24-5.03,
దు.మ.12.29-1.14, 2) మ.2.42-3.27
శుభసమయం ఉ.9.30-9.50, మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** తనశాంతమే తనకు రక్షయన్న నానుడిని పాటించండి. ముందుచూపుతో మెలుగుతారు.

**వృషభం :** పట్టుదల, ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అరుదైన అహ్వానాలను అందు కుంటారు.

**మిథునం :** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** పారిశ్రామిక,రాజకీయ వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**సింహం :** గృహం కొనుగోలు అంశాలు సానుకూల పడతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా సంతృప్తికరమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. స్వల్ప ధనలాభం.

**వృశ్చికం :** ప్రతి విషయాన్నీ భూతద్దంలో చూస్తారు. ఇందువలన మానసిక అసంతృప్తి ఏర్పడుతుంది.

**ధనుస్సు :** వ్యాపార పురోగతికిగాను నూతనమైన ప్రణాళికలను అవలంబిస్తారు. విజయం సాధిస్తారు

**మకరం :** ఉపయుక్తంలేని అదనపు బాధ్యతలను నిర్వహించవలసి వస్తుంది. దైవదర్శం చేసుకుంటారు

**కుంభం :** ఆర్థిక వనరులను పెంపొందించుకునే విషయం పైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తారు.

**మీనం :** క్రయవిక్రయాలలో స్వల్పమైన లాభాలను అందుకుంటారు. వస్తు కొనుగోలు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం. హైదరాబాద్

# 18 గంటలు పనిచేయండి

≫ ఉందన్నారు. నెక్స్ట్ లెవల్‌లో పదోన్నతులు వచ్చినా మీరు ఆఫీసర్లను మానిటర్ చేయడానికి మాత్రమే పరిమితం అవుతారు కానీ క్షేత్ర స్థాయిలో వెళ్లి మీరు అనుభవం సంపాదించడానికి, తెలంగాణ సంస్కృతిని,సాంప్రదాయాలను దగ్గరగా చూసే అవకాశం రాదన్నారు. ఇప్పటికైనా అద్భుతంగాపనిచేస్తారని,జవాబుదారితనం, బాధ్యత చాలా ముఖ్యమైందన్నారు. అధికారుల ఇంటిగ్రిటీ,హానెస్టీ పెద్ద కొలమానమని, మీకిచ్చే పోస్టింగ్‌లలో వీటినిపరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

# ఐపిఎస్ అధికారి బదలీ

≫ ఎక్సైజ్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు టీఎస్‌ఐఐసి ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న భారతి హోలికేరిని సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా ఉన్న గౌతమ్‌కు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. జిహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్‌గా ఉన్న శ్రుతి ఓజా ఇంటర్ బోర్డు కార్యదర్శిగా బదిలీ అయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఈవీ నరసింహారెడ్డిని నియమించారు. సివిల్ సప్లయీస్ కమిషనర్‌గా ఐపిఎస్ అధికారి డిఎస్ చౌహాన్ నియమితులయ్యారు. అక్కడ ఉన్న అనిల్‌కుమార్‌ను రిలీవ్ చేశారు.



ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

# చట్టసభలో చర్చించకుండా ఎంపిల సస్పెన్షన్ అప్రజాస్వామికం

## ఆర్టికల్ 370 రద్దు జమ్ము ప్రజల మనోభావాలను దెబ్బ తీయడమే

## సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 24, ప్రభాతవార్త:** పార్లమెంట్ లాంటి చట్టసభల్లో చర్చించకుండా ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 'ప్రాథమిక హక్కులను అణచివేస్తున్న 'ఉపా' చట్టాన్ని, ఎన్ఐఎలను రద్దు చేయాలి' అనే అంశంపై బహిరంగ సభ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ చట్ట సభల్లో చేసిన చట్టాలను ఉల్లంఘించుకుంటూ వెళ్తే ప్రజాస్వామ్యం ఏ విధంగా పరిఢవిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్ముకశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు చేయడమంటే ఆ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఇటీవల రాష్ట్రంలో శాసనసభకు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించినందుకే మరోసారి అధికారంలోకి రాలేకపోయిందని, నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రభుత్వం చేసిన తప్పులను గమనించాలన్నారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల సామాజిక జీవితాన్ని 'ఉపా' చట్టం ద్వారా దూరం చేస్తున్నారని, పౌర సమాజాన్ని కాపాడుకోవాలనుకుంటే 'ఉపా', ఎన్ఐఎ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాడ్వాయి, కూకట్‌పల్లితో సహా తెలంగాణలో నమోదైన అన్ని 'ఉపా' కేసులను ఎత్తివేయాలని, క్రూర నిర్బంధమైన 'ఉపా' రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ సదస్సులో ప్రొఫెసర్ కోదండరామ్, ఎన్.వేణుగోపాల్, ఎన్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ మధ్యే పోటీ

## అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన పార్టీలు

## సింగరేణి కార్మికుల గుర్తింపు ఎన్నికల్లో మాత్రం విడిగా పోటీ

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న బొగ్గుగని కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలు పోటీ పడనున్నాయి. రెండు పార్టీలకు చెందిన కార్మిక సంఘాలు గుర్తింపు ఎన్నికల్లో పోటీ పడనున్నాయి. అయితే మొన్న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకొని కొత్తగూడెం నుంచి పోటీ చేసింది. ఇకపై కూడా కలిసే ఉంటామని రెండు పార్టీల నేతలు ప్రకటించారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.

సాధారణంగా కార్మికుల హక్కుల కోసం సీపీఐ పోరాడుతుంది. అందులో భాగంగా సింగరేని బొగ్గుగని కార్మికుల కోసం కూడా చాలా కాలంగా పోరాడుతోంది. అయితే ఇప్పుడు ఈ నెల 27న జరిగే బొగ్గుగని కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లోనూ సీపీఐ తరపున ఏఐటీయూసీ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన ఐఎన్‌టీయూసీ కూడా ఎన్నికల్లో పోటీ చేస్తుంది. వీటితోపాటు ఇప్పటికే గతంలో రెండుసార్లు గెలిచిన బీఆర్ఎస్ అనుబంధం సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కూడా పోటీ చేస్తోంది. అయితే ఈ సంఘం పోటీలో ఉండటం లేదని బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగు రోజుల క్రితం ప్రకటించారు. ఆ తరువాత రెండు రోజులకు సంఘం గౌరవాధ్యక్షురాలుగా ఉన్న ఎమ్మెల్సీ కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల సంఘం సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో మూడు సంఘాలు పోటీ పడనున్నాయి.

అయితే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ గానీ లేదంటే సీపీఐ గానీ పోటీ నుంచి తప్పుకునే అవకాశాలు ఉంటాయనే ఊహాగానాలు వినపడుతున్నాయి. అయితే ఇప్పటి వరకు అయితే ఇంటు కాంగ్రెస్ నుంచి గానీ.. అటూ సీపీఐ నుంచి గానీ పోటీ నుంచి తప్పుకుంటామని మాత్రం ప్రకటించలేదు.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన వందేళ్ల మెదక్ చర్చి

## నేడు మహాదేవాలయంలో ఘనంగా ఉత్సవాలు

## ఆసియాలోనే అద్వితీయం.. అన్నార్తుల ఆకలి తీర్చిన నిర్మాణం

**మెదక్ అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** అతి సుందర ఆధ్యాత్మిక కట్టడం అప్పుడే వందేళ్లకు చేరుకుంది. ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్దదిగా పేరొందిన కరుణామయుడి కోవెల.. మానవత్వానికి, మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచిన మహోన్నత నిర్మాణం మెదక్ చర్చి. ఈ మహోన్నత అద్భుత నిర్మాణం ఎంతోమంది ఆకలి తీర్చింది. అందుకేనేమో ఈ చర్చి పర్యాటకంగా ప్రజల మనసుల్లో నిలుస్తోంది. మెదక్ చర్చి మహాదేవాలయం శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతోంది. ఇంగ్లాండ్ నుంచి వచ్చిన వెస్లీయన్ మెథడిస్ట్ వారు మెదక్ ప్రాంతంలో కార్యకలాపాలు ప్రారంభించారు. అప్పట్లో మత ప్రబోధకుడైన పాస్నెట్ మెదక్‌లోని ఓ చిన్న చర్చిలో మతగురువుగా నియమితులయ్యారు. మెదక్ ప్రాంతంలో మత ప్రచారంతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుత మిషన్ కాంపౌండ్‌లోని చన్ని చర్చి సమీపంలో నిర్మించిన రెండంతస్థుల భవనంలోనే నివసించేవాడు. రోజు మాదిరిగానే ఓ సాయంత్రం భవనం పైకి ఎక్కి చర్చిని గమనించాడు. చర్చి కన్నా తాను నివసించే భవనం ఎత్తుగా ఉండడం సరికాదని భావించాడు. తప్పును సరిదిద్దుకొనే మార్గం గురించి తీవ్రంగా ఆలోచించాడు. ఈ క్రమంలో ఆలోచన మెదిలింది. తన నివాస భవనం కన్నా చాలా పెద్దదైన చర్చిని నిర్మించడం ద్వారా పాప పరిహారం చేసుకోవాలని నిర్ణయించాడు. ఇంగ్లాండ్‌లోని స్నేహితులకు తన ఆలోచన చెప్పాడు. వారు తమవంతు సహాయ సహకారాలు, భరోసా ఇచ్చారు. అదే సమయంలో నాటి హైదరాబాద్ రాష్ట్రంలో భయంకరమైన కరువు ఏర్పడింది. పనులు దొరక్క ప్రజలకు ఉపాధి కరువైంది. ఈ నేపథ్యంలోనే పాస్నెట్ పనికి ఆహారం తరహాలో చర్చి నిర్మాణం పనులు చేపట్టారు. తద్వారా ప్రజలకు పని, ఉపాధి చూపి ఆదుకున్నారు. ఈ విషయం తెలిసిన మెదక్ ప్రాంత వాసులు కాకా పొరుగు జిల్లాల నుంచి సైతం ప్రజలు మెదక్ బాట పట్టారు. 1914లో మెదక్ చర్చి నిర్మాణ పనులు ప్రారంభమై 1924లో పూర్తయ్యాయి.

### చర్చి నిర్మాణంలో ప్రత్యేకతలు ..

చర్చి నిర్మాణంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. చర్చి లోపల 40 స్తంభాలు ఉన్నాయి. పైకప్పు ఎక్కడ చూసినా శిలువ ఆకారంలో ఉండటం ప్రత్యేకత. అలాగే చర్చి లోపలికి వెళ్తుంటే పది మెట్ల తర్వాత చుట్టూరా 66 చొప్పున ఎడమ, కుడివైపు విద్యుత్ సొబగులు సమకూరేలా తామరపూలతో నిర్మించిన దిమ్మెలు గొలుసులతో కలపబడి ఉంటాయి. బైబిల్‌లోని 66గ్రంథాలకు సూచికగా 66 దిమ్మెలు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఏసుప్రభువుకు ప్రధానంగా 12మంది శిష్యులు. వారికి గుర్తుగా 12 మెట్లు చర్చిలో నిర్మించారు.

### సూర్య కిరణాలు, సుందర దృశ్యాలు..

చర్చి మొత్తం మూడు గాజు కిటికీలు ఉన్నాయి. వీటిని ఇంగ్లాండ్‌కు చెందిన ఫ్రాంక్ ఓసాలిజ్బారి రూపొందించారు. చర్చిలోపల ఆరాధించే స్థలంలో ఒకటి చొప్పున ఉత్తరం, తూర్పు, పడమర వైపు నిర్మించారు. ఈ కిటికీలపై సూర్య కిరణాలు పడితేనే అపురూప దృశ్యాలు కనబడతాయి. ఉత్తరంవైపు కిరణాలు పడే అవకాశం లేకున్నా ఈ కిటికీని సూర్య కిరణాలు చేరడం విశేషం. తూర్పు, పడమరలన పడే కాంతి పుంజాలు కింద వేసిన బండలపై వక్రీభవనం



చెంది ఉత్తరం వైపునకు ప్రసరిస్తాయి.

### తూర్పుకిటికీ ఏసు జన్మ వృత్తాంతం..

ఏసు పుట్టుకను తెలియజేసేలా ఈ కిటికీని అమర్చారు. సూర్యకిరణాలు పడితేనే ప్రకాశంతమైన చిత్రాలు దర్శనమిస్తాయి. కింది భాగంలో ఏసు ప్రభువు తల్లి మరియా, తండ్రి యేసేపు, తొట్టెలలో బాల ఏసు, ఎడమవైపు గొల్లలు, మధ్యలో గాబ్రియల్ లోకరక్షకులు, కుడివైపు జ్ఞానులు ఉంటారు. పైభాగంలో ఏసుకు ఇష్టమైన పిల్లలు, మధ్యలో పెద్దమనిషి చిత్రాలు కనిపిస్తాయి. ఏసు శిలువ సౌందర్యాన్ని తెలియజేసేలా రూపొందించిన ఈ కిటికీని అమర్చారు. శిలువ ఎత్తుకున్న తరువాత కింద కూర్చొని ఉన్న తల్లి మరియా, మీద చెయ్యి పట్టుకొని నిలబడి మద్ధ లేని మరియా దృశ్యాలు కనిపిస్తాయి. ఎడమ వైపు స్త్రీలతోపాటు ఏసు శిష్యుడు యోహాన్ నిలబడి ఉంటాడు. ఏసు తన శిష్యుడు యోహాన్‌కు ఏడు మాటలు చెబుతున్న తీరును ఈ దృశ్యాలు కళ్లకు కడతాయి.

### ఉత్సవాలకు ముస్తాబు..

మెదక్ మహాదేవాలయం ప్రఖ్యాత చర్చి క్రిస్మస్ ఉత్సవాలకు సుందరంగా ముస్తాబైంది. రంగు రంగులో విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తుల కోసం చర్చి ఆవరణలో పలు ఏర్పాట్లు చేశారు. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటారు. ఆలయ నిర్వాహకులతో పాటు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అధికారుల అలసత్వాన్ని సహించం

## పారదర్శకంగా, జవాబుదారీగా పని-చేయాల్సిందే

## అనుమానాలు, అపోహలు వద్దు.. ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వానిదే

## పాత ప్రభుత్వ పద్ధతులను అధికారులు మానుకొంటే మంచిది

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** పారదర్శకంగా, జవాబుదారీగా ప్రజలకు సేవలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు అనుగుణంగా అధికారుల పనితీరు ఉండాలే తప్ప విధుల్లో అలసత్వం వహిస్తే సహించం అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హెచ్చరించారు. రాష్ట్రసచివాలయంలో ఆదివారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాలలో చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ విధానాలపై అధికారులకు వివరిస్తూ వారి గమ్యంను నిర్ధేశిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత దశాబ్దకాలంకు ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని ఆయన అన్నారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, కలలు నెరవేరాలని కొట్లాడి కోరితెచ్చుకున్నతెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోగా వారు కన్నకలలు కల్లలుగా మిగిలిపోవడంతో ప్రజలు మార్పును కోరుకుని ప్రజ(కాంగ్రెస్) ప్రభుత్వం తెచ్చుకున్నారని వివరించారు. ప్రజలు తెచ్చుకున్న ఈ ప్రభుత్వంనాది అన్ననమ్మకం భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని అందుకు తగ్గట్టుగా అధికార యంత్రాంగం పనితీరు ఉండాలని హితవు చెప్పారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించామని అదికారులకు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని భట్టీ తెలిపారు.

రాష్ట్రంలో మహిళలందరికి ఉచిత ఆర్టీసి ప్రయాణం కల్పించడం పట్ల వారు సంతోషంగా ఉన్నారని ఈ పథకం సక్సెస్ ఫుల్‌గా అమలవుతుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రతి పేదవాడికి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిచాలని ప్రధానమైన సంకల్పంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచామని దీని ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. మిగితా గ్యారెంటీలలను కూడా ఈ ప్రభుత్వం ఏర్పడిన తొలి వంద రోజుల్లోగా ఖచ్చితంగా అమలు చేస్తామని ఇందులో ఏలాంటి మార్పులు లేవని అనుమానాలు కూడా అవసరంలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే గ్యారెటీల హామిలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రతి అర్హుడైన లబ్దిదారులకు అందించాల్సి న బాధ్యత అధికారుల మీద ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే విధంగా అధికారుల పాలన ఉండాలని అన్నారు. పాత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఆ మైండ్‌సెట్ ఇక ముందు ఉండకూడదని ఆయన కోరారు.

# ఓరుగల్లులో ర్యాగింగ్ భూతం

## కెయు ఘటనకు బాధ్యులెవరు.. విసి వైఫల్యమేనా?

## కెఎంసిలో ప్రీతి ఘటన మరువకముందే కెయులో కలకలం

## భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో విశ్వవిద్యాలయాలకు వస్తున్న నూతన విద్యార్థినిల పట్ల ర్యాగింగ్ అనే భూతం గుడిబండగా వారి భవిష్యత్‌ను నాశనం చేయడమే కాకుండా వారి ప్రాణాలను సైతం ర్యాగింగ్ భూతం హరిస్తుంది. ఓరుగల్లులో సీనియర్లు ర్యాగింగ్ పేరుతో పేట్రేగిపోతున్నారు. కేఎంసీలో ప్రీతి సంఘటన మరువక





ముందే ఓరుగల్లులోని కాకతీయ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన ర్యాగింగ్ సంఘటన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. కేయూలో ర్యాగింగ్ జరిగిన సంఘటనకు బాధ్యులెవరు వైస్ ఛాన్సిలర్ వైఫల్యమేనా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. శనివారం జరిగిన ర్యాగింగ్ సంఘటనలో వారం రోజుల పాటు విద్యార్థులను సస్పెండ్ చేసి చేతులు వారిపై కఠిన చర్యలు చేపట్టలేదనే విమర్శలు పెల్లుబిక్కుతున్నాయి. ప్రొహిబీషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్టు 2011 ప్రకారంగా మాటరూపకంగా కాని వ్రాతపూర్వకంగా కాని అసాదరణ ప్రవర్తనతో ఎవరినైనా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తే దాన్ని ర్యాగింగ్ అనే భావించాలి. అట్లా ర్యాగింగ్ చేసిన వారిపైనా కఠినమైన చర్యలు తీసుకోవడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. కాని ఈ చట్టాన్ని యదాతదంగా అమలు చేయడంలో విద్యాసంస్థలు ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం విఫలం అవుతున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ అరికట్టడానికి యాంటి ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ కమిటీల ఏర్పాటు చేయడంలో విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు విఫలమయ్యాయని, విద్యావేత్తలు, మేదావులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ర్యాగింగ్ భూతం అనేది జాతీయ విద్యాసంస్థల్లో ముఖ్యంగా ఐఐటి, ఐఐఎం, త్రిపుల్‌ఐటి, ఎన్ఐఎం, వైద్య కళాశాల్లో విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్నట్లు ప్రతి సంవత్సరం ఆరోపణలు వస్తున్నప్పటికి ఆయా విద్యా సంస్థలు ర్యాగింగ్‌ను రెగ్యూలట్, నియంత్రణ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విలువైన విద్యార్థుల ప్రాణాలు పోతున్న సంఘటనలు నెలకొన్నాయి. అందులో భాగంగానే కాకతీయ మెడికల్ కళాశాల పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్నటువంటి దారావత్ ప్రీతి అనే వైద్య విద్యార్థిని ర్యాగింగ్ భూతానికి బలైపోయింది. సీనియర్లు చేసిన ర్యాగింగ్‌ను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు వెలుగుచూసిన తర్వాత నైనా ర్యాగింగ్‌ను నియంత్రణ చేయడానికి ఆయా విద్యాసంస్థలు ఉన్నటువంటి చట్టాలను సరిగ్గా అమలు చేయలేకపోతున్నాయి. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టడానికి ప్రత్యేమైనటువంటి సెల్స్ ఏర్పాటు చేయాలి. ఆ సెల్స్‌లో ప్రొఫెసర్లు, పోలీస్ యంత్రాంగం, సైకలాజిస్టులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాలకు సంబంధించిన వారితో కౌన్సిలింగ్ సెంటర్లుగా ఏర్పాటు చేయాల్సి న బాధ్యత ఉంది. అదేవిధంగా విద్యాసంస్థలు ప్రారంభ దశలోనే ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి బ్యానర్లను ప్రదర్శించాల్సి న అవసరం ఎంతైనా ఉందని అదికూడా యాజమాన్యాలు విస్మరించాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా కొత్త విద్యా సంవత్సరంలో ఇంట్రడక్షన్ పరిచయ కార్యక్రమాల పేరుతో సీనియర్లు, జూనియర్లను వేదిస్తున్నటువంటి సంఘటనలు గతంలో జరిగినటువంటి అనుభవాలను సైతం యజమాన్యాలు లెక్కలోకి తీసుకోక పోవడం వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. కాగా విశ్వవిద్యాలయంలో కామర్స్, జువాలజి, ఎకనామిక్స్ డిపార్టుమెంట్స్‌కు సంబంధించినటువంటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన సంఘటనలో ఉదాంతాలు బయటికి వచ్చాయి, అదేవిధంగా హాస్టళ్లలో ర్యాగింగ్ చేసిన సంఘటనలు బయటిక వచ్చినప్పటికి విశ్వవిద్యాలయంలోని యాంటిర్యాగింగ్ సెల్ సిఫార్సు మేరకు 78మంది విద్యార్థులను ఆయా డిపార్టుమెంట్లు సస్పెండ్ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చినప్పటికి వారం రోజుల సస్పెన్షన్‌ను జాలీ డేస్ సెలవుల లాగానే భావిస్తారనే వారిపై కఠిన చర్యలు తీసుకోక పోతే మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యావేత్తలు కేయూలో బహిరంగానే చర్చించుకుంటున్నారు. ఓరుగల్లులో గతంలో కేఎంసీ, ప్రస్తుతం కేయూలో జరిగిన ర్యాగింగ్ సంఘటనలతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా ర్యాగింగ్ నియంత్రణ చేయడానికి ఆయా విద్యాసంస్థలే ర్యాగింగ్ నిరోదక కమిటీలను వేసుకొని కఠిన చర్యలు తీసుకుంటామనే సందేశాన్ని విద్యార్థిలోకానికి పంపాల్సి ఉంది. అధ్యాపకులు కూడా తమవంతు బాధయతగా ఆయా డిపార్టుమెంటుల్లో జరిగే పరిచయ కార్యక్రమాలను నియంత్రణ చేసే బాధ్యతలను తీసుకోవాలని విద్యావేత్తలు అంటున్నారు. విద్యార్థులపైన జరుగు ర్యాగింగ్ రెగ్యూలేషన్ యాక్టు 2011 ప్రకారం కఠినమైనటువంటి చర్యలు తీఉకొని శిక్షించినప్పుడే ర్యాగింగ్ చేయడానికి సీనియర్ విద్యార్థులు బయపడుతారని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

### కెయు ఘటన విసి వైఫల్యమేనా?

కాగా ఉన్నత ప్రమాణాలు కలిగిన చారిత్రాత్మకమైనటువంటి చరిత్ర కలిగిన ఓరుగల్లులోని కాకతీయ యూనివర్సిటిలో ఈ ర్యాగింగ్ జరిగిన సంఘటనకు వీసీ వైఫల్యమేనని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు బాహాటంగానే వీసీపై విమర్శలు గుప్పిస్తున్నారు. వైస్ చాన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫేసర్ తాటికొండ రమేష్ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడమే కాకుండా యూనివర్సిటి అభివృద్ధి గురించి, విద్యాప్రమాణాల గురించి పట్టించుకోవడం లేదని, గతంలో విద్యార్థి నాయకులను అరెస్టు చేయించి పోలీస్‌స్టేషన్‌లో థార్డ్ డిగ్రీ ఉపయోగించడానికి వీసి రమేష్ ప్రధాన కారకుడని ఆరోపణలు వచ్చాయి.గత ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ వ్యాసాలు రాయడమే హ్యాబీగా పెట్టుకొని విశ్వవిద్యాలయంలో పరిపాలన వైఫల్యాలను ఎత్తిచూపిన విద్యార్థి సంఘ నేతలపై నిర్భంద ఖాండను కొనసాగించాలని ఆరోపణలు సైతం ప్రస్తుత వీసి ఎదుర్కొన్నారు.

# ప్రజలకు కెసిఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత క్రిస్మిస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవ సోదం సోదరీమణులు పండుగలా ఆనందోత్సాహాలలో జరుపుకుంటామని కెసిఆర్ అన్నారు. శాంతి సౌభ్రాతృత్వం కరుణా క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీకమని కెసిఆర్ పేర్కొన్నారు. ప్రజలందరికి సుఖ శాంతులు కలగాలని ప్రార్థించారు.

# రాష్ట్రంలో ఎక్కువ ఎంపి సీట్లు గెలవాలి

## రాష్ట్ర బిజెపి నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే లోకసభ ఎన్నికలలో తెలంగాణ నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ ఎంపి సీట్లు గెలవాలని బిజెపి రాష్ట్ర నేతలకు ఆ పార్టీ అధిష్టానం దిశానిర్ధేశనం చేసింది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు పది సంవత్సరాల బిజెపి పాలనను క్షేత్రస్థాయిలో తీసుకుని వెళ్లాలని సూచించింది. ఢిల్లీలోని దీన్ దయాల్ మార్గ్‌లోని బిజెపి ప్రధాన కార్యాలయంలో తీవ్రస్థాయిలో కసరత్తు నిర్వహించి బిజెపి రాష్ట్ర నేతలకు దిశానిర్దేశనం చేశారు.

# ఇంటర్ బోర్డు కార్యదర్శిగా శ్రుతిఓజా

## అదనపు బాధ్యతల నుంచి నవీన్‌మిట్టల్ తొలగింపు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా శ్రుతి ఓజాను నియమించారు. ఇప్పటి వరకు అదనపు బాధ్యతలు చూసిన సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిత్తల్ నుంచి అదనపు బాధ్యతలను తొలగించి శ్రుతి ఓజాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఆరుమంది ఐఏఎస్‌లతోపాటు ఒక ఐపీఎస్‌ను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదలీల్లో భాగంగా 2013 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రుతి ఓజాను ఇంటర్ బోర్డు కార్యదర్శిగా, ఇంటర్ విద్య డైరక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఈ రెండు బాధ్యతల్లో నవీన్ మిత్తల్ అదనపు బాధ్యతల్లో కొనాసాగారు. గత ఏడాదిన్నర క్రితం ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్య కమిషనర్‌గా ఉన్న ఉమర్ జలీల్ పదవీ విరమణ చేయగా.. అప్పటి నుంచి నవీన్ మిత్తల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆదివారం జరిగిన బదలీల్లో శ్రుతి ఓజాకు ఇంటర్ బోర్డు కార్యదర్శిగా బదలీ చేశారు.

# అదృశ్యమైన కొడుకు 20 రోజుల తర్వాత శవమై దొరికాడు

## మార్చురీలలో సైతం తల్లిదండ్రులు వెదికారు..

## చివరికి ఓ మార్చురీలో కనిపించిన శ్రవణ్ మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా విలపించారు

## పోలీసుల నిర్లక్ష్యంపై కుటుంబసభ్యుల ఆందోళన



శ్రవణ్(ఫైల్)

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఇంటి నుండి వెళ్లిన కొడుకు 20 రోజులు అవుతున్నా తల్లిదండ్రులకు కనిపించలేదు. రోజులు గడుస్తున్నాయి..తిరగని పోలీస్‌స్టేషన్ లేదు..వెతకని చోటు లేదు..కొడుకు ఆచూకీ కోసం కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగారు..ఇకనైనా తమ కొడుకు వస్తాడు ఏమో అని ఎదురుచూశారు.కానీ ఫలితం లేదు. చివరకు గుండెను రాయి చేసుకొని మార్చురీలలో తమ కొడుకు మృతదేహం ఉందో లేదో వెతికారు. తమ కొడుకు మృతదేహం చూసి గుండెలు పగిలేలా రోధించారు తల్లి దండ్రులు. ఇంతకీ ఏం జరిగిందంటే.. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం తో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి కథనం ప్రకారం ఈ నెల 6వ తేదీన అర్ధరాత్రి సమయంలో మలక్‌పేట నల్గొండ చౌరస్తా వద్ద నడుచుకుంటూ వెళుతున్న శ్రవణ్‌కుమార్ (24) అనే యువకు డిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో చికిత్స కోసం శ్రవణ్‌ను ఉస్మానియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 9వ తేదీన సదరు యువకుడు మృతి చెందడంతో పోలీసులు మృతదేహాన్ని మార్చురిలో ఉంచి అతని వివరాలు సేకరించడానికి చర్యలు చేపట్టారు.కాగా, 6వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రవణ్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో తిరగని చోటు లేదు. ఇకనైనా వస్తాడేమో అని వెయ్యి కళ్ళతో చూసిన ఆ తల్లిదండ్రులు ఇంటి నుండి బయటకు వెళ్లిన తన కుమారుడు శ్రవణ్ ఇంటికి తిరిగి రాలేదని తల్లిదండ్రులు పోలీసులకు ఈ నెల 13వ తేదీన ఫిర్యాదు చేసారు.ఆ సమయంలో శ్రవణ్‌ప్రమాదం గురించి పోలీసులు ఆ తల్లిదండ్రులతో చెప్పకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదం గురించి మృతుడి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చివరకు శ్రవణ్ కుటుంబ సభ్యులు చేసేది ఏమీ లేక మార్చురీలో ఉన్నటువంటి మృతదేహాలను చూస్తూ ఉండగా శ్రవణ్ మృతదేహం కనిపించింది. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వగా స్పందించిన పోలీసులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని నిర్లక్ష్యంగా బాధితులకు సమాధానం చెప్పారు. రోడ్డుప్రమాదం జరిగిన వెంటనే తల్లిదండ్రులకు తెలియ జేయకుండా పోలీసులు దాచిపెట్టడం ఏంటనీ శ్రవణ్ కుటుంబసభ్యులు ప్రశ్నిస్తున్నారు. న్యాయం కోసం మృతదేహంతో చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు.

### పోలీస్‌స్టేషన్ వద్ద కుటుంబసభ్యుల ఆందోళన..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందని శ్రవణ్ ఉదంతంపై మృతుని కుటుంబ సభ్యులు ఆదివారం మృతదేహంతో చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌వద్ద ఆందోళన నిర్వహించారు. పోలీసులు అలసత్వం వహించారని నిరసన వ్యక్తం చేసారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. వెంటనే ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి స్పందించి ప్రమాదానికి కారకులైన వారిని గుర్తించి అరెస్టు చేస్తామని, పోలీసులు ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించలేదని స్పష్టం చేసారు.

వార్త

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పు వల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

-జోసెఫ్ కన్రాడ్


# అణుపరీక్షలతో తప్పని ముప్పు!

చొరబాట్లు, సైనికీకరణ చర్యలతో తరచూ ఇతర దేశాలపై కయ్యానికి కాలుదువ్వుతున్న చైనా ఇపుడు అణుపరీక్షలవైపు దృష్టిసారించింది. ఎప్పుడో1964లో పరీక్షలు నిర్వహించిన లాప్‌నూర్ కేంద్రాన్ని అత్యాధునిక మోడరన్ కాంప్లెక్స్‌గా రూపొందించింది. చైనాకు మిత్రదేశంగా కొనసాగుతున్న ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలతో అటు అమెరికా, ఇటు దక్షిణకొరియా,జపాన్ వంటి దేశాలకు ఆందోళన కలిగిస్తుంటే ఇప్పుడు చైనా నిర్వహించే అణుపరీక్షలవల్ల ఎక్కువగా భారత్‌కే ముప్పు పొంచి ఉంటుందన్నది నిర్వివాదాంశం. అణుసంపద ఉన్నదేశాల్లో చైనా అగ్రరాజ్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గ్జింజియాన్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో ఉన్న లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని అత్యాధునిక పరీక్షల కాంప్లెక్స్‌గా చైనా మార్చివేసింది. ఈకేంద్రం ఆచరణలోకివస్తే చైనా ఇకపై పూర్తిస్థాయిలో అణుపరీక్షలు నిర్వహించే వీలుంటుంది. సూక్ష్మస్థాయిలో కూడా పరీక్షలు నిర్వహించవచ్చు.రసాయన పేలుళ్లను ఉపయోగించి మరీ పరీక్షలు నిర్వహించే విధంగా ఈ కేంద్రాన్ని ఆధునీకరించిందంటే ప్రపంచానికి ఇచ్చే సంకేతాలు ఏమిటి?ఇతర ప్రపంచదేశాలకు పొంచిఉన్నముప్పు ఏమిటి అన్నది కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. ఇప్పుడు అమెరికాకుసైతం ఈ లాప్‌నూర్ పరీక్షా కేంద్రం కలవరపెడుతోంది. అమెరికా చైనా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందన్నది నిర్వివాదాంశం. ఐదేళ్లనుంచే చైనా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లాప్‌నూర్ కేంద్రాన్ని ఆధునీకరించింది. కొత్త ఎయిర్‌బేస్‌తోపాటు అత్యాధునిక బంకర్లు, టౌన్‌షిప్‌నుకూడా ఏర్పాటుచేసింది. వాస్తవానికి దశాబ్దకాలం క్రితమే చైనా 50 ఖండాంతర క్షిపణులను సాధించుకుంది. చైనాలోని అత్యున్నత ఎయిర్‌బేస్ రాకెట్ ఫోర్స్ మరిన్ని క్షిపణులను తన అమ్ములపొదిలోకి చేరుస్తోంది. ఇపుడున్నవాటికి అదనంగా వెయ్యికిపైగా ఖండాంతర క్షిపణులను వచ్చే దశాబ్దంనాటికి సమీకరించుకోవాలని, వీటిలోకనీసం 500కిపైగా అణుపరీక్షలను ప్రారంభించే సామర్థ్యం ఉన్న లాంచర్లను కూడా ఏర్పాటు చేసుకుంటున్నది. పోఖ్రాన్‌లో 1998లో నిర్వహించిన పరీక్షల తర్వాత ఇప్పుడు చైనా తన పాత లాప్‌నూర్ రేంజ్‌ను పునరుద్ధరిస్తున్నదంటే చైనానుంచి ఎప్పటికయినా శతృదేశాలకు యుద్ధం ముప్పుపొంచి ఉందన్నది తేటతెల్లం అవుతోంది.చైనా దశాబ్దకాలంగా ఐదు అణువిస్ఫోటనాలను నిర్వహించింది. 1974 తర్వాత రెండోసారి కూడా పరీక్షలు నిర్వహించింది. అణుపరీక్షలు నిర్వహించడంలో కేవలం చైనాయేకాదు ఇతర అగ్రరాజ్యాలుకూడా ముందుంటున్నాయి. పాకిస్థాన్ కొన్ని పరీక్షలుమాత్రమే నిర్వహిస్తే అమెరికా 1030 పరీక్షలు నిర్వహించింది. రష్యా 715,ఫ్రాన్స్ 210,చైనా, బ్రిటన్ దేశాలు 45 పరీక్షలు చొప్పుననిర్వహించాయి. ఇప్పుడు ఇదే జాబితాలోకి ఉత్తర కొరియా కూడాప్రవేశించింది. ఇప్పటికే ఆరు పరీక్షలు నిర్వహించిన కిమ్‌జాంగ్ ఉన్ జపాన్, దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్తగా డ్రాగన్ తన వద్ద ఉన్న పురాతన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని శరవేగంగా పునరుద్ధరించి అత్యాధునిక పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధంచేస్తున్నదంటే తనవద్ద ఉన్న అణుసంపదను బాహ్యప్రపంచానికి తెలియజేయడానికా? లేక శతృ దేశాలను అంటే భారత్,అమెరికా,తైవాన్ వంటి దేశాలను భయపెట్టడానికా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఓపక్క శరవేగంగా తన అణుకేంద్రాన్ని ఆధునీకరిస్తున్నా పైకి మాత్రం పాత కేంద్రానికి మరమ్మతులు చేస్తున్నట్లు మాత్రమే చైనా పాలకులు బుకాయిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏ అంశం ప్రస్తావనకు వచ్చినా మోకాలొడ్డే డ్రాగన్ ఇపుడు అణుపరీక్షలు నిర్వహించడం ద్వారా తమకు కొరకరాని కొయ్యలుగా ఉన్న దేశాలను దారికి తెచ్చుకోడానికేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. చైనా పోకడలు రానురాను ప్రపంచదేశాలకే ప్రమాదకరంగా మారే పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఈ విపరీత ధోరణులకు అగ్రరాజ్యాలు అడ్డుకట్టవేయకపోతే మరింతగా ముప్పు ఎదుర్కొనక తప్పదు. ఇప్పటికే తన మిలిటరీ స్థావరాలను ఆధునీకరించుకుంటున్న చైనా సరిహద్దుల్లో భారీ ఎత్తున స్థావరాలను ఏర్పాటు చేస్తోంది. ప్రత్యేకించి భారత్‌తో ఎక్కువ సరిహద్దు కలిగి ఉన్నందున డోక్లాం ట్రైజంక్షన్, ఉత్తరాఖండ్, నేపాల్ సరిహద్దుల్లో పెద్దఎత్తున గ్రామాలే నిర్మిస్తోంది. ఇందులోనే వాస్తవాధీనరేఖను దాటుకుని వచ్చిన కొన్నిప్రాంతాల్లోను, మరికొన్ని ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు రేఖవెంబడి సమీపంలోను నిర్మిస్తూ పొరుగుదేశాలకు హెచ్చరికగా నిలుస్తోంది. ఈ పరిణామాలపై అటు నేపాల్, ఇటు భారత్‌లు ఖచ్చితంగా మేలుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. సరిహద్దుగ్రామాల్లో చైనా భాషను ఎక్కువ అమలుచేస్తోంది. అలాగే సరిహద్దులో వాతావరణాన్ని పసిగట్టేందుకు హిందీ తెలిసినవారిని ఎక్కువగా నియామకాలు చేసుకుంటున్నది. ఇలాంటి క్రమంలో తాజాగా చైనాలోని పాతబడిపోయిన లాప్‌నూర్ అణుపరీక్షా కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి ఆచరణలోకి తెస్తున్నదంటే భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలను మనం చవిచూస్తామన్నది అంతుబట్టకుండా ఉంది. బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆధునిక క్షిపణులను లెక్కకుమించి సమకూర్చుకుంటున్న డ్రాగన్ పాలకులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి దూకుడు చర్యలకు అంతర్జాతీయ వేదికలపై అంతర్జాతీయ న్యాయసూత్రాలను అమలుచేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.



డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కాని, డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

క్రిస్టఫర్



వివేక శూన్యుడైన మిత్రుడు, వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.

షేక్స్పియర్

# ప్రజావాక్కు



### కాలుష్యంతో మానవాళికి ముప్పు

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, మరఫిరంగుల శబ్దాలు, వివిధ యంత్రసామాగ్రి ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### పోలీసువ్యవస్థలో మార్పులు తీసుకురావాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సినపోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలో ఉంటున్న ప్రజలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసు స్టేషన్‌లలో సరైన సదుపాయాలు కల్పించింది.కానీ పోలీసు అధికారులు మాత్రం విధి నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తూ మామూళ్లను తీసుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కె.శ్రావణ్,హైదరాబాద్

### మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలులో జాప్యం వహించడం మంచిదికాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుంది.

-కె.నాగమణి, కొండాపూర్,జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది.మళ్లీ ఇప్పుడు ప్రారంభమైంది. దీనికంటే భయంకరమైన ఆకలిదారిద్ర్యం పెరుగుతున్న జనాభా,తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజు రోజుకూ ఆహారపు కొతర పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో 60 శాతం మంది మహిళలే ఉన్నారు. ప్రతిసంవత్సరం దాదాపు 20మిలియన్ల మందిపిల్లలుతక్కువ బరువుతో పుడుతున్నారు ఇందులో కూడా 96.5 శాతం మమంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నారు.జనాభా2050నాటికి ప్రపంచ జనాభా 9.6బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తిచేసి కొంతలోకొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.ప్రదీప్, తిరువూరు

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి మొత్తాన్ని పది లక్షల రూపాయలకు పెంచింది. అయితే రాష్ట్రంలో ఉన్నకొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగనిర్ధారణ చేసే సిటీ, ఎంఆర్ఐ, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవు. కావునా తెలంగాణలోని అన్ని సర్కారు ఆస్పత్రుల్లో వైద్యానికి అన్ని సౌకర్యాలను కల్పించాలి.

-ఎం.రాజశేఖర్ , నల్గొండ జిల్లా

### సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధికసంఖ్యలో సైబర్‌నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదుసంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలోవెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్‌నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంత మందినకిలీ వార్తలను వ్యాప్తిచేస్తున్నారు. దీనివల్ల చాలా మంది నిష్టపోతున్నారు.ఇటువంటి నేరాలనుకట్టడి చేయలేకపోతే ప్రజలు ఆర్థికంగా చాలానష్టపోయే ప్రమాదంఉంది.

-జి. ప్రియాంక, ములుగు జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరలో నెయ్యివంటిదే!

**చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయపార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభలోపలా,బయటా రాజ్యాంగసంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవ సరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికారపక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలుకోసం అధికారంపక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షంకూడా అంతే అవసరమని చెప్పక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనలనను సరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ,ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మనదేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈ దేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకోబడి ఎన్నికల యజ్ఞంలో పాలుపంచుకుని తమను పాలించే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే.ఈక్రమంలో సదరు చట్టసభల్లోమెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయపార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్నిప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషి చేయాల్సిందే.ప్రజాస్వామ్యస్ఫూర్తి తోడుగా చట్టసభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్టసభ లోపలా, బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్టసభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసంపాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభాలనుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధానపరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాలు నిష్పక్షపాత అమలు కోసం అధికారం పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడా అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు.డెబ్బైఐదు సంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూపిఎ, నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో,విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను, విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలుపరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో ఉన్నా అధికార పక్షం,విపక్షమనే భేషజాలకు వెళ్లకుండా రాజనీతికోవిదుడూ, అత్యంత సమర్థుడైన నేత అటల్‌బిహారీ వాజ్‌పేయి గారి లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ ఉన్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తిపొడుపులతో, దిమ్మతిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయ సభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలుసందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల,మత, విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతునొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలుపుతోంది. దానికితోడు ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వ పెద్దలు మీ యోగక్షేమాలను కాపాడటానికి సాక్షాత్తూ ఆ దేవుడేనన్ను ప్రత్యేకంగా తయారు చేసి పంపినాడంటూ తనకు తానే చేసుకుంటున్న బహిరంగ వ్యాఖ్యలు వ్యక్తి పూజకు పరాకాష్ఠగా అభివర్ణించకతప్పదు. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శతృవుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్రపూరిత ఆరోపణలతో ఆమెను పార్లమెంట్ నుండి బహిష్కరించడం,మహిళా రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు, మణిపూర్ మారణహోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్‌పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం,అందులో పాలుపంచుకున్న విద్రోహశక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీ చేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపైప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మౌన మునులుగానే కొనసాగించడం, ఎదురుదాడులకు దిగడంతోపాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి,భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశపరువు ప్రతిష్టలకు భంగంకలిగే ప్రమాదమున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం, తదనంతరం ఏ చర్చాలేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేకచట్టాలను జారీ చేస్తుండం ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్బైఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో నిన్నటికినిన్న 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో ఉన్నా,విపక్షంలో ఉన్నా ఈ దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లు రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమేకేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్యలను కొనసాగించాల్సిందే. నిజానికి పార్లమెంట్ అర్థవంతమైన చర్చలే విశాలమైనప్రజల సంక్షేమం, అభ్యున్నతికవసరమైన పాలనా విధానాల రూపకల్పనకు మూలంగా మారుతాయని చెప్పకతప్పదు. అయితే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృథాచేయరాదు. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం నేటివరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్ చేయకుండా,చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్ని పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గత పదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలు వ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా ఆర్థికాభివృద్ధికి ఆరోప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో గతపదేళ్లలో భారీ మొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేము సిద్ధమే.మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం,ఆ సవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన జుడీషియల్ ఎంక్వయిరీ కమిషన్ విద్యుచ్ఛక్తి శాఖలో జరిగిందన్న అవినీతి ఆరోపణల నిజానిజాల నిగ్గుతేలి ఒకవేళ అవినీతి ఆరోపణలు నిజమని తేలితే వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రాష్ట్ర ప్రజలజీవితాల్లో వెలుగులు నింపడానికవసరమైన మూలధనంగా మారుతుందని చెప్పకతప్పదు.అలాకాదు ఆరోపణలన్నీ ప్రభుత్వ దురుద్దేశపూర్వకంగా చేసినవేనని తేలితే ప్రతిపక్ష పార్టీల ప్రతిష్ట పెరిగి ప్రభుత్వం ఆత్మరక్షణలోకి నెట్టి వేయబడుతుందని చెప్పకతప్పదు. ఫలితమేదైనా నేడు మనదేశ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్ష పార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాల శాసనసభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం పాడాలి!


బి.మధుపాళి

రాజకీయవారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతంపాడేలా ప్రజలంతా ఉద్యమించాలి.ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే నాయకులకు పుణ్యకాలంకాస్త గడిచిపోతుంది.ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పికొట్టాలి. అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే వారి వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి. నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు.మన నోట్లో మట్టి కొట్టడంతప్ప అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టిపోయింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతావని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ మన భారతమాత, ప్రజలు బయటపడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఓ దౌర్భాగ్యస్థితిగా, ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా, మరింతగా వెనుకబాటుతనానికి గురై మున్ముందు భారీ మూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం అయిన మనమందరం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి.లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంలా తయారవుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఏదిఏమైనా సుదీర్ఘకాలంగా భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థంగా మారిపోవడం తథ్యం. ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే తాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా మనకు తగలకుండా ప్రతిఘటించాలి. అందుకు మనమంతా చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమి తరిమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అందరి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది. అప్పుడే ముందుతరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చినవారమవుతాము. కాబట్టి ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభతరుణం ఇదే. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి. రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి. ●

# ఆకలి,ఆర్తనాదాలతో వణుకుతున్న గాజా

డిజె మోహనరావు

గాజా ఆస్పత్రులలో రోగులు నొప్పితో కేకలు పెడుతూ మాకు తాగడానికి కనీసం మంచి నీరు అయినా ఇవ్వండి అని రోధిస్తున్నారంటే అక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ వైద్య సిబ్బందికీ ఆహారం,నీరు, వాహనాలకు ఇంధనం లేదు. గాజాకు ఉత్తరాన ఒక్క ఆస్పత్రి కూడా రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని కారణంగా గాయపడిన వారు, శస్త్రచికిత్స అవసరం అయ్యేవారు, చావుకు దగ్గరలో ఉన్నారని, గాజాలోని 36 ఆస్పత్రులలో కేవలం తొమ్మిది మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ బృందం డిసెంబర్ 20న వెల్లడించింది.అవి కూడా దక్షిణాన ఉన్నాయి. ఉత్తర గాజాకు ఇప్పుడు అత్యవసరమైన మందులు, ఇంట్రావీనస్ ద్రవాలు, శస్త్రచికిత్సకు, గాయపడినవారికి చికిత్స చేయడానికి, ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాలు అధికంగా కావాలని తెలిపింది. ఆస్పత్రులలో శరీరంలోని చాలా అవయవాలను కోల్పోయిన వారి పరిస్థితి చూసి వైద్యులు యేమీ చేయలేక నిస్సహాయస్థితిలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.ఇదిఇప్పుడు ఆస్పత్రి కంటే ధర్మశాల (అవసానదశలోనున్న రోగులను ఉంచే నిలయం)లా కనిపిస్తుంది. ప్రస్తుతం ఇవి ప్రజలు చనిపోవడానికి వేచిఉన్న ప్రదేశం. మేము వారిని సురక్షితమైన ప్రదేశానికి తరలించగలిగితే తప్పవారు సంరక్షణ పొందలేరు అని డబ్ల్యుహెచ్ఓ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి,ఇప్పుడు అక్కడ పనిచేస్తున్న యుఎన్ మానవతా కోఆర్డినేటర్ డాక్టర్ రిచర్డ్ పీపర్‌కార్న్ జెరూసలేంనుండి మాట్లాడుతూ ఇక్కడ శస్త్రవైద్యులు, ఇతర నిపుణులతోసహా ఇంధనం, విద్యుత్,వైద్యసామాగ్రి, ఆరోగ్య కార్యకర్తల కొరత కారణంగా ఇప్పుడు ఆపరేటింగ్ థియేటర్లు ఉత్తరాన మూసివేయబడ్డాయని అన్నారు. అల్‌అహ్లీ అరబ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్లు, నర్సులు కలిపి దాదాపు 10 మంది సిబ్బంది హాస్పిటల్ గ్రౌండ్‌లోని చర్చిలో ఆశ్రయం పొందుతున్న దాదాపు 80మంది రోగులకు ప్రథమ చికిత్స అందిన్నారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడినవారు, రెండు వారాలుగా శస్త్రచికిత్స కోసం వేచి ఉన్నవారు, ఆపరేషన్ చేయబడ్డవారు ఉన్నారు. వారికి ఆపరేషన్ తర్వాత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రోగులందరూ కదలలేరు. బతికే అవకాశం కోసం వారికి ఇప్పుడు అర్జెంటుగా యాంటీబయాటిక్స్, ఇతర ఔషధాలు అవసరం ఉంది. నేటికీ గాజాలో 19,667 మంది పాలస్తీనియన్లు



మరణించారని వీరిలో 70శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నట్లు 52,586 మందికిపైగా గాయపడ్డారని ఇంకాచాలా మంది తప్పిపోయారని లేదా శిథిలాల కింద ఖననం చేయబడి ఉండవచ్చని గాజా ఆరోగ్య అధికారులు తెలిపినట్లు యుఎన్ఓసిహెచ్ఎ (మానవతా వ్యవహారాల సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి కార్యాలయం) తెలిపింది. తీవ్రమైన పోరాటం, విద్యుత్ కొరత,పరిమిత ఇంధనం, అంతరాయం కలిగించిన టెలికమ్యూనికేషన్‌లు గాజాలోని ప్రజలకు ప్రాణాలను రక్షించేసహాయాన్ని అందించడానికి యుఎన్ సంఘటిత ప్రయత్నాలను తీవ్రంగా నిరోధించాయి. పెద్దఎత్తున మానవతా కార్యకలాపాలకు అనుమతించే పరిస్థితులు తక్షణమే పునఃస్థాపించబడాలి అని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెర్రెస్ తెలిపారు.యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాంతో సహా మనవతావాదులు ప్రచురించిన కొత్తఆహార భద్రతా నివేదిక ప్రకారం గాజాలోని నాలుగు కుటుంబాలలో ఒకటి కంటే ఎక్కువమంది ఆకలిని విపత్తును అనుభవిస్తున్నారని తెలిపింది. సమీకృత ఆహార భద్రత దశవర్గీకరణ (ఐపిసి) నివేదిక నుండి వచ్చిన డేటా ప్రకారం విధ్వంసానికి గురైన ఎన్‌క్లేవ్‌లో తగినంత ఆహారం, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యం, పారిశుధ్య సేవలను పునరుద్ధరించకపోతే కరవు వచ్చే ప్రమాదం ఉందని యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం నిర్ధారించింది. అంతర్జాతీయంగా గుర్తించబడిన శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం ఆకలిసంక్షోభాల తీవ్రత పరిమాణాన్ని నిర్ణయించడానికి ఐపిసి ప్లాట్‌ఫారమ్ డేటాను విశ్లేషిస్తుంది.గాజా మొత్తం జనాభాలో దాదాపు 2.2మిలియన్ల ప్రజలు సంక్షోభంతో లేదా తీవ్రమైన ఆహార అభద్రతతో జీవిస్తున్నారని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి.గాజాలో కేవలం పావు వంతు (26శాతం)మంది (576,600మంది) తమసామాగ్రి, జీవించే సామర్థ్యాలను కోల్పోయారని, ఇప్పుడు విపత్తు ఆకలి (ఐపిసిఫేజ్5) ఆకలిని ఎదుర్కొంటున్నారని ఇది హైలైట్ చేస్తుంది.వారు కోరుతున్న సురక్షితమైన, స్థిరమైన అందుబాటు లేకుండా ఉంటే పరిస్థితి నిరాశాజనకంగా మారుతుందని, గాజాలో ఎవరూ ఆకలి నుండి సురక్షితంగా ఉండలేరు అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిండి మెక్‌కెయిన్ అన్నారు.ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు ఈ భయంకరమైన గణాంకాల వెనుకపిల్లలు, మహిళలు, పురుషులు ఉన్నారు అని డబ్ల్యుఎఫ్‌పి చీఫ్ ఎకనామిస్ట్ ఆరిఫ్‌హుస్సేన్ అన్నారు.ఈ సంక్షోభం సంక్లిష్టత, పరిమాణం, వేగంతో కూడుకున్నది.ఎడ్యుకేషన్ కెనాట్ వెయిట్ అనేది శరణార్థులు, అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన, సంక్షోభ ప్రభావిత పిల్లలకు 'సంపూర్ణ అభ్యాస ఫలితాల'కు మద్దతు ఇచ్చేగ్లోబల్ బిలియన్ డాలర్ ఫండ్. ఎడ్యుకేషన్ అబౌ ఆల్ ఫౌండేషన్ బలహీనమైన, అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, సంఘర్షణలలో సమ్మిళిత, సమానమైన నాణ్యమైన విద్యను అందించడానికి పనిచేస్తుంది. ●

# రెజ్లింగ్ సమాఖ్య కొత్తకమిటీ రద్దు



## ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక ప్యానెల్

### కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు కొత్తగా ఎన్నికయిన కార్యవర్గాన్ని కేంద్రం రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా రెజ్లింగ్ సమాఖ్య ప్యానెల్ అన్ని కార్యకలాపాలను తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా ఎన్నికయిన కార్యవర్గం అంతకుముందున్న కమిటీ నియంత్రణలోనే కొనసాగుతుందన్న అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ విధానం క్రీడా స్ఫూర్తికి వ్యతిరేకమని భావించిన క్రీడాశాఖ కొత్తకార్యవర్గం రద్దు చేస్తున్నట్లుప్రకటించింది. పాతకార్యవర్గం అదుపులోనే కొత్తకమిటీ కొనసాగడం, అందులోనైై ఎక్కడయితే తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెప్పారో అక్కడే ఈ కొత్త కమిటీ కూడా పనిచేయాల్సి రావడంవల్ల విధిగా ఈ కార్యవర్గం రద్దుచేసి కొతనత ప్యానెల్‌ను ఏర్పాటుచేయడం మంచి విధానమనం కేంద్ర క్రీడాశాఖ భావించింది. దీనిపై కొత్త ఛైర్మన్ సంజయ్‌సింగ్ మాట్లాడుతూ తమకు ఇంతవరకూ లిఖితపూర్వక లేఖలు రాలేదన్నారు. ప్రస్తుతం తాను విమానంలో ఉన్నానని, నాకేమీ అందలేదని, లేఖ అందితేనే తాను మాట్లాడగలనని స్పష్టంచేసారు. ఆరుపర్యాయాలు ఎంపిగా కొనసాగుతున్న బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక అభియోగాలు వెల్లువెత్తడంతో ఆయన పదవినుంచి తప్పుకోవాల్సి వచ్చింది. రెజ్లర్లు సుదీర్ఘకాలం నిర్వహించిన ఆందోళనకు తోడు క్రీడాకారులు తమకు ప్రభుత్వనుంచి వచ్చిన పద్మశ్రీ పురస్కారాలను తిరిగి ఇచ్చివేయడం వంటి నిర్ణయాలతో ప్రభుత్వం తీవ్రంగాపరిగణించింది. ముందు కొత్త కార్యవర్గం సస్పెండ్‌చేసి ప్యానెల్‌ను ఏర్పాటుచేసి జూనియర్ రెజ్లింగ్ సెలక్షన్లను కొనసాగించాలని నిర్ణయించింది.

తాజాగా భారతప్రభుత్వం ఒక తాత్కాలిక ప్యానెల్‌ను ఏర్పాటుచేసి సమాఖ్యను కొనసాగించాలని, కొత్త మేనేజ్‌మెంట్‌ను సస్పెండ్‌చేస్తున్నట్లు భారత ఒలింపిక్ సంఘాన్ని కోరింది. ఒలింపిక్ సంఘం చీఫ్‌కు క్రీడాశాఖ లేఖలు రాసింది. క్రీడాకారుల ఎంపికకోసం ఈ తాత్కాలిక ప్యానెల్‌ను నియమించాలనిసూచించింది. కేంద్ర క్రీడాశాఖ అండర్ కార్యదర్శి తరుణ్ పరీఖ్ సంతకంతో కూడిన ఈ లేఖలో ఇలాంట 'పరిణామాలు రెజ్లింగ్ సమాఖ్య సుపరిపాలన, సమైక్యతకు భంగం తెస్తాయని పేర్కొన్నారు. వెంటనే తక్షణ కార్యాచరణ అవసరమని ఇందుకోసమే దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాసంఘాల్లో క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంచాలనిసూచించారు. రెజ్లర్ సాక్షి మాలిక్ రానున్న జూనియర్ నేషనల్ పోటీలకు అథ్లెట్లఎంపికపట్ల ఆందోళన వ్యక్తం చేసారు.

కొత్త కార్యవర్గం ఎలాంటి కార్యకలాపాలు ప్రారంభించకూడదని ఆదేశాలు జారీచేసారు. జూనియర్ నేషనల్ పోటీలను హడావిడిగా ప్రకటించడంపైనా కేంద్రం సీరియస్‌గా ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ కొత్తకమిటీ ఎలాంటి విధులు చేపట్టకూడదని ఆదేశాలు జారీచేసింది.

కొత్త కమిటీ ఎన్నికకావడం సంజయ్‌సింగ్ ఛీఫ్‌గా రావడంపై రెజ్లర్లుతీవ్రంగా స్పందించారు. ఉన్నత స్థాయి రెజ్లర్లు బజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేష్ పొగట్, వంటి వారంతా తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. బ్రిజ్‌భూషణ్ మిత్రులు, సన్నిహితులు, అనుయాయులు కానీ ఎవ్వరూ ఎన్నికల్లో పోటీచేయకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ బ్రిజ్‌భూషణ్‌కు అత్యంత సన్నిహితుడయిన సంజయ్‌సింగ్ పేరును ప్రకటించడంపై తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది.



## నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 13 మందిమృతి

**జకార్తా, డిసెంబరు 24:** ఇండోనేసియాలోని చైనాకు చెందిన నికెల్ తయారీ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 13 మంది కార్మికులు మృతిచెందారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. సులవేసి ద్వీపంలోని మొరోవాలి ఇండస్ట్రియల్‌పార్కులో ఈ ఘటన జరిగింది. నికెల్ తయారీ యూనిట్‌లో పనిజరుగుతుండగా ఒక్కసారిగా భారీపేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో కనీపం 13 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 38 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలుప్రారంభించింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించింది. మృతుల్లో ఎనిమిది మంది ఇండోనేసియాకు చెందినవారుకాగా ఐదుగురు చైనాకు చెందిన కార్మికులుగా గుర్తించారు. భారీ పేలుళ్లకారణంగా పెద్ద ఎత్తున దట్టమైన పొగలు అలుముకున్నాయి. కొలిమికి మరమ్మతులు నిర్వహించే సమయంలో ఈపేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. అక్కడే ఆక్సిజన్ సిలిండర్స్ కూడా ఉండటంతో మరికొన్ని పేలుళ్లు సంభవించాయమని పార్క్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ నికెల్ తయారీ యూనిట్ ఇండోనేసియా టింగ్‌షాన్ స్టెయిన్‌లెస్ స్టీల్ యాజమాన్యంలో కొనసాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద నికెల్ ఎగుమతిదారు ఇండోనేసియా అన్న సంగతి తెలిసిందే.



## వేదికపైనే గుండెపోటుతో కుప్పకూలిన ఐఐటి ప్రొఫెసర్

**కాన్పూర్, డిసెంబరు 24:** ఐఐటి కాన్పూర్‌లో ఒక విషాదకర సంఘటన జరిగింది. ఒక సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఒక ప్రొఫెసర్ గుండెపోటుకు గురయి అక్కడికక్కడే మృతి చెందారు. రెండురోజులక్రితం జరిగిన ఈ సంఘటనపై అధికారులు స్పందించారు. సమీర్ ఖండేకర్ (53) ఐఐటి కాన్పూర్‌లోసీనియర్‌ప్రొఫెసర్. ఆయన విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్‌గా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా బాధ్యతలునిర్వహిస్తున్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల సమావేశంలో సమీర్ పాల్గొన్నారు. ఆయన వేదికపై ప్రసంగిస్తుండగా ఒక్కసారిగా ఛాతిలోనొప్పి మొదలయింది ఒళ్లంతా చెమటలు పట్టి అస్వస్థతకు గురయ్యారు. ఏంజరుగుతుందో అర్థమయ్యేలోపు నిలుచున్న చోటే కుప్పకూలిపోయారు. దీనితో అక్కడున్నవారంతా షాక్ అయ్యారు. సమీర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయన మృతిపట్ల సహ ప్రొఫెసర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ప్రస్తుతం మృతదేహాన్ని ఐఐటి కాన్పూర్‌లోని ఆరోగ్యకేంద్రంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే సభ్యత్వాన్ని కోల్పోయిన మహారాష్ట్ర కాంగ్రెస్ మాజీ మంత్రి సునీల్ కేదార్

**నాగ్‌పూర్, డిసెంబరు 24:** మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు (ఎన్‌డిసిసిబి)లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో దోషిగా నిర్ధారణ కావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి సునీల్ కేదార్ మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి అనర్హతకు గురయ్యారు. రాష్ట్ర లెజిస్లేటివ్ సెక్రటేరియట్ ఈ మేరకు గెజిట్ ఉత్తర్వు జారీ చేసింది. రాజ్యాంగంలోని 19(1) అధికరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 కింద. ఎమ్మెల్యేను దోషిగా నిర్ధారించిన డిసెంబరు 22 నుంచి ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు అమలులోకి వచ్చినట్లు తెలిపింది.

## జెఎన్-1 కొవిడ్‌కు వ్యాక్సిన్ అదనపు డోస్ అవసరంలేదు



### ఇన్‌సాకాగ్ చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** దేశంలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త ఉపరకం జెఎన్-1 కోసం అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదని సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్‌సాకాగ్) చీఫ్ డాక్టర్ ఎన్‌కె అరోరా తెలిపారు. అయితే, ఈ ఉపరకం వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో వెలుగుచూసిన ఉపరకానికి, దీనికి వ్యాధి లక్షణాల్లో పెద్దగా వ్యత్యాసం లేదన్నారు.

'60 యేళ్లు, ఆపై వయసు వారితోపాటు కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకుంటున్న వారు, ఒకటి కంటే ఎక్కువ వ్యాధులతో బాధపడుతున్న వారు ఆ ఉపరకంతో అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటివరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే.. ఇకపై తీసుకోవడం మేలు. దీనికి అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదు. ప్రతివారం దేశంలో కొత్త ఉపరకం వస్తుందనే వార్తలు వింటూనే ఉన్నాం. ఇప్పటి వరకు సుమారు 400కుపైగా ఉపరకాలను గుర్తించాం. ఇవి మార్పు చెందుతూనే ఉన్నాయి. ఒమిక్రాన్ రకం వల్ల కలిగే జ్వరం, జలుబు, దగ్గు, గొంతు మంటతోపాటు వాంతులు, తీవ్రమైన ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. వీటి నుంచి రెండు లేదా ఐదు రోజుల్లో కోలుకోవచ్చు. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్‌కు సంబంధించి 22 కేసులు వెలుగు చూడటంతో పలు రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలను పెంచారు. కానీ, వీటిలో ఎక్కువగా ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం రాలేదు. కాబట్టి, ఈ ఉపరకం గురించి ప్రజలు ఆందోళన చెందకుండా.. అప్రమత్తంగా ఉండే దీని వ్యాప్తిని తేలిగ్గా అడ్డుకోవచ్చు' అని అరోరా తెలిపారు.

జెన్-1 ఉపరకంపై సీనియర్ పల్మనాలజిస్ట్, ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ రణదీప్ గులేరియా సైతం ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఈ ఉపరకం వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ.. మనిషి శరీరంపై పెనుప్రభావాన్ని చూపడం లేదు. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం, దగ్గు వచ్చినప్పుడు చేతులను అడ్డుగా పెట్టుకోవడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలి. జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లొద్దు' అని గురేలియా సూచించారు. దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 752 కేసులు నమోదు కాగా.. నలుగురు మృతి చెందారని శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈస్థాయిలో కేసులు పెరగడం.. మే 21 తర్వాత ఇదే తొలిసారి.

## ఉగ్ర కాల్పుల్లో విశ్రాంత పోలీస్ అధికారి మృతి



**శ్రీనగర్, డిసెంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి కాల్పులకు తెగబడ్డారు. ఒకమసీదులో ప్రార్థన చేసుకుంటున్న విశ్రాంత పోలీస్ అధికారిని దారుణంగా హత్యచేసారు. ఈ ఘటన బారాముల్లా జిల్లాలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మహనమద్‌షఫీ మీర్ విశ్రాంతసీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆయన నేటి ఉదయం స్థానిక మసీదులో ప్రార్థనచేస్తుండగా అక్కడికి చేరుకున్న కొందరు ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈప్రమాదంలో మహ్మద్ అక్కడికక్కడే మృతిచెందాడు. దీనితో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆప్రాంతాన్ని అధీనంలోకి తీసుకున్నాయి.

పోలీసులు కేసునమోదుచేసి ఈఘటనపై దర్యాప్తుచేపట్టారు. గతనెల శ్రీనగర్‌లో ఒకపోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇదిలా ఉండగా పూంచ్ జిల్లాలోజవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కాప్రణాళికతో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన సంగతి తెలిసిందే.

ఈ దాడికి పాల్పడిన ముష్కరులకోసం భద్రతా దళాలు ముమ్మరవేట సాగిస్తున్నాయి.మరోవైపు పూంచ్‌సెక్టార్‌లో దాదాపు 25నుంచి 30 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనావేస్తోంది. రెండురోజులక్రితమే నలుగురు ఉగ్రవాదులు భారీ ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దును దాటేందుకు యత్నించారు. వీరిని గుర్తించిన భద్రతా సిబ్బంది అప్రమత్తం అయి కౌంటర్ ఆపరేషన్‌చేపట్టడంతో ఒక ఉగ్రవాది మరణించాడు.

## ప్రాణాలకు తెగించి బిడ్డలను రక్షించుకున్న మాతృమూర్తి

**పాట్నా, డిసెంబరు 24:** తన ఇద్దరు బిడ్డలను రక్షించుకునేందుకు ఓ తల్లి తన ప్రాణాలనుసైతం పణంగాపెట్టి కాపాడుకుంది. రైల్వేప్లాట్‌ఫాంనుంచి రైలు పట్టాలపై పడిపోయిన ఇద్దరుపిల్లలతోకలిసి ఒక తల్లిపడిపోయింది. అప్పుడే రైలు కదలడంతో ఇద్దరు పిల్లలను పట్టాలమధ్యలోపెట్టి వారిపై పడుకుంది. వెంట్రుక వాసిలో ప్రాణాలనుంచి పిల్లలను రక్షించింది. ఈ ఘటన బీహార్‌లోని బార్హ్ స్టేషన్‌లో జరిగింది. ఈ తల్లిచేసిన సాహసాన్ని విడియోతీసిన నెటిజన్లు నెట్‌లో అప్‌లోడ్ చేయడంతో వైరల్ అవుతోంది.

బార్హ్ రలైవ్వేస్టేషన్‌లో విక్రమశిలా ఎక్స్‌ప్రెస్‌కోసం వేచి ఉంది. తీరా రైలు వచ్చినతర్వాత రైలు ఎక్కేందుకు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నప్రయాణీకులు ఎగబడ్డారు. దీనితో ఆమహిళ తన ఇద్దరుపిల్లలతో సహా ఆ గుంపులో ఇరుక్కునిపోయి అక్కడినుంచి జారీ పట్టాలపై పడిపోయింది. అప్పుడే రైలు కూడా కదలడం ప్రారంభించడంతో ఆందోళనతో తన బిడ్డలను పట్టాలమధ్యలోకి నెట్టివేసి తానుకూడా వారిద్దరపైనా పడుకుండిపోయింది. రైలు వారిపై నుంచి పూర్తిగా వెళ్లిపోయేంతవరకూ అలాగే ఉండిపోయింది. రైలు వెళ్లిపోయాకా తోటిప్రయాణీకులు ఆమహిళ ఆమె ఇద్దరు పిల్లలను సురక్షితంగా ప్లాట్ ఫామ్‌పైకి తీసుకువచ్చారు. ఈ దృశ్యాలు ఇపుడు నెట్‌లో వైరల్ అవుతున్నాయి.



## మానవ అక్రమ రవాణా అనుమానంతో ఫ్రాన్స్‌లో విమానం నిలిపివేత

### న్యాయమూర్తి ముందుకు ప్రయాణికులు!

**పారిస్, డిసెంబరు 24:** మానవ అక్రమ రవాణా జరుగుతుందనే అనుమానంతో పారిస్ అధికారులు అదుపులోకి తీసుకున్న 303 మంది ప్రయాణికులను ఆదివారం స్థానిక న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చనున్నారు. ఈ మేరకు విమానాశ్రయంలోనే న్యాయవిచారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సోమవారం వరకు ప్రయాణికులను న్యాయమూర్తి విచారించనున్నారు. ఫ్రాన్స్ చట్టాల ప్రకారం.. విదేశీయులను ఫ్రెంచ్ సరిహద్దు పోలీసులు నాలుగు నుంచి ఎనిమిది రోజుల వరకు తమ ఆధీనంలో ఉంచుకోవచ్చు. తప్పనసరి పరిస్థితుల్లో గరిష్ఠంగా 26 రోజులకు మించి విదేశీయులను తమ అదుపులో ఉంచుకోకూడదు. ఈ నేపథ్యంలో వారిని గమ్యస్థానాలకు పంపాలా? తిరిగి వెనక్కి పంపేయాలా అనేది న్యాయమూర్తి నిర్ణయిస్తారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. 'గతంలో ఫ్రాన్స్‌లో ఇలా జరిగిందో లేదే నాకు తెలియదు. కానీ, ఇది త్వరగా పరిష్కరించాలల్సిన సమస్య. ఎందుకంటే తగిన ధ్రువపత్రాలు లేకుండా విదేశీయులను ఎక్కువ రోజులు అదుపులో ఉంచేందుకు ఫ్రాన్స్ చట్టాలు అనుమతించవు. ఇక వారి భవితవ్యం న్యాయమూర్తి తీర్పుపై ఆధారపడి ఉంటుంది' అని ఫ్రాంకోయిస్ ప్రొక్యూర్ అనే న్యాయవాది తెలిపారు. మరోవైపు వీరిలో కొద్ది మంది ప్రయాణికులు శరణార్థులుగా ఆశ్రయం పొందేందుకు దరఖాస్తు చేకున్నట్లు సమాచారం.

రొమేనియాకు చెందిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ విమానం గురువారం దుబాయి నుంచి నికరాగువాకు వెళుతూ ఇంధనం కోసం పారిస్‌కు 150 కిమీ దూరంలో ఉన్న వాట్రీ విమానాశ్రయంలో ఆగింది. మానవ అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం అందడంతో ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. విమానంలోని 303 మంది ప్రయాణికుల్లో భారతీయులే అత్యధికం. వారిలో 13 మంది మైనర్లు అని స్థానిక పత్రిక వెల్లడించింది.

అమెరికా లేదా కెనడాలోకి అక్రమంగా ప్రవేశించేందుకుగాను సెంట్రల్ అమెరికాకు చేరుకునే ప్రణాళికలో భాగంగా వీరంతా నికరాగువాకు వెళ్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో న్యాయ విచారణ తర్వాత ప్రయాణికుల భవితవ్యం తేలనున్నది.

## భద్రతా లోపం సంఘటనపై తొలిసారి స్పందించిన ఎంపి ప్రతాప్‌సింహా



**మైసూరు, డిసెంబరు 24:** పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులకు పాస్‌లు జారీచేసిన లోక్‌సభ సభ్యుడు మైసూరు ఎంపి ప్రతాప్‌సింహా ఈ ఘటనపై తొలిసారి స్పందించారు. తాను దేశభక్తుడినా లేక దేశద్రోహినా అనేది 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలే నిర్ణయిస్తారన్నాడు. ఆదివారం మైసూరులో మీడియాతో మాట్లాడిన ఎంపి తనపై వచ్చిన ఆరోపణలపై నిర్ణయాధికారి దేవుడికి, తన రచనలు చదివే పాఠకులకే వదిలివేస్తున్నట్లు తెలిపారు. ప్రతాప్‌సింహా దేశద్రోహా, దేశభక్తుడా అనేది మైసూరు కొండల్లో వెలిసిన చాముండేశ్వరి మాతకు, బ్రహ్మగిరిలో వెలిసిన కావేరి మాతకు, గత 20 ఏళ్లుగా కన్నడనాట నా రచనలు చదివే పాఠకులకు మైసూరు ప్రజలకు తెలుసు. జాతీయ వాదం విషయంలో నా వైఖరిపై 2024 లోక్‌సభ ఎన్నికల్లోనే ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. ఈ విషయంలో ఇంతకుమించి ఏమీ మాట్లాడాలనుకోవడంలేదని అన్నాడు. మరోవైపు ఈ కేసులో బిజెపి ఎంపి సింహా వాదనను పోలీసులు రికార్డుచేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం వెల్లడించారు. ఈనెల 13వ తేదీ ఇద్దరు ఆగంతకులు లోక్‌సభ గ్యాలరీనుంచి వెల్‌లోకిదూకి పొగబాంబులను విడుదల చేసారు. ఆ ఇద్దరికీ బిజెపి ఎంపి ప్రతాప్ సింహా పేరుతోజారీచేసిన పాస్‌లతోనే సభలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దీనితో ఆయన్ను కూడా విచారించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈ క్రమంలో దాడిజరిగిన రోజే ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి తన వాదనను వినిపించారు. దర్యాప్తు బృందానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ ఏడుగురు నిందితులను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. వీరిలో పార్లమెంటులోకి వచ్చిన మనోరంజన్, సాగర్‌శరన్‌లతో పాటు వెలుపల అలజడి సృష్టించిన అమోల్ ధన్‌రాజ్‌శిండే, నీలమ్‌దేవిలను పటియాలా హౌస్‌కోర్టు జనవరి 5వరకూ పోలీసుల కస్టడీకి ఇచినచంది. ప్రధాన సూత్రధారిగా అనుమానించిన లలిత్‌ఝా ధ్వంసంచేసిన ఆధారాలను కూడా పోలీసులు సేకరించారు.

## ఎర్ర సముద్రంలో మరిన్ని నౌకలపై డ్రోన్ దాడులు



**వాషింగ్టన్, డిసెంబరు 24:** లైబీరియా పతాకంతో భారత్‌కు వస్తున్న నౌకపై జరిగిన దాడికి కారణమైన డ్రోన్ ఇరాన్ భూభాగం నుంచి బయలుదేరిందని అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ తెలిపింది. ఇటీవల ఎర్ర సముద్రంలో ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ రెబల్స్.. వాణిజ్య నౌకలపై తరచూ దాడులు చేస్తున్న విషయం విదితమే. అయితే, శనివారం జరిగిన దాడి మాత్రం గుజరాత్ తీరానికి సమీపంలోని అరేబియా సముద్రంలో జరగడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల పరిధి ఎర్ర సముద్రాన్ని దాటినట్టయిందని పెంటగాన్ పేర్కొంది.

గుజరాత్‌లోని వెరావల్ తీరానికి 200 నాటికల్ మైళ్ల దూరంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక ఎంవి కెమ్ ఫ్లూటోపై శనివారం డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. వెంటనే భారత కోస్ట్‌గార్డుకు చెందిన గస్తీ నౌక ఐసిజిఎస్ విక్రమ్, పి-81 మారిటైమ్ పెట్రోలింగ్ విమానం ఘటనా స్థలానికి వెళ్లాయి. వాణిజ్య నౌకలో మంటలను ఆర్పివేశాయి. ఈ ప్రమాదం నుంచి నౌకలోని 21 మంది భారతీయులతోపాటు మొత్తం 22 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ నేరుగా నౌకలను లక్ష్యంగా చేసుకుంటోందని పెంటగాన్ బహిరంగంగా ఆరోపించడం ఇదే తొలిసారి. తాజాగా దాడికి గురైన నౌక లైబీరియన్ జెండాతో వస్తోందని తెలిపింది. ఇది డచ్ సంస్థకుచెందినదని పేర్కొంది. కానీ, ప్రస్తుతం అది జపాన్‌కు చెందిన ఓ కంపెనీ నిర్వహణలో ఉన్నట్లు వెల్లడించింది. అయితే, ఈ నౌకకు ఇజ్రాయెల్‌తో సంబంధం ఉందని.. రసాయనాలు, దానికి సంబంధించిన ఉత్పత్తులతో కూడిన ట్యాంకర్లను తీసుకెళ్తోందని మారిటైమ్ సెక్యూరిటీ సంస్థ ఆంబ్రే పేర్కొంది. మరోవైపు ఎంవి కెమ్ ఫ్లూటో.. ఇజ్రాయెల్ వ్యాపారవేత్త ఇడన్ ఓఫర్‌కు చెందినదని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. కానీ, ఇప్పటి వరకు నౌకపై దాడికి బాధ్యత వహిస్తూ ఎవరూ ఎలాంటి ప్రకటనలు చేయలేదు.

**మరో రెండు వాణిజ్య నౌకలపైనా దాడి..**

మరోవైపు ఎర్ర సముద్రంలో మరో రెండు వాణిజ్య నౌకలపై కూడా డ్రోన్ దాడి జరిగింది. అందులో గాబన్ జెండాతో వస్తోన్న నౌక ఒకటి ఉంది. ఎంవి సాయిబాబా పేరిట భారత్‌లోనూ ఈ నౌక రిజిస్టర్ అయింది. అయితే, ఇది భారత జెండాతో వస్తున్నట్లు మొదట అమెరికా సైన్యం పొరబడి ప్రకటన చేసింది. యెమెన్‌లోని హౌతీ రెబల్స్ నియంత్రణలోని భూభాగం నుంచి వచ్చిన డ్రోన్‌లే ఈ దాడికి కారణమని తెలిపింది.

అయితే ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని పేర్కొంది. మరోవైపు నార్వే జెండాతో ఉన్న ఎంవి బ్లామనెన్‌పై కూడా హౌతీలు దాడి చేసినట్లు అమెరికా తెలిపింది. అలాగే, అమెరికా యుద్ధ నౌక యుఎస్ఎస్ లబూన్‌పై కూడా కొన్ని డ్రోన్‌లు దాడికి యత్నించాయి. కానీ, వాటిని ఆ యుద్ధనౌక కూల్చివేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్‌కామ్ వెల్లడించింది. దీంతో అక్టోబరు 17 తర్వాత వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల సంఖ్య 15కు చేరినట్లు పేర్కొంది.

## దేశంలో కరోనా తాజా కేసులు-656

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 656 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,08,620కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,545మంది కోలుకోగా 3742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,333కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.



# గ్యాస్ సబ్సిడీ ఎవరికిస్తారు! ఎంత?

**భారీ కసరత్తు జరుపుతున్న అధికారులు**

**అనేక ప్రతిపాదనల పరిశీలన..**

**గ్యాస్ ఏజెన్సీలకు జనం తాకిడి**

**ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదన్న గ్యాస్ ఏజెన్సీలు**

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామని సర్కారు ఇచ్చిన హామీ అమలుకు పౌర సరఫరాల విభా గం అధికారులు భారీ కసరత్తులు చేయసాగారు. రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి కూ డా ఒకటి అనేది తెలిసిందే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసిన సర్కారు గ్యాస్ సిలిండర్లపై సబ్సిడి విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రా లేదు. ఈ విషయమై సర్కారు వద్ద అనేక ప్రతిపాదనలు వుండగా మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిత్యం గ్యాస్ ఏజెన్సీల వద్దకు వస్తూ సిలిండర్లపై సబ్సిడి ఎప్పటి నుంచి అమలు చేస్తారని ఆరా తీయసాగారు. ఇలా వచ్చిన వారిని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించి పంపడంతో పాటు దీనిపై తమకు సర్కారు నుంచి ని ర్దిష్టమైన ఆదేశాలు రాలేదని, ఇవి వచ్చాక తామే అన్ని వివరాలు చెబుతామని, అప్పటి వరకు దళారుల మాటలు నమ్మవద్దని కోరుతున్నారు

రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఎలా అమలు చేయాలనే దానిపై ఓవైపు సర్కారు మల్లగుల్లాలు పడుతుండగా ఇదే అంశమై గ్యాస్ ఏజెన్సీల వ ద్ద ప్రజల తాకిడి పెరుగుతోంది. రాష్ట్రంలో కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు వుండగా వీటిలో రేషన్ కార్డులు కలిగిన వారు 89.98 లక్షల మంది వున్నారు. గ్యాస్ సిలిం డర్ ధర ప్రస్తుతం హైదరాబాద్‌లో 955 రూపాయలుండగా జిల్లాలలో దూరాన్నిబట్టి 975 రూపాయల వరకు వుంది. వీటిపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీ 47 రూపాయ ల 38 పైసలు. ఇదే సమయంలో సబ్సిడిని రాష్ట్రంలో నాలుగు లక్షల 20 మంది స్వచ్ఛందంగా వదులుకున్నారు. దీంతో పాటు ప్రధాని మోది ప్రారంభించిన ఉజ్వల పథకం కింద రాష్ట్రంలో 11.58 గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. ఈ పథకం కింద ప్రతీ సిలిండర్‌పై 340 రూపాయల సబ్సిడీ అందుతోంది. రాష్ట్రంలో ప్రతీనెల సిలిండర్ తీసుకుంటున్న వారు 44 శాతం మంది వుండగా మిగతా వారు రెండు నెలల నుంచి మూడు లేదా నాలుగు నెలలకు కొత్త సిలిండర్ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో గ్యా స్ సిలిండర్ల వివరాలు ఇవి. గ్యాస్ సిలిండర్లపై 500 రూపాయల సబ్సిడి ఇస్తామన్న సర్కారు నిర్ణయం అనేక అంశాలతో ముడిపడి వుండడం గమనార్హం. ఏడాదికి ఆ రు సిలిండర్లకు సబ్సిడి ఇస్తారా...? లేదా 12 సిలిండర్లకు ఇస్తారా...? అనేదానిపై స్పష్టత లేదు. ఈ విషయంలో సర్కారు నుంచి స్పష్టత వస్తే ఖజానాపై పడే భారం ఎ ంత అనేది తేలుతుంది. ఇప్పటి వరకు వున్న అంచనా ప్రకారం గ్యాస్ సిలిండర్లపై సర్కారు 500 రూపాయల సబ్సిడి ఇస్తే ఖజానాపై రమారమి రెండు వేల కోట్ల రూ పాయల నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల వరకు భారం పడే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఏమీ వుండదు. ఇదే సమయంలో సర్కారు ఇచ్చే సబ్సిడి ఇప్పుడున్నట్లుగా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. అంటే సిలిండర్‌పై కేంద్రం ఇస్తున్న 47 రూ పాయల 38 పైసల సబ్సిడి ఎలాగైతే ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుందో...అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి కూడా నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో పడుతుంది. ఇక గ్యాస్ సిలిండర్లను ఖాతాదారులు ఇప్పుడు మొత్తం డమ్బులు చెల్లించి తీసుకుంటున్నట్లుగానే కొనాల్సి వుంటుంది. మొత్తం డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొన్న తరువాత గ్యాస్ ఎజెన్సీ నుంచి సమాచారం అందిన తరువాత నాలుగైదు రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో సబ్సిడి డబ్బులు ఖాతాదారుల బ్యాంకు ఖాతాలలో జమా అవుతుంది. ఇప్పుడు రాష్ట్రం ఇచ్చే సబ్సిడి కూడా ఇదే విధంగా జమా అయ్యే వీలుంది. అయితే దీనిపై విధి విధానాలు ఇంకా ఖరారు కాలే దు. సిలిండర్‌పై రాష్ట్ర సర్కారు సబ్సిడి ఇస్తే ఖాతాదారులకు అందే సిలిండర్ ధర 455 రూపాయల నుంచి 475 రూపాయల వరకు తగ్గనుంది. అయితే సిలిండర్ ధర లను కేంద్రం పెంచితే మాత్రం దానికి అనుగుణంగా అధిక ధరలు చెల్లించాల్సి వుంటుంది. ధరలు తగ్గితే దానికి తగినట్లుగా తక్కువ ధరలకు సిలిండర్ల సరఫరా అవుతు ంది.

**దళారుల మాటలు**

**నమ్మవద్దంటున్న నిర్వాహకులు**

ఇదిలావుండగా గ్యాస్ సిలిండర్లపై సర్కారు ఇస్తానన్న 500 రూపాయల సబ్సిడి ఎప్పటి నుంచి అమలవుతుందో...? తెలపాలని కోరుతూ నిత్యం రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల మహిళలు పెద్ద సంఖ్యలలో గ్యాస్ ఎజెన్సీల వద్దకు వస్తున్నారు. ఇదే సమయంలో గ్యాస్ సిలిండర్లను ఇళ్ల వద్దకు చేర్చే డెలివరి బాయ్స్‌ను ఆయా ప్రాంతాల మహిళలు అనేక ప్రశ్నలతో వేధించసాగారు. తమ వద్దకు వస్తున్న మహిళలను ఏజెన్సీల నిర్వాహకులు సముదాయించలేక పోతున్నారు. సిలిండర్లపై సబ్సిడి విషయం గురించి తమకు ఇప్పటి వరకు సర్కారు నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఒకవేళ దీనిపై ఆదేశాలు అందితే ఎలా అమలు చేయాలనే దానిపై మేమే మీకు ఫోన్ దా ్వరా తెలియపరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. ఒకవేళ అందరికి సమాచారం చెప్పలేక పోతే డెలివరి బాయ్స్‌లో అయినా వివరాలు తెలియపరుస్తామని నిర్వాహకులు అంటున్నారు. ఈ విషయంలో మహిళలతో సహా ఎవరూ దళారుల మాటలు నమ్మవద్దని, సబ్సిడి ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దని నిర్వాహకులు కోరుతున్నారు.




సత్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ తదితర సంస్థ కార్యవర్గ సభ్యులు

# తెలుగుభాష ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 24, ప్రభాతవార్త :** నానాటికీ వ్యాప్తిని కోల్పోతున్న తెలుగుభాషను కాపాడుకోవాల్సిన, ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపజేయాల్సిన అవస రం, బాధ్యత యావత్ తెలుగుజాతిపై ఉందని హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు.

దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 2047నాటికి వందేళ్లు పూర్తికాబోతు న్నాయని, ఆ సమయానికి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగా మిగా తీర్చిదిద్దడానికి ప్రధాని నరేంద్రమోదీ అభ్యుదయ, పక్కా ప్రణాళికతో దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం టిటిఏ గ్రాండ్ ఫినాలే కల్చరల్ ఈవెంట్ భారత కోఆర్డినేటర్ ద్వారకానాథ్ ఆధ్వర్యంలో జరుగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తా త్రేయ, విశిష్ట అతిథులుగా ఉత్సవాల సలహా మండలి వ్యవస్థాపకుడు డా. మల్లారెడ్డి, అధ్య క్షుడు వంశీరెడ్డి, అధ్యక్షుడు ఎలెక్ట్ ఎం.నవీన్‌రెడ్డి, ఎగ్జిక్యూటవ్ ఉపాధ్యక్షుడు డా. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి, కోశాధికారి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకుముందు వర్ధమాన గాయకుల సినీసంగీత విభావరి, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించి మంత్ర ముగ్ధులను చేశాయి, చివరిగా వివిధరంగాల్లో విశేషసేవలందించిన ప్రముఖులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ మున్ముందు సమాజానికి మరిన్ని సేవలందించాలని సూచించారు.

# ఫార్మసీ ఎన్నికల అవకతవకలపై విచారణ జరిపించాలి

## ఫార్మసిస్టుల సంతకాలు వెరిఫై చేయాలి

### ప్రభుత్వానికి తెలంగాణ ఫార్మా సొసైటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని.. వాటిపై విచారణ జరిపిం చాలని తెలంగాణ ఫార్మా సొసైటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతూ .. ఎన్ని కల అధికారిగా విధులు నిర్వహించిన రిజిస్ట్రార్ యోగానందం, జూనియర్ క్లర్క్ గోపి కార్యాలయం సిబ్బంది అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఎన్నికల నిర్వహణపై ఎంక్వైరీ కమిషన్ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫామ్ డి డిక్లరేషన్స్‌లో సీరియల్ నంబర్, బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబరన లేదని.. ఫామ్ డీపై పెట్టిన సిగ్నేచర్ ఫార్మసిస్ట్ కౌన్సిల్‌లో చేసిన సిగ్నేచర్ వెరిఫై చేయాలన్నారు. 53వేల ఫార్మసిస్టు ఓటర్లలో రిజిస్టర్ పోస్టులు ఎంత మందికి చేరాయని ప్రశ్నించారు. 20వేల ఓట్లు పోస్ట్ ద్వారా పోల్ అయితే 6500 ఎలా రిజెక్ట్ చేశారని ప్రశ్నించారు.

మొత్తం ఓట్లు 53వేలు అని వాటిలో అధికారులు లెక్క చూపింది కేవలం 29,594 ఓట్లేనని.. మిగిలిన 23,406 ఓట్లు ఎక్కడికి పోయాయని మండిపడ్డారు. ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ. కోటి వరకు బూడిదపాలు చేసినట్టు అయిందని మండిపడ్డారు.

# ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు తన పాలన మరింత చేరువ చేసేందుకు ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీ మంత్రులను నియమించారు. జిల్లా అభివృద్ధి, సమీక్షకు ఇంచార్జీ మంత్రలు బాధ్యత తీసుకొంటారు. రంగారెడ్డి - శ్రీధర్ బాబు, హైదరాబాద్-పొన్నం ప్రభాకర్, మెదక్ -కొండా సురేఖ, ఆదిలా బాద్‌కు- సీతక్క, కరీంనగర్ - ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మహబూబ్‌నగర్- దామో దర రాజనర్సింహ, ఖమ్మం- కొమటిరెడ్డి వెంకటరెడ్డి, నిజామా బాద్-జూపల్లి కృష్ణారావు, నల్లగొండ -తుమ్మల నాగేశ్వరావు, వరంగల్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఇన్‌చార్జి మం త్రులుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియ మించారు. ఇన్‌చార్జీ మంత్రులు గతంలో అసెంబ్లీ నియో జకవర్గాల నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి మంజూరు ఇచ్చేవారు.

# పౌర సరఫరాల విభాగం అధిపతిగా డిఎస్ చౌహాన్

## రెండోసారి ఐపిఎస్ అధికారి ఏలుబడిలో సివిల్ సప్లై



పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా నియమితులైన డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి అదనపు డిజి హోదాలో వున్న దేవేంద్ర సింగ్ చౌ హాన్ నియమితులయ్యారు. ఇంతకు ముందు ఆయన హైదరాబాద్ అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు), రాచకొండ పోలీసు కమిషనర్‌గా పనిచేయడం తెలిసిందే. ఎన్నికల తరువాత జరిగిన బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు స్థాన చలనం కలిగింది. కాగా ఆదివారం జరిగిన బ్యూరోక్రాట్ల బదిలీలలో డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా ఐపిఎస్ అధికారి నియమితులవడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2019 లో బిఆర్ఎస్ సర్కారు హయాంలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా వున్న సి.వి ఆనంద్ మూడేళ్ల పాటు పనిచేశారు. ఆనంద్ హయాంలోనే పౌర సరఫరాల విభాగంలో అనేక సంస్కరణలు అమలయ్యాయి. ఈ విభాగంలో జరిగే గోల్‌మాల్ వ్యవహారాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలోనే పౌర సరఫరాల విభాగం బాధ్యతలను మరోసారి ఐపిఎస్ అధికారికి సర్కారు అప్పగించినట్లు తెలిసింది.

# ఎల్కతుర్తి బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశం

## టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డిపోకు చెందిన పల్లె వెలుగు అద్దె బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఆదివారం హుజూరాబాద్ హన్మకొండ రూట్‌లో వెళ్తున్న బస్సు ఎల్కతుర్తి సమీపంలోకి రాగానే వెన వైపున రెండు టైర్లు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సు కొద్దిగా డ్యామేజ్ అయింది. బస్సును వెంటనే ఆపడం వల్ల ప్రయాణికులు ఎవరికీ ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సజ్జన్నార్ ఆదేశించారు. హుజూరాబాద్ డిపోకు చెందిన బస్సు ఓవర్ లోడింగ్ వల్లే ప్రమాదానికి గురైనట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారనీ, ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని 42 మందిని సురక్షితంగా మరొక బస్సులో టీఎస్ఆర్టీసీ అధికారులు మరొక బస్సులోకి తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అద్దె బస్సుల నిర్వహణ విషయంలో వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలనీ, తరచూ తనిఖీలు చేస్తూ తమ బస్సులను ఎప్పుడూ ఫిట్‌గా ఉంచుకోవాలని సూచించారు. బస్సుల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, సురక్షితమైన ప్రయాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా పూర్తి సామర్థ్యంతో బస్సులను నడపాలనీ, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రమాదాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా సజ్జన్నార్ హెచ్చరించారు.

## నిరుద్యోగులకు టోకరా..

# నోయిడా మోసగాడి అరెస్టు



సిసిఎస్‌కు చిక్కిన మోసగాడు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** బడా కంపెనీల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగులను నిండా ముంచుతున్న ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఓ మోసగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి లాప్‌టాప్‌లతో పాటు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. నోయిడాకు చెందిన విజయ్‌కాంత్ (34) ఓ మోసగాడు. తానుండే ప్రాంతంలోనే ఓ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి దక్షిణాది నగరాలకు చెందిన నిరుద్యోగులను టార్గెట్ చేయసాగాడు. వెబ్‌సైట్లలో ఆకర్షణీయమైన ప్రకటనలను ఇవ్వడం, దీని ద్వారా నిరుద్యోగులను ఆకర్షించి వారి నుంచి దరఖాస్తులను వాటితో పాటు పలురకాల ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేసి, ఆనక ఫోన్ లు స్విచాఫ్ చేస్తుంటాడు. ఇందు కోసం పెద్ద ఎత్తున సిం కార్డులను కొని వాటి ద్వారా కాల్ సెంటర్‌లోని ఉద్యోగులతో ఫోన్‌లు చేయిస్తుంటాడు. కాగా ఇతని గోల్‌మాల్ కంపెనీని నమ్మి హైదరాబాద్‌లోని నాంపల్లికి చెందిన ఓ నిరుద్యోగి రెండు లక్షల 20 వేల 327 రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీంతో బాధితుడు నేరుగా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు విజయ్‌కాంత్ ఆచూకీ తెలుసుకుని నోయిడా వెళ్లి అతన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగ అతని వద్ద ఆరు లాప్‌టాప్‌లతో పాటు 23 సెల్‌ఫోన్లు, 80 సిం కార్డులు, బ్యాంకు చెక్‌పోస్టులు, బ్యాంకు కార్డులు జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

# ప్రజాదర్బార్ పొమ్మంటే తెలంగాణ పార్టీ ఆదుకుంది

## ఇల్లందు అన్నపూర్ణకు అండగా నిలిచిన మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజల కష్టసుఖాలు వింటాము, అండగా నిలబడతామంటూ అధికారం అందిన వారో రోజులపాటు హడావుడి చేసిన ప్రజా దర్బార్ కేవలంనప్రచారానికి మాత్రమే పరిమితమైనట్లు కనిపిస్తుందని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. ఇల్లందు పట్టణం ఆజాద్‌నగర్‌ఉ చెందిన అన్నపూర్ణ వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి హైదరాబాద్‌కు వచ్చింది. ప్రజదర్బార్ ప్రచారం ఆర్భాటాన్ని చూసి నాలుగుసార్లు దరఖాస్తు ఇచ్చానని తెలిపింది. దరఖాస్తు ఈసుకోవడం మినహా ఇంకా మిగిలిన సమాచారం కానీ, స్పందన కానీ ఏ మాత్రం లేదని తెలిపింది. తన ఆర్థిక కష్టాలను, తన పిల్లల చదువుల ఇబ్బందులను, తన దుర్భరమైన జీవితాన్ని వివరించినా, ప్రజా దర్బార్‌లో ఊరట దక్కలేదు అని పేర్కొంది. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చి ప్రజార్భారలో నాలుగుసార్లు దరఖాస్తులు పెట్టుకున్న దయతలచలేదు, అసెంబ్లీ వద్దకు వెళ్లి సిఎం రేవంత్‌రెడ్డిని కిలసేందుకు రోజంతా కాపలా కాస్తే పోలీసులు పొమ్మారని తెలిపింది. చివరకు తెలంగాణ భవన్‌కు వెళ్లి కెసిఆర్‌ను, కెటిఆర్‌ను కలిస్తే మీకు కొంత అండ దొరుకుతుందని చెబితే తెలంగాణ భవన్‌కు చేరుకున్నానని, కెటిఆర్‌ను కలిసి వెంటనే తన బాధ విని వ్యక్తిగత స్థాయిలో రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని అన్నపూర్ణ సంతోషం వ్యక్తం చేసింది. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కష్టసుఖాలు వినడానికి సాధ్యమైనంత వరకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది. అన్నపూర్ణ బాధలు విన్న తరువాత, ఆమె కూతరు నర్సింగ్ చదువుకోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కెటిఆర్ అందించారు. బంజారాహిల్స్‌లో ఉన్న తన ఇంటికి



పిలిపించుకుని చెక్కును అందించారు. తన కూతురు విద్యకోసం కుటుంబ ఆర్థిక సహాయం కోసం సహకారం అందించిన కెటిఆర్‌కు అన్నపూర్ణ దన్యవాదాలు తెలిపింది.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్(పీఆర్‌టీజీఏ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో పీఆర్‌టీటీఏ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరినట్టు దిలీప్ కుమార్ రెడ్డి చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సంఘం నేతలు ఉప్పు అశోక్, డాక్టర్ నిర్మలానందం, రామకృష్ణారెడ్డి, పానుగంటి విజయ్ కుమార్ తదితరులు సీఎంని కలిసినట్టు వారు తెలిపారు. గురుకులాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. మరోసారి సచివాలయంలో సమావేశం కావాలని సీఎం కోరినట్టు నేతలు చెప్పారు. సీఎంని కలిసిన తరువాత మాజీ మంత్రి షబ్బీర్ అలీని కూడా కూడా కలిసినట్టు వారు తెలిపారు.

# జిహెచ్‌ఎంసిలో నిధుల కొరత..

## పనులు నిలిపివేసిన కాంట్రాక్టుర్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు గత యేడాది నుంచి జిహెచ్‌ఎంసి బిల్లులు చెల్లించకపోవడంతో వారు పనులు పూర్తిగా నిలిపివేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా జిహెచ్‌ఎంసి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లు మారాఇంది. జిహెచ్‌ఎంసి పరిధిలో ఆరు సర్కిళ్లలో 1100కోట్లకు పైగా కాంట్రాక్టర్లకు బకాయిలు ఉన్నాయి. గతంతో బకాయిల కోసం ధర్నాలు చేస్తే రూ.300కోట్లు విడుదల చేశారు. త్వరలో విడుదల చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. ఆ నిధులు విడుదల కాకపోవడంతో మరోసారి కాంట్రాక్టర్లు పనులు ఆపివేశారు. కాలనీలలో పనులకు సంబంధించి రూ.700కోట్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి రూ.400కోట్లు బకాయిలు ఉన్నాయి. చార్మినర్, ఉప్పల్, ఎల్‌బినగర్, ఖైరతాబాద్, కాప్రా సర్కిళ్లలలో పనులు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయినట్లు సమాచారం. నిధులు విడుదల అయితే తప్ప అభివృద్ధి పనులు ముందుకు సాగించలేమని కాంట్రాక్టరున తెగేసి చెప్పున్నట్లు తెలిసింది.

## తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ అమ్మే నెపంతో

# అమాయకుడికి టోకరా.. సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్ ఇప్పిస్తామని చెప్పి ఓ అమాయకుడిని నిండా ముంచిన ముగ్గురు కేటుగాళ్లను సిసిఎస్ పోలీ సులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని రాజమండ్రికి చెందిన తాడి నవీన్ కుమార్ (45) ఓ చిన్నపాటి ఉద్యోగి. అయితే తనకున్న తెలివి తేటలతో అమాయకులను నిండా ముంచడంలో దిట్ట. ఇతను తనకు పరిచయం వున్న రాజ మండ్రికి చెందిన కంచర్ల మధు (41), శ్రీనివాస్ దుర్గా ప్రసాద్ (55)లు కలిసి తాము మహింద్రా కంపెనీకి అధీకృత డీలర్లుగా చెప్పుకుంటూ అమాయకులను ముంచసాగారు.

ఈ క్రమంలో హైదరా బాద్‌కు చెందిన దేని రత్నం అనే వ్యక్తి వీరికి పరిచయం అవ్వగా అతన్ని తెలివిగా బోల్తా కొట్టించి తక్కువ ధరకు మహింద్రా ట్రాక్టర్‌ను త క్కువ ధరకు ఇస్తామని నమ్మించి అతని వద్ద నుంచి మూడు లక్షల 54 వేల 236 రూపాయలను బ్యాంకు ద్వారా తీసుకుని ఆ తరువాత పత్తా లేకుండా పోయారు. దీనిపై బాధితుడు సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నేరగాళ్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితులను రి మాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాలపట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ కోరారు.



సిసిఎస్‌కు చిక్కిన కేటుగాళ్లు

# 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

## జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజాపాలనను సమర్ధవంతంగా నిర్వహించడానికి జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు 150 వార్డుల వారీగా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, భారతి హోలికెరి, జోనల్ కమిషనర్లు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి కమిషనర్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని 150 వార్డులలో డిసెంబరు 28వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు వార్డుల వారీగా నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన నేపథ్యంలో భాగంగా మహాలక్ష్మి రూపాయలు 500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటామన్నారు.

ప్రతి వార్డులో నాలుగు ప్రధాని కూడలి లోకేషన్‌ను గుర్తించి, నాలుగు టీంలను ఏర్పాటు చేయాలని ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6గంటల వరకు షిప్టుల వారీగా దరఖాస్తులను స్వీకరించాలన్నారు. దరఖాస్తు స్వీకరించాలని వారికి రిసిప్ట్ జారీ చేయబడుతుందన్నారు. నమూనా దరఖాస్తు అవసరమైనవి ప్రింట్ చేసి చేసి ఇవ్వాలని ప్రజలు దరఖాస్తులో పాటు తమ ఆధార్ కార్డును రేషన్‌కార్డులను జత చేయాలన్నారు. దరఖాస్తులను స్వీకరించినప్పుడు మహిళల కోసం ప్రత్యేక క్యూలైన్ పాటించాలన్నారు. ప్రజా పాలనపై ప్రజలకు స్వీకరించే లోకేషన్ సమాచారం ముందస్తుగా తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సంబంధిత శాసనసభ్యులు ఆహ్వానించాలన్నారు. ముందస్తుగా ప్రజాపాలనపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సంబంధిత వార్డులలో దరఖాస్తు ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు శృతి ఓజా, స్నేహశబరీష్, ఉపేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, మమత, శ్రీనివాస్‌రెడ్డి, రవికిరణ్, వెంకన్న, హైదరాబాద్ అదనపు కలెక్టర్, డిఆర్ఓ వెంటకటాచారి, జాయింట్ కమిషనర్ సంధ్యలు పాల్గొన్నారు.

# పుష్కరిణిలో వైకుంఠద్వాదశి చక్రస్నానం



## పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల, డిసెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో కలియుగవైకుంఠం తిరుమల కొండపై దేవదేవుని పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు ఆది వారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నాన మహోత్సవం జరిగింది. వైకుంఠ ద్వాదశి పర్వదినం పురస్కరించు కుని శనివారం ఉదయం 4.30గంటల నుండి 5.30 గంటల మధ్య స్వామివారి ఆలయం నుండి చక్రత్తాళ్వార్‌ను పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసు కువచ్చారు. ఇక్కడ జీయంగార్లు, ఆలయ అర్చకులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామికి, శ్రీసు దర్శన చక్రత్తాళ్వారుకు పాలు,తేనె, కొబ్బరినీళ్ల ,పసుపు,గంధంతో విశేష స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు.చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూ రహారతులిచ్చారు. అదేసమయంలో 66కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని భక్తులు పుష్కరిణిలో గోవిందనామాలతో పుణ్యస్నానాలాచరించారు. కార్యక్రమం లో పెద్దజీయం,చిన్నజీయం, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, పాలకమండలిసభ్యులు,ఆలయ డిప్యూ టీ ఇఒ లోకనాథం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వారంలో ద్వాదశిన విఐపిలు సందడి



**తిరుమల,డిసెంబర్24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ద్వాదశి ఘడియలు ఆదివారం రోజు పెద్దసంఖ్యలో విఐపిలు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. తొలిరోజు ఏకాదశి పర్వదినాన కూడా విఐపిలు భారీగా తిరుమలకు చేరుకుని మోక్షమార్గంలో దేవదేవుడిని దర్శనం చేసుకున్నారు. రెండవరోజు ద్వాదశిన కూడా విఐపిలు తగ్గలేదు. ఆదివారం ఉద యం అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు సీదిరిఅప్పలరాజు, డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి, ఎంపి గోరంట్ల మాధవ్, రఘు వర్మ, తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు, రోహిత్, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ఛైర్మన్ కేసలి అప్పారావు తదితరులు ఆలయంలోనికి చేరు కున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన వీళ్లు ఆనం దనిలయంలోనికి చేరుకుని హారతి లేని లఘుదర్శ నంలో ఏడుకొండలస్వామిని దర్శించుకుని వైకుంఠ ద్వార దర్శనంపొందారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడిఅధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# సంక్రాంతికి ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగకు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది.

ఇందులో భాగంగా హైదరాబాద్ తిరుపతి స్పెషల్ ట్రైన్ ఈనెల 29న సాయంత్రం 6.15కు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.50కు తిరుపతికి చేరుకోనుంది.

అలాగే, తిరుగు ప్రయాణంలో 30న రాత్రి 8.25కు బయల్దేరి ఉదయం 8.50కి హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్ తిరుపతి మరో స్పెషల్ ట్రైన్ ఈనెల 27న సాయంత్రం 6.10కి బయల్దేరి మరుసటి రోజుదయం 6.45కు తిరుపతి చేరుకుంటుంది. అలాగే, హైదరాబాద్ కాకినాడ స్పెషల్ ట్రైన్ ఈనెల 29న రానరతి 8.30కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 30న రాత్రి 9 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9కి హైదరాబాద్ చేరుకోనుంది.

# మేడారం జాతరలోనే కోయ ఇలవేల్పుల సమ్మేళనం

## రాష్ట్ర సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మేడారం మహా జాతర సమయంలోనే కోయ ఇలవేల్పుల సమ్మేళనం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2018 నుండి 2022 వరకూ మేడారం జాతరకు రెండు నెలల ముందే ఈ సమ్మేళనం నిర్వహించారు. అయితే జాతర సమయంలోనే కోయ ఇలవేల్పుల సమ్మేళనం నిర్వహిస్తే గిరిజన సాంస్కృతిక వైభవం ఇతర భక్తులకు తెలిసే అవకాశం ఉందని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి నాలుగు రోజుల పాటు మేడారం సమక్క, సారక్క జాతర జరగనుంది. ఈ జాతర నిర్వ హణకు ప్రభుత్వం ఇప్పటికే 75 కోట్ల రూపా యల మేర నిధులను విడుదల చేసింది.

# పశువులకు సమగ్ర బీమా సౌకర్యం

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** పశువులకు సమగ్ర బీమా పథకాన్ని అమలు చేయాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది. దేశంలోని పశువుల జనాభాలో 1 శాతం కంటే తక్కువ వాటికి బీమా ఉందని, 2022-23లో అది కూడా లేదని తెలిపింది. ఈ కాలంలో ఒక్క పశువుకు కూడా బీమా చేయలేదని, 2021-22లో కేవలం 1,74,061 జంతువులకు బీమా చేసినట్లు కమిటీ తన నివేదికలో పేర్కొంది. పశువుల యజమానులు వాటికి బీమా చేయించుకోవడంలో ఎదుర్కొనే కష్టాలను వెల్లడిస్తూ, బీమా ప్రక్రియను సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి కమిటీ పలు సూచనలు చేసింది. అంతేకాకుండా పశువుల యజమానుల కోసం యాప్ ఆధారిత లైవ్ స్టాక్ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కూడా అన్వేషించాలని స్పష్టం చేసింది. పశువులకు సగటు వార్షిక బీమా ప్రీమియం 4.5 శాతం చొప్పున రైతులు భరించ లేనిదిగా ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో కమిటీ సిఫారసుల మేరకు సమగ్ర పశువుల బీమా పథకాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు కేంద్ర పశు సంవర్ధక మంత్రిత్వ శాఖకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు.

# సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతి అడ్మిషన్లకు షెడ్యూలు విడుదల

## దరఖాస్తులకు చివరి తేదీ జనవరి 6

## ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ గురుకులాల్లో వచ్చే 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం)లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రవేశ పరీక్షలకు జనవరి 6వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహిస్తారు. విద్యార్థులు సంబంధిత జిల్లాల్లోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదివి ఉండాలని అందులో పేర్కొంది. జిల్లాలని పాఠశాలల్లో ప్రవేశానికి సంబంధించి జిల్లాల్లో చదువుతూ ఉండాలి. ఒసి, బిసి విద్యార్థులు 9 నుండి 11 ఏళ్ల మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 9 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. ప్రవేశ పరీక్ష అబ్జెక్టివ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ విధానంలో 100 మార్కులు నిర్వహ ఇస్తారు. ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుంది. తెలుగు 20 మార్కులు, ఇంగ్లీష్ 25 మార్కులు, గణితం 25 మార్కులు, మెంటల్ ఎబిలిటీ 10 మార్కులు, పరిసరాల విజ్ఞానం 20 మార్కులతో నాలుగో తరగతి స్థాయిలో ప్రశ్నలు ఉంటాయి. అర్హులైన విద్యార్థులకు ప్రవేశ పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారు.

# ఇది ఉద్యోగుల 'ఫ్రెండ్లీ ప్రభుత్వం'

## భాష తెలుసుకోండి, ప్రజల మనసులు గెలుచుకోండి

## అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు.. పౌరుల సమగ్రాభివృద్ధి

## ప్రజాసమస్యలపై సానుకూల దృక్పథంతో మెలగండి

## కలెక్టర్లు, ఎస్పీలకు సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి... అద్దాల మేడలు కట్టో.. రంగుల గోడలు చూపించో.. అభివృద్ధి జరిగిందని ఎవరైనా భ్రమపడితే... తద్వారా పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నిజమైన అభివృద్ధి అనేది పౌరుల సమగ్రాభివృద్ధి జరిగినప్పుడే... చివరి వరసలో వున్న పేదవారికి సంక్షేమ పథకం అందినప్పుడే ఈ రాష్ట్రం గానీ,దేశం గానీ అభివృద్ధి చెందినట్లు భావిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అందుకు ఈ రోజు చివరి వరుసలో నిలబడ్డ తండాలలో,గూడాలలో మూరుమూల పల్లెల్లో వుండే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించదలుచుకున్న సంక్షేమ పథకం చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లు,ఎస్పీల సమావేశంలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ దిశానిర్దేశం చేశారు.అధికారుల మీదనే మా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బాధ్యత పెట్టి నమ్మకంతో విశ్వాసంతో అభయ హస్తం ద్వారా అమలు చేయబోయే ఆరు గ్యారంటీలను దానికి సంబంధించి వినతి పత్రాలను,అప్లికేషన్లను తీసుకోవాలని ఆలోచన చేశామని తెలిపారు.

అదే విధంగా సివిల్ సర్వీసెస్‌కు సంబంధించిన అఃల భారత సర్వీసెస్ అధికారుల గురించి చర్చించాల్సి వచ్చినప్పుడు మనందరం గుర్తు చేసుకోవాల్సింది ఎస్ఆర్ శంకర్ గురించి అని, వారు జీవితకాలం సచివాలయానికి ఉదయం 9-30 గంటలకు నడుచుకుంటూ వచ్చి రాత్రి వరకు ఆయన దగ్గరకు వచ్చిన ప్రతి ఫైల్‌ను క్షుణ్ణంగా పరిశీలించి,విధాపరమైన నిర్ణయాలు తీసుకునే వారు అని, అతను అఃల భారత సర్వీసెస్ అధికారులకు ఒక ఆదర్శప్రాయమైన అధికారిగా నిలబడ్డవాడు ఎస్ఆర్ శంకరన్ అని పేర్కొన్నారు. అధికారులు ప్రతి రోజు ఉదయం విధులకు ముందు ఎస్ఆర్ శంకరన్‌ను గుర్తు తెచ్చుకుంటే తప్పకుండా మన విధానంలో మార్పు వస్తుందన్నారు. అనాటి కేంద్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి పద్మభూషణ్ అవార్డు ఇస్తే కూడా వారు సున్నితంగా తిరిస్కరించారని తెలిపారు. సన్మానాలకు ఇలాంటి అవార్డులకు అతీతం, ఇలాంటి ఆశించనని,నా బాధ్యత నెరవేసుస్తానని శంకరన్ వినయంగా కేంద్రానికి తెలియజేశారన్నారు. ప్రభుత్వం అనేది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే అధికారుల మీరు ప్రజల చేత శభాష్ అనిపించుకున్నంత వరకే ఈ ప్రభుత్వం మీదో ఫ్రెండ్లీగా ఉంటుందన్నారు. మీ పరిపాలనలో నిర్లక్ష్యం వహించినా, లేదా ఉద్దేశ పూర్వకంగా రకరకాల నిర్ణయాలు తీసుకున్నప్పుడు తప్పకుండా ఈ ప్రభుత్వం వాటన్నింటినీ కూడా సమీక్షిస్తుందని హెచ్చరించారు. కొంతకాలం పనిచేసిన అధికారులు వారు బదలీ అయినప్పుడు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అఖిల భారత సర్వీసులో భాగంగా రాష్ట్రాన్ని మీరుకుని వచ్చింద్రు అని,కనీసం 35 సంవత్సరాల సర్వీసు చేయగలరు. ఈ రాష్ట్రంలో పౌరుల్లో భాగంగా మీరు కూడా ఒక బాధ్యత తీసుకుని ఈ రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించడానికి మీరు ఈ రాష్ట్రానికి వచ్చింద్రు అని పేర్కొన్నారు. మాది ఏదో రాష్ట్రమనో,భాష వేరే అని మీరెవ్వు భావించవలసిన అవసరం లేదని, మేము ఎవరమూ కూడా మిమ్మల్ని ఆ రకంగా నియం త్రించే విధంగా చూడటం లేదన్నారు. భాషను తెలుసుకోండి. ప్రజల మనసులను గెలుచుకోండి ప్రజల మనసులు మీరు గెలిచి విశ్వాసంతో నమ్మకంతో పనిచేయండి. జవాబుదారీ తనంతో వ్యవహారించండని సూచించారు. కొంత మంది అదికారులు బదిలీ అయిపోతున్నప్పుడు ప్రజలే ప్రత్యక్షంగా వచ్చి ఆ అధికారులు బదిలీ అయిపోతున్నప్పుడు ప్రజలే ప్రత్యక్షంగా వచ్చి ఆ అధికారులను సన్మానించడం,కన్నీళ్లు పెట్టుకోవడం మీరు చూసే ఉంటారని గుర్తు చేశారు. ఈ సూదరమైన ప్రయాణంలో ఎక్కడైనా ఏ జిల్లాలో పనిచేసినా అది మీ బాధ్యత అనుకోండి,. మీరు బాగా పనిచేయాలని భావిస్తున్నానని, అలాంటి వారికి ప్రభుత్వం సహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. అధికారుల్లో మానవీయ కోణం ఉన్నప్పుడు 99 శాతం పేద ప్రజలు తీసుకువచ్చే సమస్యలకు పరిష్కారం చూపించే అవకాశం ఉంటుందన్నారు. మానవీయ కోణంతో ప్రజలు లేవనెత్తిన అంశాలను అర్థం చేసుకోలేకపోతే మనం ఏ సమస్యకు కూడా పరిష్కారం చూపించ లేమన్నారు. రూల్స్‌ను మేము అమలు చేస్తున్నామని అనుకోవడం కంటే కూడా మనకు బాధ్యత ఇచ్చింది, మన కుర్చీలో కూర్చున్నది ప్రజల సమస్యలను పరిష్కరించడానికే అనేది గుర్తించుకోవాలన్నారు. పాజిటీవ్ అప్రోచ్ ఉండాలని, నెగిటీవ్ అప్రోచ్‌తో మన దగ్గరికి ఏ కాగితం వచ్చినా ఎట్లా తిరస్కరించాలే అనే ఆలోచనతో మనం ముందుకువెళితే ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కానీ, సంక్షేమం కానీ సరైన దిశగా ప్రయాణం చేయదన్నారు.



ఆదివారం సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

# రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షీ హర్షణీయం

## • పార్టీ బలోపేతానికి తోడ్పాటు: సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇంచార్జిగా దీపాదాస్ మున్షీని నియామక చేయడం హర్షణీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా తెలంగాణలో బలోపేతానికి దీపాదాస్ మున్షి నియామకం తోడ్పాటు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికలో దీపాదాస్ మున్షీ ఆలోచనా విధానాలతో టిపిసిసి సమన్వయంగా కార్యాచరణ రూపొందించుకొని 17కు 17 లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిగా గెలిపించుకొని తెలంగాణలో తిరుగులేని పార్టీగా నిలబెడుతామని ఆయన ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు నిర్ణయం మేరకు భారతదేశం వ్యాప్తంగా రాష్ట్రాలలోని ఇంచార్జిలలో సవరణ చేపట్టారు.

**ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా ప్రియాంక తొలగింపు**

ఉత్తర ప్రదేశ్ ఇంచార్జిగా వున్న ప్రియాంకను ఆ పోస్టు నుంచి తొలగించారు. ఇప్పటి వరకు తెలంగాణకు కాంగ్రెస్ ఇంచార్జిగా వ్యవహారించిన మాణిక్‌రావ్ ఠాక్రేను గోవా కాంగ్రెస్ ఇంచార్జిగా నియమించారు.

మాణిక్యరావ్ ఠాక్రే రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జిగా వున్న సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీపాదాస్ మున్షీ తెలంగాణ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కని వారిని బుజ్జగించేందుకు జానారెడ్డితో కలిపి ఏర్పాటు చేసిన బృందంలో దీపాదాస్ మున్షీకూడా వున్నారు. టికెట్టు రాకపోవడంతో అలకపాన్పు ఎక్కిన పలువురు ఔత్సాహిక నాయకులను ఆమె బుజ్జగించి దారిలోకి తెచ్చుకుంది. లోక్‌సభ ఎన్నికలు వచ్చే మూడు నెలలో జరగబోతుండటంతో ఆమెను తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా ఏఐసిసి ప్రకటించడం వెనుక పార్టీలో సమన్వ యం పెంచేందుకు కీలకంగా పనిచేస్తుందని అధిష్ఠానం బలంగా నమ్మడమే కారణంగా కని పడుతోన్నది.

తెలంగాణలో 17 లోకసభ స్థానాలు వున్నాయి. ఇందులో 16 లోకసభ స్థానాలపై ఎలాగైనా పట్టు సాధించాలని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల జరిగిన టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని ఆయన ఆధ్వర్యంలో తీర్మాణం చేశారు. తీర్మాణం కాపిని సోనియాగాంధీకి వ్యక్తితగంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు పంపినారు. సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే దాని ప్రభావం మొత్తం తెలంగాణ అసెంబ్లీ స్థానాలపై పడుతుంది. దీనితో 17 పార్లమెంటు స్థానాలు గెలిచే అవకాశం ఉంది.

# యేసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం ఎప్పటికీ అనుసరణీయం

## • ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
## • క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన భట్టి, ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** యేసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికీ అనుసరణీయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర క్రిస్టియన్ సోదర, సోదరీమనులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా సాగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సాహాలతో క్రిస్మిస్‌ను జరుపుకోవాలని, క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించిన సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని క్రీస్తుమార్గం అనుసరణీయం అన్నారు.

**క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

విశ్వమానవాళికి ప్రేమను, కరుణను పంచిన యేసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదరులకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోదనలు, విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశారన్నారు. ఏసు శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటారన్నారు. ఒకవైపు శాస్త్ర, సాంకేతిక రంగాలు గొప్పగా పురగమిస్తున్నా, మరోవైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్త బోధించారన్నారు. ఏసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఏర్పడిన సెక్యులర్ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రగతిశీల భావంతో ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెల్తూ పారదర్శకమైన పాలన అందిస్తుందన్నారు.

**మైనార్టీల రక్షణ, సంక్షేమానికి భరోసా: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలోని అన్ని మైనార్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్రిస్టమస్ పండగ సందర్భంగా తనకు, క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఆదివారం దక్షిణ భారతదేశంలోని క్యాథలిక్ క్రిస్టియన్ కమ్యునిటీ అధినేత కార్డినల్ పూల ఆంథోనిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు, క్రిస్టియన్ వర్గాలకు ఇచ్చిన నిర్థిష్ట వాగ్దానాలను నెరవేర్చాలని నొక్కిచెప్పిన మంత్రి, కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం మైనార్టీలలో అభద్రతాభావాన్ని పెంపొందిస్తుందన్నారు. అన్ని వర్గాల సంపూర్ణ రక్షణ, సంక్షేమానికి భరోసా ఇస్తామన్నారు.



# ఎస్‌బిఐకి రూ.16,099.58 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో 16,099.58 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 14,752 కోట్ల రూపాయల నికర లాభంతో పోలిస్తే ఈ సారి 9.13 శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే మొత్తం ఆదాయం 88,733 కోట్ల రూపాయల నుండి 1.12 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే సమయంలో స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి 3.52 నుండి 2.55 శాతానికి తగింది. కాగా జూన్ నెలతో ముగిసిన మొదటి త్రైమాసికానికిగాను 16,884 కోట్ల రూపాయల నికర లాభంతో రికార్డు నెలకొల్పింది. ఈ కాలానికి గాను బ్యాంక్ ఏకీకృత నికర లాభం 18,537 కోట్ల రూపాయలు కాగా, ఆదాయం 1,32,333 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఇక బ్యాంక్ స్థూల వడ్డీ ఆదాయం 95,075 కోట్ల రూపాయలకు చేరింది. గత ఏడాది ఇదే కాలానికి 72,676 కోట్ల రూపాయలుగా ఉంది. నికర వడ్డీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 24.7 శాతం వృద్ధితో 38,905 కోట్ల రూపాయలుగా, నికర వడ్డీ మార్జిన్ 0.24 శాతం పెరుగుదలతో 3.47 శాతానికి ఎగబాకింది. కాగా, ప్రధానంగా మొండి బాకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం పుంజుకోవడం ద్వారా నికర లాభం భారీగా పెరుగుదలకు దోహద పడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి.

# అప్పుల్లో ఇతర దేశాల కంటే భారత్ బెస్ట్

## కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** అప్పుల విషయంలో ఇతర దేశాల కంటే భారత్ బెస్ట్‌గా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి భారత ప్రభుత్వ రుణం దేశీయ జీడీపీలో 100 శాతం కంటే ఎక్కువగా ఉంటుందనే అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనా నివేదిక తప్పుగా ఉన్నట్లు ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రపంచంలోని ఇతర దేశాల అప్పులతో పోలిస్తే భారత్ మెరుగైన స్థానంలో ఉందని పేర్కొంది. భారత్ 100 శాతంతో ఉంటే, అమెరికా రుణాలు 160 శాతం, బ్రిటన్ రుణాలు 140 శాతం, చైనాల రుణాలు 200 శాతంగా ఉన్నాయని వివరించింది. ఈ విధంగా మన దేశం కంటే ఇతర దేశాల అప్పులు మరింత అధ్వాన్నంగా ఉన్నాయని తెలిపింది.

అయితే ఇదే నివేదికలో ఐఎంఎఫ్, కొన్ని అనుకూల పరిస్థితులలో, భారత్ జిడిపి నిష్పత్తికి ప్రభుత్వ రుణం 70 శాతం కంటే తక్కువకు తగ్గవచ్చని సూచించింది. తాజాగా ఐఎంఎఫ్ నివేదికపై అధికారులతో చర్చించిన తదుపరి మంత్రిత్వ శాఖ దాన్ని ఖండిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలియచేసింది. సాధారణంగా ప్రభుత్వ రుణం రాష్ట్రాలు, కేంద్రం రెండింటితో సహా 2020-21 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 88 శాతం నుండి 2022-23 నాటికి 81 శాతానికి తగ్గిందని వెల్లడించింది. దీంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు మరింత దగ్గరగా ఉన్నట్లు పేర్కొంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ద్రవ్య లోటును జీడీపీలో 4.5 శాతం కంటే తక్కువకు తగ్గించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపింది.

దీంతో ప్రభుత్వ రుణాలు దీర్ఘకాలికంగా గణనీయంగా తగ్గుతాయని అంచనా వేసినట్లునఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## 'భక్త కన్నప్ప'లో యంగ్ బ్యూటీ

మంచు విష్ణు తాజా చిత్రం భక్త కన్నప్ప.. పాన్ఇండియా సినిమాగా రాబోతున్న ఈచిత్రం కోసం విష్ణు కఠినంగా కసరత్తు చేస్తున్నారు. ఈక్రమంలో ఈసినిమాలో మరో యంగ్ బ్యూటీ కూడ ఓ అతిథి పాత్రలో కన్పించనుంది.. హీరోయిన్ నభా నటేష్ ఈచిత్రంలో ఓ




కీలకపాత్రలో నటిస్తుననట్టు తెలుస్తోంది... ఆమె పాత్ర సెకండ్ హాఫ్‌లో ఉంటుందని తెలిసింది... అంతేకాదు నభానటేష్ ఓ స్పెషల్‌సాంగ్‌ను కూడ మేకర్స్ డిజైన్ చేశారని తెలుస్తోంది... ఓ ట్రైబల్ యువతిగా నభానటేష్ ఈచిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ కీలకపాత్రలో కన్పించనున్నారు... ఆదివాసీ తెగకు సంబంధించిన ఒక పాత్రలో మోహన్‌లాల్ అలరించనున్నారు... అలాగే ఈచిత్రంలో ప్రభాస్ మహా శివునిగా మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉంటాయని తెలిసింది..

## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

లేడీ సూపర్‌స్టార్ నయనతార మైలురాయి 5వ చిత్రం, అన్నపూర్ణ డిసెంబర్1న తమిళంలో విడుదలైంది... నూతన దర్శకుడు నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈచిత్రం విమర్శకుల, ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది.. ఈచిత్రం నెట్‌ప్లిక్స్‌లో ఓటిటి అరంగేట్రంకు రెడీ



అయ్యింది... అన్నపూర్ణ చిత్రం డిసెంబర్ 29న డిజిటల్ ప్రీమియర్‌గా మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. ఈ తమిళ చిత్రం తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ డబ్బింగ్ వెర్షన్లను కూడ కలిగి ఉంటుంది. జీస్టూడియోస్, నాద్ స్టూడియోస్ , ట్రైడెంట్ ఆర్ట్స్‌పై జతిన్ సేథి , ఆర్.రవీంద్రన్ నిర్మించారు.. జై, సత్యరాజ్, కెఎస్ రవికుమార్, రెడిన్ కింగ్స్, అచ్యుత్ కుమార్, కుమారి సచ్చు, రేణుక, కార్తీక్ కుమార్, సురేష్ చక్రవర్తి తదితరులు మిగతా పాత్రల్లో కన్పించనున్నారు.

## గోపీచంద్ ' భీమా' షెడ్యూల్ ప్రారంభం

మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భీమా..శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ఆదివారం మంగళూరులో ప్రారంభమైంద.. గోపీచంద్‌తోపాటు ఇతర తారాగణంపాల్గొనే ఈ షెడ్యూల్‌లో మంగళూరులోని



దట్టమైన అడవుల్లో ఓ సాంఘ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా ఏకాలంలో జరుగుతున్నాయి.. మాస్, యాక్షన్‌తో కూడిన ఈసినిమాలో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించే అంశాలుంటాయని మేకర్స్ తెలిపారు. భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈసినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## 'ఈగల్' నుంచి సెకండ్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈచిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. ఈగల్ ఫస్ట్ సింగిల్ ఊర మాస్ ఆంథమ్ ఆడు మచ్చా.. పాట చార్టబస్టర్ హిట్ అయ్యింది... ఇపుడు మేకర్స్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. గల్లంతే... పాటను డిసెంబర్ 27న విడుదల



చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు... సాంగ్ పోస్టర్‌లో రవితేజ, కావ్యాథాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది..ఫస్ట్ సింగిల్ మాస్ సాంగ్ అయితే సెకండ్ సింగిల్ మనసుని హత్తుకునే మెలొడీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. ఈగల్‌లో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. నవదీప్, మధుబాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.న కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.



ఈవెంట్ పిక్ : బబుల్ గమ్ మూవీ ప్రీబుకింగ్ ఈవెంట్‌లో యూనిట్



లేటెస్ట్ ఫోటో షూట్: స్రవంతి

## స్టన్నింగ్ లుక్‌తో యువత ఫిదా!



కావ్యా థాపర్.... టాలీవుడ్‌లో ఇపుడు ట్రెండ్ సంతరించుకున్న పేరు.. ఏక్ మినీ కథతో ఎంట్రీ ఇచ్చింది.. అనేక ప్రయోగాత్మక కంటెంట్ ఉన్న సినిమాల్లో నటించింది.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటిస్తోంది.. నటనతో పాటు ఆమె అందచందాలు, ప్రతిభాపాటలకు యువత ఫిదా అయ్యింది.. బాలీవుడ్‌లో రాజ్ అండ్ డీకే రూపొందించిన ఫర్జీలో నటించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. సోషల్‌మీడియాలో సైతం అమ్మడు చాలా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే.. తాజాగా ఫొటోషూట్లను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది.. రీసెంట్‌గా ఓ ఫొటోగ్రాఫ్ ఇంటర్నెటల్‌లో వైరల్‌గా మారింది.. ఈభామ ఫ్లోరల్ డిజైనర్ టాప్‌లో ఎంతో అందంగా కన్పించిన ఫొటోను షేర్ చేసింది.. ఈ బ్యూటీ స్టన్నింగ్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది. కెరీర్ పరంగా చూస్తే తెలుగు, తమిళ,. హిందీ చిత్రాల్లో నటిస్తోంది.. మహారాష్ట్రకుచెందిన ఈ భామ ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్‌లో చేరింది.. తత్కాల్ అనే హిందఈ లఘు చిత్రంలో నటించిన ఈ బ్యూటీ కొన్ని వాణిజ్య ప్రకటనల్లో కూడ మెరిసింది. తెలుగులో ఈ మాయ పేరేమిటో చిత్రంలో నటించింది.

## క్రేజీ ఎంటర్‌టైనర్‌లో...

యూత్‌స్టార్ హీరో నితిన్ హీరోగా మరోసినిమా రాబోతోంది.. ఈచిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈమూవీపై భారీ అంచానాలున్నాయి.. తాజాగా ఈసినిమా గురించి మరో ఆసక్తికరమైన రూమర్ విన్పిస్తోంది.. ఈసినిమా ఫ్లాష్‌బ్యాక్ కోసం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నారని తెలుస్తోంది... ఈ ఫ్లాష్‌బ్యాక్ లోని కామెడీ ట్రాక్ చాలా ఎంటర్‌టైన్‌గా ఉంటుందని, ముఖ్యంగా నితిన్ గెటప్ అండ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుందని తెలుస్తోంది.



## చరణ్ సరసన బ్యూటీ

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం రానుంది.. ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈచిత్రం తాజా సమాచారం కోసం అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ ప్రాజెక్టులోఇద్దరు హీరోయిన్లు ఉన్నారని వారిలో బ్యూటీ కియారా అద్వానీ ఒక హీరోయిన్‌గా తీసుకోనున్నారని తెలిసింది.. ఈ పాత్ర, ఈసినిమాలో చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది... దర్శకుడు శరత్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో ప్రస్తుతం రామ్‌చరణ్



హీరోగా గేమ్ ఛేంజర్ మూవీలో కూడా కియారా అద్వానీ నటిస్తున్న సంగతి తెలిసిందే... ఈసినిమాలో ఓ అతిథి పాత్ర కూడ ఉంటుందనే విషయం విదితమే... ఈ అతిథి పాత్రలో ఓ బాలీవుడ్ స్టార్‌ను తీసుకుంటారని తెలుస్తోంది..ఆ నటుడు ఎవరనేది తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి రెహమాన్ సంగీతం అందిస్తునాననరు..మైత్రీ మూవీ మేకర్స్‌తో నిరానమత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు., ఈచిత్రం ఓ రంగస్థలం తరహా నాచురల్ అండ్ రస్టిక్ డ్రామాగా రాబోతోందనే టాక్ విన్పిస్తోంది.

**శాసనసభ చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న హీరో ఇంద్రసేన.. పాన్ఇండియా స్థాయిలో విడుదలైన ఆ చిత్రం తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ గా నిలిచిందని శాసన సభ తర్వాత మంచి ఆఫర్లు వస్తున్నాయని చెబుతున్న ఇంద్రసేన నటించిన తాజా చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్ నిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. శాసన సభ న్యూఇయర్‌కు మందే పలు కీలక సన్నివేశాల్లో నిమగ్నం అవుతున్నారు. ఈనెల 29 విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇంద్రసేన మీడియాలో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**



## హీరోగా ఓ మెట్టు ఎక్కిస్తుంది:

శాసన సభ చిత్రం నటుడిగా ఎంతో గుర్తింపు తీసుకొచ్చింది.. ఈచిత్రం తర్వాత మంచి ఆఫర్లు వచ్చాయి... కానీ బాధ్యతగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నా.. శాసన సభ సినిమా కంటే ముందే ఒకే చేసిన సినిమా బద్మాష్ గాళ్లకి .. బంఫర్ ఆఫర్ .. ఈచిత్రం కూడ నా కెరీర్‌ను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం ఉంది.. నేడు పమాజంలో జరుగుతున్న మోసాలు, బ్లాక్ మెయిలింగ్ చుట్టూ అల్లుకున్న కథ అన్నారు. పూర్తి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ప్రతిపాత్రలో సహజత్వం ఉంటుందని మేకర్స్ తెలిపారు. శాసన సభలో నా పాత్ర పూర్తి సీరియస్‌గా ఉంటుంది..కానీ చిత్రంలో నా పాత్ర అందుకు పూర్తివిరుద్ధంగా ఉంటోంది.. నా బాడీ లాంగ్వేజ్‌కు ఫర్ఫెక్‌నటకు తప్పులేకుండా చేశామన్నారు.. రవి చావలి దర్శకత్వం వహిస్తున్నారు..

# 9వ పాశురం



## తిరుప్పావై

తూమణిమాడత్తుశుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్‌మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
మామీర్! అవళై యెళుప్పీరో, ఉన్‌మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో, అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్॥

తొమ్మిదవపాట

మణుల మించిన మణుల మణులెన్నో పొదిగిన
మణిమయంబైనట్టి మంటపాన సాంబ్రాణి ధూపాలు మాణిక్యదీపాలు
మరి మరీ వెలిగేటి మందిరానా హంసతల్పముపైన పవళించియున్నట్టి
మామకూతురలెమ్మ! తలుపు తీయగరమ్మ
మూగదో, చెవిటిదో, మంత్రించి ఉన్నదో
పరమాత్మ తలపుల, పలుకలేకున్నదో దేవాది దేవుని వైకుంఠవాసుని
శ్రీలక్ష్మిపతిని, శ్రీరంగనాథుని
శతసహస్రనామాలు పాడి ప్రార్థిస్తాము
అత్తనీ కూతురిని తట్టిలేపమా!

**భావం:** భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామ కూతురైన ఓ గోపిక. ఆ గది తలుపులు మణులతో నిర్మించబడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్లెము తీయమని కోరుతున్నారు. ఆమె తల్లిని "నీ కూతురు మూగదా? చెవిటిదా? రోగి ష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా?" అడుగుతున్నారు. మహామా యావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠవాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు. **ఫలం:** భక్తి కలుగుతుంది. ❑





# 'క్రిస్మస్' ఆరాధన..

**నేడు క్రిస్మస్ పర్వదినం**

నేడు 'క్రిస్మస్' పండుగ. ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్భాటంగా వేడుకలు జరుపుకుంటున్నారు. కొందరైతే డిసెంబరు 24వ తేదీ అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ సంబరాలను ఆరంభిస్తారు. 'క్రిస్మస్' అంటే 'క్రైస్+మాస్' అంటే సామూహికంగా యేసుక్రీస్తును ఆరాధించడం. రెండువేల ఇరవైమూడు సంవత్సరాల క్రితం యేసుప్రభువు ఈలోకానికి వచ్చాడు. కన్యక అయిన మరియ పరిశుద్ధాత్మ ద్వారా గర్భం దాల్చడం వలన ఆమె ప్రభువుకు జన్మనించింది.



'ఆ దినములయందు మరియ లేచి యూదా ప్రదేశములోని కొండసీమలోనున్న ఒక ఊరికి త్వరగా వెళ్లి, జెకర్యా యింటిలో ప్రవేశించి, ఎలీసబెతుకు వందనము చేసెను. ఎలీసబెతు మరియయొక్క వందనవచనము వినగానే, ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను' **(లూకా 1:39,40)**. ఎలీసబెతు గర్భవతిగా ఉంది. మరియ ఎలీసబెతుకు వందనం చేయగానే ఆమె గర్భంలో ఉన్న శిశువు ఆనందంతో 'గంతులు' వేసింది. అప్పుడు ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొని, ప్రభువును ఆరాధించింది. 'ఇదిగో నీ శుభవచనము నా చెవినపడగానే నా గర్భములోని శిశువు ఆనందముతో గంతులు వేసెను' **(లూకా 1:44)**. బాప్తిస్మం ఇచ్చే యోహాను ఇంకా జన్మించనేలేదు, మరియ గర్భంలో యేసుక్రీస్తును బట్టి ఆనందించాడు. తర్వాత ఎలీసబెతు ప్రభువును ఆరాధించింది. మరియ కూడా ప్రభువును ఆరాధించింది. బాప్తిస్మం ఇచ్చే యోహాను తండ్రి అయిన జెకర్యా కూడా ప్రభువును ఆరాధించాడు. 'చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండువారికి వెలుగిచ్చుటకై ఆ మహా వాత్సల్యమునుబట్టి పైనుండి ఆయన మనకు అరుణోదయ దర్శనమనుగ్రహించెను' **(లూకా 1:79)**. ఇలాగ జెకర్యా యేసుక్రీస్తు జన్మించకముందే తన కుమారుడైన యోహాను గురించి కంటే యేసుప్రభువు పుట్టుక గురించి చెప్పాడు. సుమయోను అనే భక్తిపరుడు, హన్నా అనే ప్రవక్త్రిని దేవాదిదేవుడైన యేసుప్రభువును ఆరాధించారు.

### తూర్పుదేశపు జ్ఞానుల ఆరాధన

'రాజైన హేరోదు దినములయందు యూదయదేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో తూర్పుదేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి- యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి' **(మత్తయి 2:1, 2)**, 'వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణి, బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. గొర్రెల కాపరులు, తూర్పుదేశపు జ్ఞానులు శిశువు అయిన ప్రభువును పూజించారు. క్రిస్మస్ అంటే సందడి కాదు, ఆర్భాటం అంతకన్నా కాదు. క్రిస్మస్ అంటే ఆరాధన, ప్రభువును పూజించడం. ఆయనను సొంత రక్షకుడిగా అంగీకరించనివారికి ఈ సత్యసువార్తను ప్రకటించాల్సిన తరుణమిది. అంతే తప్ప అల్లరితోకూడిన ఆటపాటలతో దేవుడిని ఆరాధించడం కానేకాదు.



### శాంటాక్లాస్ అంటే డాన్సు లేనా?

ఈ సీజన్‌లో యేసుక్రీస్తు కంటే శాంటాక్లాస్ ఎక్కువగా దర్శనమిస్తుంటాడు. ఏ షాపింగ్ మాల్స్‌లలో చూసినా ఏ క్రిస్మస్ ప్రోగ్రామ్‌లో చూసినా ఈయనే దర్శనమిస్తుంటాడు. ఎంతగా అంటే శాంటాక్లాజ్ అంటే డ్యాన్స్, చిందులు వేయడం, అందరినీ ఉల్లాసపరచడం. నికోలస్ అనే భక్తిపరుడు క్రిస్మస్ సందర్భంగా బొమ్మలను, బహుమతులను సేకరించి, చిన్నపిల్లలకు కానుకలుగా ఇచ్చేవాడు. ఆయన పసిపిల్లల పట్ల తనకున్న ప్రేమను ఆవిధంగా వ్యక్తం చేస్తే, నేడు అదే శాంటాక్లాజ్‌ను ఒక జోకర్‌గా మార్చేశారు. క్రిస్మస్, సెమీ క్రిస్మస్, క్రిస్మస్ సెలబ్రేషన్ వంటి పేర్లతో ఏ వేడుకలు చేసుకున్నా, 'యేసుక్రీస్తు' కేంద్రీకృతమై ఉండాలి. ప్రభువు ప్రజలను రక్షించేందుకు ఈలోకానికి వచ్చాడని, ఆయన మన పాపాల కోసం మరణించాడనే సత్యాన్ని ప్రకటించని ఏ వేడుకలు అయినా అవన్నీ వ్యర్థమే. యేసుప్రభువును తమ సొంతరక్షకుడిగా అంగీకరిస్తారో, వారు మాత్రమే నిత్యరాజ్యాన్ని స్వతంత్రించుకుని, సదాకాలం ప్రభువును స్తుతిస్తారు. ఈ అనుభవం కలిగిన వారే నిజమైన క్రిస్మస్ ఆనందాన్ని అనుభవిస్తారు. ఇలాంటివారికి ప్రతిరోజు క్రిస్మస్ ఆనందమే..

– పి.వాణిపుష్ప

# పిల్లలు ఒంటరిగా..

తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసం గా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణమడిగితే చికాకు పడతారు. కొంతసేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్ట కూడదంటున్నారు నిపుణులు.

స్కూల్‌లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.



**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నా రులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు. వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.

**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుచుకుంటున్నా రన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలపై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ బడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్నిస్తుంది. మచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణనివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియకుండానే నేర్ప డానికి ప్రయత్నిస్తే చాలు. వారికంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑



# క్రిస్మస్ అద్దాల బిస్కెట్లు


క్రిస్మస్, కొత్త సంవత్సరాల హడావుడి కదా? అందుకే చాలా ఇళ్లలో ఇప్పట్నుంచే కుకీస్, కేకుల హడావుడి మొదలవుతుంది. ఈ సారి మామూలు కుకీస్‌కి బదులు ఈ గ్లాస్ కుకీలని ప్రయత్నించండి. అరె చూడ్డానికి కూడా అచ్చంగా మధ్యలో రంగురంగుల గ్లాస్‌లని అమర్చినట్టుగా ఉన్నాయి కదా? అవి గ్లాసులు కాదు. క్యాండీలని కరిగించి అలా చేస్తారు. క్రిస్మస్ ట్రీకి తగిలించడానికి ఈ గ్లాస్‌కుకీస్‌ని తయారుచేస్తు సంబరపడుతున్నారు.







# ముత్యాల ముగ్గు



18 చుక్కలు
2 వరుసలు
ఇటు అటు వదిలి 2 వరకు



- పావని
గుట్టంగూడ



17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి 5 వరకు



- శ్వేత సంబరాజు
బోడుప్పల్

**ముగ్గులకు ఆహ్వానం**

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# వేపతో అందం, ఆరోగ్యంగా..

మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.



**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచ్చే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి నీటిలో గుజ్జులా మారే వరకు మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరుగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.



**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.

**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.



**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

ఆట

## టెస్ట్‌మ్యాచ్‌కోసం సఫారీ గడ్డపైకి కోహ్లీ

**సెంచూరియన్:** కుటుంబ అత్యవసర వైద్యప రిస్థితిపై స్వదేశానికి వచ్చిన విరాట్‌కోహ్లీ తొలి టెస్టుమ్యాచ్‌కోసం తిరిగి దక్షిణాఫ్రికా చేరుకున్నా డు. ఈనెల 26న సెంచూరియన్ వేదికగా మొదటి మ్యాచ్ జరుగుతుంది. విరాట్ భార త్‌కు రాకుండా లండన్ వెళ్లాడన్న కథనాలు



వచ్చాయి. తన ప్రయాణ వివరాలు బిసిసిఐకి వివరించాడని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి. కోహ్లీ ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో ఆడటంలేదు. టీమ్ మేనేజ్‌మెంట్‌కు విరాట్‌కోహ్లీప్రణాళికలు షెడ్యూలుపై పూర్తిస్థాయి అవగాహన ఉంది. అప్పటికప్పుడు అనుకుని ఆతడు లండన్‌కు వెళ్లలేదు. కోహ్లీ లండన్‌ట్రిప్‌కూడా ప్లాన్‌ప్రకారమే జరిగింది. ఆతడుప్రతి విషయాన్ని బిసిసిఐకి తెలిపాడని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల 15న దక్షిణాఫ్రికాకువెళ్లిన కోహ్లీ నాలుగు శిక్షణా సెషన్స్‌లో పాల్గొన్నాడు. 19న లండన్ వెళ్లాడు. అకనకడ కొన్ని రోజులున్న కోహ్లీ ఇపుడు దక్షిణాఫ్రికాకు తిరిగి వచ్చాడు. సెంచూరియన్ టెస్టు నేపథ్యంలో జట్టుతోపాటు మళ్లీప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటాడని ఆ అధికారి తెలిపాడు. ఇక వనేనడ సిరీస్‌లో గాయపడిన బ్యాటర్ రుతురాజ్‌గైక్వాడ్ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ ఎంపికయ్యాడు. భారత్ ఏజట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఈశ్వరన్ రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తాడు. 26న దక్షిణాఫ్రికా ఏజట్టుతో భారత్ ఏ జట్టు నాలుగురోజుల మానయచ్ ఆరంభం అవుతుంది. రజత్ పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ఆవేశ్‌ఖాన్, రింకూసింగ్‌లను భారత్-ఏ జట్టులోకి తీసుకున్నారు. కుల్‌దీప్‌యాదవ్‌ను బిసిసిఐ విడుదలచేసింది.




# ఆసీస్‌పై ఉమన్ ఇండియా టెస్ట్ విక్టరీ

### ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన భారత్

**ముంబయి:** ఇంగ్లండ్‌ను భారీ తేడాతో ఇటీవలే ఓడించిన వుమన్ ఇండియా నరకికెటర్లు మళ్లీ ఆసీస్‌పై తొలిసారి టెస్టుల్లో గెలిచి సత్తా చూపించారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఏకైక టెస్టు మానయచ్‌ను భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుచుకుంది. ఆసీస్‌తో తలపడిన 11 టెస్టుల్లో టీమిండియాకిదే తొలి విజయం ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా స్నేహ్‌రాణా నిలిచింది. ఆసీస్‌తోజరిగినేకైక టెస్టులో ఓవర్‌నైట్ 233/5 స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 261 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 75 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ రెండు వికెట్ల నష్టంతోనే విజయాన్ని సాధించింది.

స్మృతి మంధాన 38, జెమీమారోడ్రిగ్స్ 12, క్రీజులో ఉండి గెలిపించారు. షఫాలీ వర్మ నాలుగు, రిచాఘోష్ 13 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లు కిమ్ గార్త్, గార్డెన్ చెరో వికెట్ తీసారు. నాలుగోరోజు ఆటలో రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన అన్నాబెల్ సదర్లాండ్‌ను 27 పరుగులవద్ద స్నేహ్‌రాణా ఔట్‌చేసి భారత్‌కు బ్రేక్‌త్రూ ఇచ్చింది. వెంటనే అలానాకింగ్‌ను డకౌట్‌చేసింది. తర్వాత వచ్చిన జొనాసెన్‌ను 42 బంతుల్లో తొమిదనమదిపరుగులేచేసి ఔట్ అయింది. చివరిగా రాజేశ్వరి గయక్వాడ్ 42 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. జొనాసెన్‌తోపాటు కిమ్‌గార్త్‌నున బౌల్డ్‌చేసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ముగించింది. స్నేహ్‌రాణా తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లురెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసారు. విజయంపై హర్మన్‌ప్రీత్‌కౌర్ మాట్లాడుతూ జట్టులోని ప్రతిసభ్యులు శ్రమించారని, ఆసీస్ విజయంతో చరిత్ర సృష్టించామని, సానుకూల ధృక్పథంతో క్రికెట్‌ను ఆడటంవల్ల ఇలాంటి ప్రయోజనాలే వస్తాయని అన్నది. మరీ ఆత్మరక్షణధోరణిలోక్రికెట్ ఆడాలని అనుకోలేదని, మంచి భాగస్వామ్యాలను నిర్మించి స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంచాలని భావించామని, అలాగే సాధించామని, టెస్టుమ్యాచ్ అనేది ప్రతి ఒక్కరి కల అని దానిని నెరవేర్చినందుకు బిసిసిఐకి ధననయవాదాలనితెలిపింది. సెలక్టర్లుమాకు మద్దతుగా నిలిచారు. టెస్టు క్రికెట్ ఆదరించేందుకు వచ్చిన ప్రతి ఒకనకరికి ధన్యవాదాలు అనికెప్టెన్‌హర్మన్‌ప్రీత్ చెప్పింది.

## ఆలీస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి ఫ్యాన్స్ ఫిదా

**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన ఏకైక టెస్టుమ్యాచ్‌లో భారతమహిళల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ జట్టుపై భారత మహిళా జట్టుకు మొట్టమొదటి టెస్టు గెలుపు ఇదే కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత టీమిండియా తన తొలి ఇన్నింగ్స్‌లో 406 చేసింది. దీనితో భారత్ 187 పరుగుల కీలకమైన తొలతి ఇన్నింగ్స్ అధిక్యం లభించింది. 74 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన జట్టు రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టెస్టు మ్యాచ్‌లో ఆసీస్‌జట్టు ఓటమి పాలయినా ఆ జట్టు కెప్టెన్ ఆలీసా హీలీ మాత్రం తన చర్యలతో అభిమానుల మనసు దోచుకుంది. ట్రోఫీని అందుకున్న భారత జట్టు ఛాంపియన్స్ హోర్డింగ్‌వెనక ఉండి ఫోటోలకు ఫోజులిచినచంది. ఈ క్రమంలో ఆలిస్సా హీలీ ఫోటోగ్రాఫర్ అవతారం ఎత్తింది. భారత జట్టు విన్నింగ్ మూవ్‌మెంట్స్‌ను కెమేరాలో బంధించింది. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఓటమి చవిచూసినా ఆలిస్సా హీలీ క్రీడాస్ఫూర్తికి అభిమానులు ఫిదా అయిపోయారు. హీలీపై ప్రశంసలు కురిపిస్తున్నారు.




## ఇంగ్లండ్‌జట్టు అసిస్టెంట్ కోచ్‌గా కీరన్‌పోలార్డ్

**లండన్:** టి20 ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా వెస్టిండీస్ మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్‌ను నియమించింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా జరుగుతున్న నేపథ్యంలో ఈసీబీ తాజా మార్పులుచేసింది. ఇంగ్లండ్ పురుషులజట్టు అసిస్టెంట్‌కోచ్‌గా వెస్టిండీస్‌మాజీ కెప్టెన్ కీరన్‌పొలార్డ్ నియమితులయ్యారని ప్రకటించింది. పొలార్డ్‌కు టి20ల్లో అపారమైన అనుభవం ఉంది. టి20 ప్రపంచకప్ 2012 విజయంలో కీరన్ కీలకంగా నిలిచాడు. టి20ల్లో 600 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. అటువంటి లెజెండరీ క్రికెటర్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు తెలిపింది. గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పొలార్డ్‌ప్రస్తుతం ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో కోచ్‌గా బాధ్యతలు రావడం ఇదే తొలిసారి. 2007లో దక్షిణానరఫికాతోజరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన పొలార్డ్ 15 ఏళ్లపాటు విండీస్‌తో ఉన్నాడు. 123 వన్డేలు, 101 టి20లు ఆడిన పొలార్డ్ వరుసగా 2706 పరగులు, 1569 పరుగులుచేసాడు. ఆతడి కెరీర్‌లో మూడు అంతర్జాతీయ సెంచరీలున్నాయి.





## ఐఎస్‌పిఎల్ హైదరాబాద్ టీమ్ కొనుగోలుచేసిన రామ్‌చరణ్

**హైదరాబాద్:** స్టార్ హీరో రామ్‌చరణ్ క్రికెట్‌రంగంలోకి ప్రవేశించాడు. ఇండియన్‌స్ట్రీట్‌ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ జట్టును కొనుగోలుచేసాడు. టెన్నిస్ బంతితో ఆడే ఈ ఐఎస్‌పిఎల్ భారత క్రికెట్‌లో తొలి టి10 లీగ్. దీనిలో ఆరు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతానత, శ్రీనగర్, చెన్నై జట్లు తలపడుతున్నాయి. వచ్చే ఏడాదిమార్చి రెండునుంచి 9వరకూ ఐఎస్‌పిఎల్‌జరుగుతుంది. మొత్తం 19 మ్యాచ్‌లు ముంబయిలోనే జరుగుతాయి. హైదరాబాద్ జట్టును సొంతంచేసుకున్నట్లు రామ్‌చరణ్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు. ఐఎస్‌పిఎల్ లో హైదరాబాద్ జట్టుకు యజమాని కావడం సంతోషంగా ఉందన్నాడు. ట్యాలెంట్‌నుప్రోతనసహించడంతోపాటు సమాజంలో స్ఫూర్తిని పెంపొందించడం స్ట్రీట్ క్రికెట్‌ను సెలబ్రేట్‌చేసుకోవడం కీలకమని అన్నాడు. లీగ్‌లో భాగం అయ్యేవారు రిజిస్టరుచేసుకోవాలని సూచించాడు. రిజిస్ట్రేషన్‌గడువు జనవరి 14వరకూ ఉంది. ఈ లీగ్‌లోఫ్రాంచైజీల యజమానులు అందరూ సినీ అగ్రహీరోలే. ముంబయి జట్టుకు అమితాబ్, బెంగళూరు జట్టుకు హృతిక్‌రోషన్; జమ్ముకాశ్మీర్ టీమ్‌కు అక్షయ్‌కుమార్‌లు ఉన్నారు. బిసిసిఐ కోశాధికారి అశిష్ షెలార్‌మాట్లాడుతూ ఐఎస్‌పిఎల్ లీగ్‌తో డైనమిక్ వినోదాత్మకక్రికెట్‌ఫారానమట్‌ను తెరపైకి తీసుకురావడమేకాకుండా అసాధారణ ప్రతిభను వెలికితీస్తుందని అన్నాడు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రినత మాట్లాడుతూ క్రికెటర్లుతమ కలలు నెరవేర్చుకోడానికి ఇది ఒక మంచి వేదిక అన్నాడు.




## మూడునెలలు రెస్ట్‌లో సూర్యభాయ్!

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ దక్షిణాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. చూడటానికి గాయం చిన్నగానే కనిపించినా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తేలింది. చీలమండలో చీలిక రావడంతో ఎక్కువ రోజులు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. సూర్యకుమార్ కనీసం రెండుమూడునెలలు క్రికెట్‌కు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆతడి గాయం మళ్లీ భవిషనయత్తులో ఇబ్బందిపెట్టకుండా ఉండాలంటే కోలుకునేంతవరకూ రెస్ట్‌లో ఉండాలని వైద్యులు చెప్పారు. దీనితో వచ్చేనెలలో ఆఫ్ఘన్‌జట్టుతోజరిగే టి20 సిరీస్‌కు సూర్యకుమార్ దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ 2023 తర్వాత భారత జట్టు ఆసీస్‌తో టి20 సిరీస్ ఆడింది. టీమిండియాలోని సూర్యకుమార్‌యాదవ్ కెప్టెన్‌గా ఉన్నాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ పొట్టిఫారానమట్‌లో సూర్యనే కెప్టెన్.చాసీస్‌పై 4-1తో సిరీస్ గెలిచినభారత్ దక్షిణానరఫికాలోమాత్రం 1-1 తోటి 20 సిరీస్‌ను సమంచేసింది. కాలికి పట్టీవేసుకని చేతికర్ర సాయంతో నడక సాధనచేస్తున్న సూర్య విడియో ఇపుడు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నా. త్వరలోనే కోలుకుంటానని, మరింత బలంగా తిరిగొస్తానని తన ఇన్‌స్టాపోస్టులో రాసాడు.



# విద్యా రుణాలపై బహుపరాక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** మనదేశంలో ఉన్నత విద్య కలను సాకారం చేసుకునేందుకు విద్యా రుణాలు బాగా ఉపయోగపడుతున్నాయి. ఇటీవల కాలంలో ఉన్నత విద్య అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదిగా మారింది. ముఖ్యంగా విదేశాల్లో ఉన్నత విద్య అంటే శక్తి మించినదిగా పరిణమించింది. అలాంటి సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు పలు ఫైనాన్షియల్ సంస్థలు అందించే విద్యా రుణాలు కూడా బాగా



ఉపకరిస్తున్నాయి. ఈ రుణాలు ఆర్థిక వారధిగా పనిచేస్తున్నాయి. ఈ లోన్లు సాధారణంగా ట్యూషన్ ఫీజులు 9, వసతి ఖర్చులు, స్టడీ మెటీరియల్‌లు, కోర్సు వ్యవధిలో అయ్యే ఇతర సంబంధిత ఖర్చులను కవర్ చేస్తాయి. అయితే ఇవి పలు నిబంధనలకు లోబడిఉంటాయి. అంత సులభంగా ఇవి మంజూరు కావు. అయితే అర్హత ఉండి, విద్యా సంస్థల నుంచి అవసరమైన పత్రాలు సంపాదించగలిగితే రుణం సులభంగా అందుతుంది. మీరు కనుక ఈ విద్యారుణాన్ని తీసుకోవాలి అని భావిస్తే తప్పనిసరిగా కొన్ని అంశాలను ముందుగా తెలుసుకోవాలి. విద్యా రుణాల ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి వాటి ప్రాప్యత. వివిధ ఆర్థిక నేపథ్యాల విద్యార్థులు భారతదేశంలో లేదా విదేశాల్లో విద్యను అభ్యసించడానికి ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మంజూరైన లోన్‌మొత్తం కోర్సు ఫీజు, ఆ విద్యా సంస్థకు ఉన్న రేటింగ్స్, దరఖాస్తుదారు ఆర్థిక పరిస్థితుల ఆధా రంగా నిర్ణయిస్తారు. విద్యా రుణాలపై వడ్డీరేట్లు రుణదాత, రుణ మొత్తం, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల ఆధారంగా మారవచ్చు. అనేక బ్యాంకులు పోటీ వడ్డీరేట్లను అందిస్తాయి. కొన్ని పథకాలు విద్యార్థులకు సబ్సిడీ వడ్డీరేట్లను అందిస్తాయి. విద్యా రుణాల చెల్లింపు సాధారణంగా కోర్సు పూర్తయిన తర్వాత ప్రారంభమవుతుంది. కొంత మంది రుణదాతలు గ్రేస్ పీరియడ్‌ను అందిస్తారు. రుణ గ్రహీతలు తిరిగి చెల్లింపులు ప్రారంభించే ముందు ఉపాధిని పొందేందుకు వీలు కల్పిస్తారు. రీపేమెంట్ పదవీకాలం అనేక సంవత్సరాల పాటు పొడిగించవచ్చు. విద్యార్థుల విద్య తర్వాత వారి ఆర్థిక నిర్వహణలో సౌలభ్యాన్ని అందిస్తుంది. అలాగే కొంతకాలం మారటోరియం పీరియడ్ కూడా ఉంటుంది. సాధారణంగా విద్యా రుణాన్ని తిరిగిచెల్లించే వ్యవధి 15 యేళ్ల వరకూ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత మరో 12నెలల పాటు మారటోరియం పీరియడ్ ఇస్తారు. ఒకవేళ మీరు కోర్సు పూర్తయిన తర్వాత కూడా సరైన ఉపాధి లభించకపోతే మారటోరియ వ్యవధిని కూడా పొడిగించే అవకాశం ఉంది. కేవలం విద్యార్థి అవసరాలు, ఆర్థిక అవసరాలకు మాత్రమే కాక విద్యా రుణంతో అనేక ప్రయో జనాలు ఉన్నాయి. మీరు మీ ఎడ్యుకేషన్ లోన్‌ని తిరిగి చెల్లించడం కోసం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఇ కింద మినహాయింపు పొందుతారు. మీ ఎద్యు కేషన్ లోన్‌పై చెల్లించే వడ్డీపై పరిమితి లేకుండా మీరు తిరిగి చెల్లించడం ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. విద్యార్థి తల్లిదండ్రులు రుణం తీసుకు న్నట్లయితే, వారు పన్ను మినహాయింపునకు అర్హులు. అయితే బ్యాంకు లేదా నాన్-బ్యాంకు సంస్థ వంటి ధ్రువీకరించబడిన రుణ సంస్థ నుంచి తీసుకున్నరుణాలపై మాత్రమే ఈ మినహాయింపు అందుబాటులో ఉంటుంది. కుటుంబం, స్నేహితులు లేదా కార్యాలయం నుంచి రుణం తీసుకున్నట్లయితే, ఎటువంటి మినహాయింపు ఉండదు.

## జిడిపితో పోలిస్తే అప్పుల్లో కూరుకుపోయిన చైనా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిన చైనా క్రమంగా అప్పుల్లో కూరుకుపోతోందా అంటే ఎకనమిక్స్ గణాంకాలు అవుననే చెబుతున్నాయి. ఇదే బాటలో పలు అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉండడం విశేషం. కరోనా మహమ్మారి సంక్షోభం సమయంలో ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా తీసుకున్న చర్యలు ప్రపంచం మొత్తాన్ని అప్పుల్లో పడేశాయి. ప్రభుత్వ రుణాల స్థాయి విపరీతంగా పెరిగింది. అంతేకాకుండా అభివృద్ధి చెందిన అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు 2021 నాటికి వాటి స్థూల జాతీయోత్పత్తిలో 100 శాతానికి పైగా ప్రభుత్వ రుణాలు కలిగి ఉండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక్కడ సంతోషించాల్సిన విషయం ఏంటంటే, వృద్ధి తిరిగి పుంజుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా సగటు ప్రజారుణం కొంతమేర తగ్గింది. ఈ విషయంలో ద్రవ్యోల్బణం కూడా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. కొన్ని పన్ను రాబడులను పెంచడం ద్వారా రుణం-జిడిపి మధ్య నిష్పత్తిని తగ్గించడంలో సాయ పడింది. అంతర్జాతీయద్రవ్యనిధి (ఐఎంఎఫ్), ట్రేడింగ్ ఎకనమిక్స్ గణాంకాల ప్రకారం, 2021లో అమెరికాలో ప్రభుత్వ రుణాల స్థాయి జిడిపిలో 128 శాతంగా ఉంది. ఈ యేడాది చివరి నాటికి అది 5శాతం పెరిగి జిడిపిలో 133 శాతంగా ఉంటుందని అంచనా. జర్మనీ, బ్రిటన్, ఇటలీ, స్పెయిన్ వంటి యూరప్‌లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు 2021 నుంచి తమ రుణ-జిడిపి నిష్పత్తిలో 6 నుంచి 7శాతం క్షీణతను చూపుతున్నాయి. అధ్యయనం నిర్వహించిన కాలంలో చైనా, ఇండియా, అమెరికా, జపాన్‌లో రుణం-జిడిపి మధ్య నిష్పత్తి పెరిగినట్లు గుర్తించారు. సంక్షేమం, సాంకేతిక పురోగతి పర్యాయపదంగా ఉండే జపాన్ అత్యంత రుణగ్రస్థ దేశమైన వెనిజులా తర్వాతి స్థానంలో నిలిచింది. ఈ యేడాది దాని జిడిపి 263 శాతానికి చేరుతుందని అంచనా. అంటే ఈ పెరుగుదల రెండేళ్లలో మూడు శాతమన్న మాట.




## ఆరేళ్లలో 40శాతం ఈవీలు

**ముంబై, డిసెంబరు 24:** దేశీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ దిశ మార్చుకోవడానికి సిద్ధంగా ఉందని ఒక నివేదిక వెల్లడించింది. బ్లూమ్ వెంచర్స్ సహకారంతో బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్ రిపోర్టు 2023 ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ గణనీయ వృద్ధికి సిద్ధంగా ఉంది. ఈవీ వాటా ప్రస్తుతం 5శాతం నుంచి 2030 నాటికి 40శాతానికిపైగా చొచ్చుకుపోయే అవకాశం ఉంది. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు రెండింటిలోనూ 45శాతానికిపైగా బలమైన స్వీకరణ ద్వారా ఈవీ రంగం వృద్ధి చెందుతుంది. కార్ల విస్తృతి 20శాతానికిపైగా పెరుగుతుంది. ఈ అంచనాలను చేరుకోవడానికి కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, పంపిణీ, కస్టమర్ల సెగ్మెంట్ ప్రాధాన్యత, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ఛార్జింగ్ మౌలిక వసతుల అంశాల్లో అనేక నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉంది' అని వివరించింది. ప్రస్తుతం ఉన్న 5శాతం నుంచి 2030 నాటికి 45శాతానికిపైగా ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ చొచ్చుకుపోవచ్చు. ఈవీ తయారీ కంపెనీలు మధ్యస్థాయి మోడళ్లను అభివృద్ధి చేయడం ద్వారా స్కూటర్ల విభాగంలో 50శాతానికిపైగా వాటా కైవసం చేసుకోవచ్చు. అలాగే అద్భుతమైన ఎంట్రీ-లెవల్ ఈ-మోటార్ సైకిళ్లను ప్రవేశపెట్టాలి. త్రిచక్ర వాహన మార్కెట్ ఈవీల వైపు స్థిరంగా మారుతున్న ఈ సమయంలో మోడళ్లు సిఎన్‌జి వాహనాలతో సరితూగాల్సి ఉంటుంది.



వాణిజ్యం

## ఆర్థిక, సైబర్ నేరాల్లో ఈ నగరాలే టాప్

**ముంబై, డిసెంబరు 24:** సాంకేతికత విరివిగా అందుబాటులోకి వస్తున్న కొద్దీ, టెక్నాలజీని ఉపయోగించి మోసాలకు పాల్పడే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల్లో ఈ తరహా ఆర్థిక నేరాలు ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెట్రో సిటీల్లోని ప్రజలే టార్గెట్‌గా ఆయా ముఠాలు పుట్టుకొస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఫైనాన్షియల్ క్రైమ్స్ విపరీతంగా పెరిగిపోతున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తెలిపింది. 2022లో మొత్తం 6,960 ఆర్థిక నేరాలతో ముంబైలో టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. 2021లో 2,883గా నమోదైన సైబర్ నేరాలు, గతేడాది 4,724కి పెరిగినట్లు ప్రకటించింది. ఇక ముంబై తర్వాత 2022లో అత్యధిక ఆర్థిక నేరాల కేసులు హైదరాబాద్‌లో నమోదైనట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. 6వేల 15 కేసులతో భాగ్యనగరం రెండో స్థానంలో నిలవగా, 5,007తో దేశ రాజధాని ఢిల్లీ మూడో స్థానంలో ఉందని తెలిపింది. ముంబైలో నమోదైన ఆర్థిక నేరాల కేసుల్లో దాదాపు 5 వేలకుపైగా ఫోర్జరీ, చీటింగ్ వంటి విశ్వాస ఉల్లంఘనకు సంబంధించినవే అని నివేదిక స్పష్టం చేసింది. సైబర్ నేరాల విషయా నికి వస్తే మహారాష్ట్ర నాలుగో స్థానానికి పరిమి తం కాగా, మన తెలుగు రాష్ట్రం తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క ఆన్‌లైన్ సైబర్ క్రైమ్ విభాగంలోనే 15,297 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 12,556 కేసులతో కర్ణాటక, 10,117తో ఉత్తరప్రదేశ్ తదనంతర స్థానాల్లో ఉన్నాయి.




## సెకండరీ మార్కెట్ మోసాలకు సెబి చెక్..

**ముంబై, డిసెంబరు 24:** ఇన్వెస్టర్ల అనుభవాన్ని మెరుగుపరచేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఎప్పుడూ ముందుంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉన్న నిబంధనలను మారుస్తూ, కొత్త రూల్స్‌ను ప్రవేశపెడుతూ ఉంటుంది. తాజాగా ప్రైమరీ మార్కెట్లోని ఓ కీలక సదుపాయాన్ని సెకండరీ మార్కెట్‌కు కూడా వర్తింపచేసేందుకు సిద్ధమవుతోంది. పెట్టుబడిదారుల సొమ్ము దుర్వినియోగం కాకుండా కాపాడేందుకు సెకండరీ మార్కెట్లో ట్రేడింగ్ కోసం ఎఎస్‌బిఎ సదుపాయాన్ని కల్పించాలని సెబి భావిస్తోంది. జనవరి లేదా ఫిబ్రవరి నుంచి దీన్ని అమలు చేయనున్నట్లు సంస్థ చీఫ్ మధబి పూరీ బుచ్ తెలిపారు. తద్వారా స్టాక్స్ కేటాయింపు పూర్తయినప్పుడు మాత్రమే పెట్టుబడిదారుల ఫండ్ వారి ఖాతా నుంచి బదిలీ అవుతుందన్నారు. దీని ప్రకారం స్టాక్స్ అల్లకేషన్ జరిగే వరకు నిధులు క్లయింట్స్ ఖాతాలోనే ఉంటాయి. క్లియరింగ్ కార్పొరేషన్ సదరు అమౌంట్‌ను బ్లాక్ చేస్తుంది. ట్రాన్సాక్షన్ పూర్తియిన తర్వాతే వాటిని రిలీజ్ చేస్తుంది. తద్వారా నిధులను, సెక్యూరిటీలను క్లయింటే స్వయంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉండదు. సెక్యూరిటీల మొత్తం క్లియరింగ్ కార్పొరేషన్ హ్యాండిల్ చేస్తుంది. దీంతో మోసాలకు కూడా అడ్డుకట్ట వేసే అవకాశం లభిస్తుంది. ఈ సదుపాయం అమలు వల్ల యేటా పెట్టుబడిదారులకు 3,500 కోట్ల వరకు ఆదా అవుతాయని సెబి చీఫ్ భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు మార్చి 2024 నాటికి అదే రోజు ట్రేడ్ సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు రెగ్యులేటర్ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే టిప్లస్2గా ఉన్న టైమ్ లైన్‌ను టిప్లస్ 1కు తగ్గించగా, రానున్న రోజుల్లో ట్రేడింగ్ రోజునే సెటిల్‌మెంట్ చేసే పద్ధతిని అమలుచేయనున్నట్లు స్పష్టంచేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba,